RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ 03 సెప్టెంబర్ 2026 గురువారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:22 | సంచిక:83

## రాహుల్ గాంధీని దేశానికి ప్రధాని చేయడమే

# వైస్ కు నిజమైన నివాళి

### ఢిల్లీలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి అవార్డ్స్ 2026 కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




వైఎస్ ఆశయాలను మనమంతా ముందుకు తీసుకెళ్ళాలి

దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ఎడ్యుకేషన్, ఇరిగేషన్ రంగాలకు ప్రాధాన్యత ఇచ్చారు

నెహ్రూ ముందు చూపుతో దేశం ఆకలి కేకల నుంచి ఆహార ఎగుమతుల వరకు చేరుకుంది

దేశంలో మొట్టమొదటిసారిగా రైతు పండించే పంటకు మద్దతు ధరను అందించే చర్యలు చేపట్టిన ఘనత ఇందిరాగాంధీది

దేశంలో ప్రతీ ఒక్కరికీ ఆహారభద్రత కల్పించాలని సోనియా గాంధీ గారు ఆహార భద్రత చట్టాన్ని తీసుకొచ్చారు

అగ్రికల్చర్ యాక్ట్ తీసుకొచ్చి అసైన్డ్ భూములను పేదలకు పంచిన చరిత్ర ఇందిరాగాంధీ గారిది

పీడీఎస్ విధానం తీసుకో తీసుకొచ్చి రేషన్ షేప్ ద్వారా నిత్యావసర సరుకులు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ సొంతం

తెలంగాణలో 3 కోట్ల 48 లక్షల మందికి సాంబ బియ్యం అందిస్తున్నామంటే అనాటి కాంగ్రెస్ ప్రభుత్వాల కృషినే కారణం

రైతులకు ఉచిత విద్యుత్ పై తొలి సంతకం చేసిన గొప్ప వ్యక్తి వైఎస్...

ఆనాడు 1300 కోట్లు విద్యుత్ బకాయిలు రద్దు చేసి... రైతులపై కేసులు ఎత్తివేసి రైతుల గుండెల్లో వైఎస్ రారాజుగా నిలిచారు

తెలంగాణలో సాగు నీరు అందిచేందుకు ప్రాణహిత చేవెళ్ల, కల్వకుర్తి ఎత్తిపోతల, ఎస్-ఎల్ బీసీ టన్నెల్ ప్రారంభించిన ఘనత వైఎస్ ది

ఆనాడు వైఎస్ ప్రారంభించిన ప్రాణహిత చేవెళ్ల, ఎస్ఎల్ బీసీ ఇప్పుడు ఆగిపోయాయి

వారి ఆశయాలను నూటికి నూరు శాతం కొనసాగిస్తాం

ప్రాణహిత చేవెళ్ల, ఎస్ఎల్ బీసీ, కల్వకుర్తి ఎత్తిపోతల పూర్తి చేసి తెలంగాణ సమాజానికి అంకితమిస్తాం

వైఎస్ అభిమానులకు ఒక మాట గుర్తు చేస్తున్నా

వైఎస్ చివరి కోరిక ఇంకా నెరవేరలేదు

ఆయన రెండోసారి ప్రమాణస్వీకారం చేశాక ఒకే ఒక్క మాట చెప్పారు

రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే ఆయన జీవిత లక్ష్యం అని ఒకే ఒక్క మాట చెప్పారు

కానీ ఆ కోరిక తీరకుండానే ఆయన మరణించారు

దేశ ప్రజలు కష్టాల్లో ఉన్నారు.. కష్టాల్లో ఉన్నప్పుడు నాయకుడు అండగా నిలబడాలి

అండగా నిలబడాల్సిన చారిత్రక సందర్భం ఈరోజు ఈ దేశానికి అవసరం

దేశానికి బలమైన నాయకుడు రాహుల్ గాంధీ

రాహుల్ గాంధీని దేశానికి ప్రధాని చేయడమే వైస్ కు నిజమైన నివాళి

ఆయన చివరి కోరిక నెరవేర్చాలంటే రాబోయే ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానినిచేయాలి

ఇందుకు మీ అందరి మద్దతు అవసరం

మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో మనమంతా కలిసి కష్టపడి రాహుల్ గాంధీని ప్రధాని చేసుకుందాం.

## వ్యవసాయ రంగానికి వైఎస్సార్, స్వామినాథన్ అందించిన సేవలు

### చిరస్మరణీయం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

రైతుల జీవితాల్లో గుణాత్మక మార్పులు తీసుకువచ్చిన ఇద్దరు మహనీయులు డాక్టర్ ఎం.ఎస్. స్వామినాథన్, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి అని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కొనియాడారు. న్యూఢిల్లీలో కేవీపీ వైఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి మరియు అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వ్యవసాయ రంగానికి శాస్త్ర సాంకేతిక ఫలాలను డాక్టర్ స్వామినాథన్ అందిస్తే... రైతులకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందనే భరోసాను డాక్టర్ వైఎస్ఆర్ కల్పించారని ఆయన పేర్కొన్నారు.

?ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, ఒకప్పుడు ఆకలి చావులతో అలమటించిన దేశాన్ని హరిత విప్లవంతో ఆహార భద్రత వైపు నడిపించిన ఘనత నాటి ప్రధాని ఇందిరాగాంధీ రాజకీయ దృఢ సంకల్పానికి, ఎం.ఎస్. స్వామినాథన్ లాంటి శాస్త్రవేత్తల కృషికి దక్కుతుందన్నారు. 2004లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వైఎస్సార్... వ్యవసాయం అంటే కేవలం పంట మాత్రమే కాదని, ఆ పంటను పండించే రైతు కుటుంబం అని గట్టిగా నమ్మానని తెలిపారు. రైతులకు ఉచిత విద్యుత్, సాగునీరు, రుణాలు అందించడంతో పాటు వారి కుటుంబాలకు వైద్యం, విద్యను చేరువ చేసి రైతు సంక్షేమాన్ని తన పాలనలో ప్రధాన భాగంగా మార్చారని గుర్తుచేశారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు సైతం విస్మరించలేని విధంగా రైతు సంక్షేమానికి వైఎస్సార్ బాటలు వేశారని ప్రశంసించారు.తన రాజకీయ ప్రస్థానంలో వైఎస్ఆర్ నాయకత్వంలో చీఫ్ విప్‌గా పనిచేయడం తనకు దక్కిన అరుదైన అవకాశమని భట్టి విక్రమార్క భావోద్వేగంతో గుర్తుచేసుకున్నారు. 2009 ఎన్నికల తర్వాత కొత్తగా ఎన్నికైన 74 మంది యువ ఎమ్మెల్యేలకు అవగాహన కల్పించేందుకు వైఎస్సార్ సూచన మేరకు ఐదు రోజుల పాటు శిక్షణా తరగతులు నిర్వహించామని చెప్పారు. ఆ తరగతులకు ప్రతిరోజూ హాజరైన వైఎస్సార్... దేశాన్ని సమైక్యంగా ఉంచుతూ పేదల సంక్షేమంతో పాటు అభివృద్ధిని సాధించే ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని యువ ఎమ్మెల్యేలకు ఉద్బోధించారని తెలిపారు. జీవితాంతం కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన చేసిన దిశానిర్దేశం ఇప్పటికీ తమకు నిత్య స్ఫూర్తిదాయకమని చెప్పారు.డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి, డాక్టర్ కె.వి.పి. రామచంద్రరావుల మధ్య ఉన్న స్నేహం ఎందరికో ఆదర్శమని ఉప ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. గుల్బర్గాలో విద్యార్థి దశ నుంచే ప్రారంభమైన వీరి ప్రయాణంలో, అప్పట్లో విద్యార్థి రాజకీయాల్లో ఎదురైన సమస్యల పరిష్కారం కోసం ప్రస్తుత ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వద్దకు వెళ్లేవారని, ఖర్గే గారు వారికి అండగా నిలబడి మార్గదర్శనం చేశారని గుర్తుచేశారు. మిత్రుడు భౌతికంగా దూరమైనా ఆయన ఆశయాలను సజీవంగా ఉంచేందుకు కె.వి.పి. రామచంద్ర రావు 'డాక్టర్ వైఎస్ఆర్ అండ్ డాక్టర్ కెవిపి ఫౌండేషన్' స్థాపించి ఢిల్లీలో ఈ వేడుకను నిర్వహించడం వారి చిరకాల స్నేహానికి నిదర్శనమని కొనియాడారు. గ్రామీణ భారతదేశ అభ్యున్నతికి కృషి చేస్తున్న ఎం.ఎస్. స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్, వైఎస్సార్ ఫౌండేషన్ నిర్వాహకులకు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# గ్లోబల్ సమ్మిట్- రక్ష ఎక్స్‌పోలో భాగస్వాములు కండి

### దేవరకద్ర డీఆర్‌డీఎల్ ప్రాజెక్టుకు ఉచితంగా భూ కేటాయింపు ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026కు ఆహ్వానం రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఢిల్లీ: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026కు హాజరుకావాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. సదస్సులో భాగంగా నిర్వహించే రక్షణ ఎక్స్‌పో-2026ను ప్రారంభించాలని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఢిల్లీలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం భేటీ అయ్యారు.

ఈ సందర్భంగా పలు అంశాలపై కేంద్ర మంత్రితో ముఖ్యమంత్రి చర్చించారు. రక్షణ ఎక్స్‌పో లో ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాలకు సంబంధించిన ప్రత్యేక సదస్సుతో పాటు ప్రతిష్టాత్మక ఎయిర్‌షో, పారిశ్రామిక ప్రదర్శన, భూ రక్షణ వ్యవస్థల ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు సీఎం తెలిపారు. దేశవ్యాప్తంగా రక్షణ రంగ పరిశ్రమలు, స్టార్టప్‌లు, యువ శాస్త్రవేత్తలు పాల్గొనే రక్షణ ఎక్స్‌పోకు రక్షణ శాఖ మంత్రి హాజరై మార్గనిర్దేశం చేస్తే, వారికి ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటుందని తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించే రక్షణ ఎక్స్‌పో-2026కు స్వాగతం పలికేందుకు తమ ప్రభుత్వం ఎదురుచూస్తోందని రాజ్‌నాథ్ సింగ్‌కు వివరించారు.

రక్షణ ఎక్స్‌పో-2026ను అంతర్జాతీయ ప్రమాణాలతో విజయవంతంగా నిర్వహించేందుకు రక్షణ శాఖ సహకరించాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఎయిర్‌షో నిర్వహణకు అవసరమైన గగనతల అనుమతులు ఇవ్వడంతో పాటు భారత వైమానిక దళానికి చెందిన విమానాలు, సూర్యకిరణ్, సారంగ్ ఏరోబాటిక్ బృందాలు ప్రదర్శనలో పాల్గొనేలా సహకరించాలని కోరారు. స్టాటిక్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రదర్శనకు కూడా సహకరించాలన్నారు. భూ, నౌకా, వైమానిక దళాలకు చెందిన అత్యాధునిక రక్షణ వ్యవస్థలను ప్రదర్శనలో ఏర్పాటు చేయాలని, త్రివిధ దళాల ఉన్నతాధికారులు, ప్రతినిధులు భాగస్వాములు కావాలని సీఎం విజ్ఞప్తి చేశారు.

హెచ్‌ఏఎల్, బీఈఎల్, బీడీఎల్, ఎండీఎల్ తదితర రక్షణ ప్రభుత్వ రంగ సంస్థలు, డీఆర్‌డీవో ప్రయోగశాలలు రక్షణ ఎక్స్‌పోలో విస్తృతంగా పాల్గొని స్వదేశీ రక్షణ సాంకేతికతను ప్రదర్శించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. విదేశీ రక్షణ శాఖ ప్రతినిధులు, ద్వైపాక్షిక రక్షణ ప్రతినిధి బృందాలు, అంతర్జాతీయ రక్షణ సంస్థల ప్రముఖులతో సమావేశాలు నిర్వహించేందుకు కేంద్ర రక్షణ శాఖ సహకరించాలని సీఎం విజ్ఞప్తి చేశారు.

ఆదిలాబాద్ విమానాశ్రయానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 750 ఎకరాలు భూ సేకరణ చేపట్టిందని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలియజేశారు. రక్షణ శాఖ కోరినట్లు



మొత్తం 1500 ఎకరాలు కోరినందున, మరో 750 ఎకరాలు సేకరించే ఇచ్చేందుకు ముఖ్యమంత్రి అంగీకారం తెలిపారు.

మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలంలో రక్షణ పరిశోధన, అభివృద్ధి ప్రయోగశాల (డీఆర్‌డీఎల్) ఆధ్వర్యంలో చేపట్టనున్న ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు 416.18 ఎకరాల భూమిని కేటాయించేందుకు ఇప్పటికే టీజీఐఐసీ అంగీకరించిందని రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఎకరానికి కాకుండా మొత్తం భూమికి సంవత్సరానికి కేవలం రూ.1 నామమాత్రపు లీజు అద్దెతో 33 సంవత్సరాల కాలానికి భూమిని కేటాయించనున్నట్లు తెలిపారు. అవసరమైతే దానిని మరో రెండుసార్లు లీజు పొడిగించుకునే అవకాశం ఉందని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర శక్తి శాఖ మంత్రి జి.వివేక్ వెంకటస్వామి, ఎంపీలు ఎం.అనిల్ కుమార్ యాదవ్, డాక్టర్ మల్లు రవి, సురేశ్ షెట్కార్, పోరిక బలరాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రొటోకాల్) హర్కార వేణుగోపాల్ పాల్గొన్నారు.

మైనారిటీ లబ్ధిదారులకు ఆర్థిక సాయం పంపిణీ చేసిన మంత్రి మహ్మద్ అజహరుద్దీన్

వార్తా 3 లో

## దివంగత రాజశేఖర్ రెడ్డికి నివాళుల్పించిన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో తనదైన ముద్ర వేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన దివంగత నేత డాక్టర్ వై. ఎస్. రాజశేఖర రెడ్డి అని ని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర రెడ్డి వర్ధంతి సందర్భంగా ఢిల్లీలోని సీఎం అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

సాగు నీటి ప్రాజెక్టులు, ఔటర్ రింగు రోడ్డు వంటి అభివృద్ధి పనులు, రుణమాఫీ, ఫీజు రీయింబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ వంటి సంక్షేమ పథకాలతో పాలనపై చెరగని ముద్ర వేసిన నాయకుడని ఈ సందర్భంగా డాక్టర్ వైఎస్సార్ సేవలను స్మరించుకున్నారు. దివంగత నేత వైఎస్సార్ కి నివాళులర్పించిన వారిలో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్ , డాక్టర్ మల్లు రవి , సురేశ్ షెట్కార్ , పోరిక బలరాం నాయక్ ఉన్నారు.

## పార్టీలో బీసీ నేతలను టార్గెట్ చేస్తున్నారని కొండా సురేఖ విమర్శ

ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ మంత్రి కొండా సురేఖ... సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యంగా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈరోజు కాంగ్రెస్ అధిష్ఠానాన్ని కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడిన ఆమె... తనపై క్రమశిక్షణా చర్యలు తీసుకునే ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని పార్టీ పెద్దలను డిమాండ్ చేశారు.

తన కుమార్తె చేసిన వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిగా చేస్తూ చర్యలు తీసుకోవాలనుకోవడం సరికాదని సురేఖ స్పష్టం చేశారు. మహిళలు స్వతంత్రంగా జీవించాలని రాహుల్ గాంధీ ఎప్పుడూ చెబుతుంటారని అన్నారు. తన కుమార్తెను తీవ్రంగా రెచ్చగొట్టడం వల్లే ఆమె ఆ వ్యాఖ్యలు చేయాల్సి వచ్చిందని చెప్పారు. పార్టీలో బీసీలకు ఒక న్యాయం... రెడ్డి సామాజిక వర్గాలకు మరో న్యాయమా? అని ప్రశ్నించారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేతలు ఎంతోమంది అనుచిత వ్యాఖ్యలు చేసినా చర్యలు తీసుకోలేదని, కేవలం బీసీలనే టార్గెట్ చేస్తున్నారని ధ్వజమెత్తారు.పదేళ్లు తానే సీఎంగా ఉంటానని రేవంత్‌రెడ్డి సొంతంగా చెప్పుకోవడం ఎంతవరకు సమంజసం? అని సురేఖ ప్రశ్నించారు. రాష్ట్ర కేబినెట్‌లోని పలువురు మంత్రులపై అనేక ఆరోపణలు ఉన్నాయని.. రేవంత్ పాలనపై మంత్రులు, సీనియర్ నేతల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని వ్యాఖ్యానించారు. ఇప్పటి వరకు తనను రాజీనామా చేయమని అధిష్ఠానం కోరలేదని, జరిగిన పరిణామాలన్నింటినీ రాతపూర్వకంగా హైకమాండ్‌కు నివేదించినట్లు తెలిపారు.

ప్రజాబలం

03 సెప్టెంబర్ 2026 గురువారం

# పెళ్లి పెటాకులు ఎందుకు అవుతున్నాయి..

మనదేశంలో వివాహేతర సంబంధాలు పెట్టుకుంటున్న వారి సంఖ్య అధికంగానే ఉంది. ప్రతిరోజూ వార్తల్లో అక్రమ సంబంధాల కోసం భర్తలను చంపేస్తున్న భార్యల గురించి వింటూనే ఉన్నాము. ఎందుకిలా జీవితాలు నాశనం చేసుకుంటున్నారని తిట్టుకుంటూ ఉంటాము. అయితే దీని వెనక అనేక సామాజిక, మానసిక, ఆర్థిక కారణాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఒక వయసు దాటాక ఆ వ్యక్తులు ఎదుర్కొనే పరిస్థితులు, మారుతున్న జీవనశైలి.. అన్నీ కలిపి వారిని అక్రమ సంబంధాల వైపు ఆకర్షితులయ్యేలా చేస్తాయని చెబుతున్నారు. పెళ్లయిన తర్వాత జీవితాంతం ఒక్క జీవిత భాగస్వామితోనే ఉండాలన్నది భారతీయ సాంప్రదాయం. కానీ పెళ్లైన పదేళ్ల తర్వాత ఎక్కువ మంది తమ భాగస్వాములను మోసం చేస్తున్నారు. పురుషులు మాత్రమే కాదు మహిళలు కూడా ఇలాంటి పనులు అధికంగానే చేస్తున్నారు. ముఖ్యంగా 35 నుంచి 40 ఏళ్ల లోపు ఉన్న మహిళలు అక్రమ సంబంధాల వైపు ఎక్కువగా మొగ్గ చూపుతున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇలా ఎందుకు జరుగుతుంది? దీనికి కారణాలేంటో కూడా వివరిస్తున్నారు నిపుణులు.ఆ మధ్య మియాపూర్ ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి ట్యాంక్ బండ్ మీద నుంచి దూకేసి ఆత్మహత్య చేసుకున్నాడు. దీని వెనక ఒక బలమైన కారణం ఉంది. అతని భార్య ఇష్టానుసారంగా తిరిగేది. అనేక మందితో వివాహేతర సంబంధం పెట్టుకునేది. ఈ విషయం అతడికి తెలుసు. వివాహం జరిగి.. పిల్లలు ఉండడంతో భార్య చేసిన తప్పులను అతను క్షమించాడు. చివరికి ఆమె తన ప్రియుళ్ళను ఇంటికి తీసుకురావడం మొదలుపెట్టింది. వారితో సన్నిహితంగా ఉన్నప్పుడు వీడియోలు షూట్ చేయించుకుని.. వాటిని చూస్తూ ఆనందించేది. అయితే ఆ వీడియోలు బయటికి రావడంతో ఆమె భర్త ఆత్మహత్య చేసుకున్నాడు.కేవలం ఇది అతని స్టోరీ మాత్రమే కాదు. సమాజంలో చాలామంది మగాళ్ల పరిస్థితి ఇప్పుడు ఇలానే మారిపోయింది. ఓ టీవీ ఇంటర్వ్యూలో ఓ మహిళ మానసిక విశ్లేషకురాలు సంచలన విషయాలను వెల్లడించారు. ఒకప్పుడు మగవాళ్ళు వివాహేతర సంబంధాలు పెట్టుకునేవారని.. ఆ సంబంధాలను వారు స్టేటస్ సింబల్ లాగా భావించే వారిని.. కానీ ఇప్పుడు పరిస్థితి మారిపోయిందని.. మగవాళ్ళ స్థానంలోకి ఆడవాళ్లు వచ్చేసారని ఆమె చెప్పేసింది. తన వద్దకు వచ్చే వారిలో ఎక్కువ శాతం కేసులు ఇవే ఉన్నాయని ఆమె చెప్పడం ఆందోళన కలిగిస్తోంది.పైగా నేటి కాలంలో 90% భర్తలు ఇలానే ఉన్నారని.. తమ భార్యలు వివాహేతర సంబంధాలు పెట్టుకున్నప్పటికీ సర్దుకొని ఊరుకుంటున్నారని ఆమె చెప్పుకొచ్చింది. అప్పటికే పెళ్లి కావడం.. పిల్లలు కూడా పుట్టడంతో.. భార్య ఎన్ని తప్పులు చేసిన సరే భర్తలు నిశ్శబ్దంగా ఉండిపోతున్నారని.. పిల్లల కోసం అన్నింటినీ త్యాగం చేస్తున్నారని ఆ మహిళ మానసిక విశ్లేషకురాలు వాపోయింది. భార్యలు ఎన్ని తప్పులు చేసినా సరే భర్తలు నిశ్శబ్దంగా ఉండి పోవడం వల్ల.. కొంతమంది రెచ్చిపోతున్నారని.. విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారని ఆ మహిళ మానసిక విశ్లేషకురాలు చెప్పుకొచ్చింది. ఇష్టానుసారంగా తిరిగే మహిళలు కౌన్సిలింగ్ ద్వారా కూడా మారే అవకాశం లేదని ఆ మహిళ విశ్లేషకురాలు వాపోయింది. మరో వైపు పురుషుల శృంగార సామర్థ్యంపై నిర్వహించిన ఓ తాజా సర్వేలో విస్తుగొలిపే విషయాలు వెల్లడయ్యాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పురుషుల్లో సగం మంది అంగస్తంభన సమస్యలతో బాధపడుతున్నారట. 50 ఏళ్ల లోపు ఉన్న పురుషుల్లో 50 శాతం మంది ఈ సమస్యతో సెక్స్‌ను ఎంజాయ్ చేయలేకపోతున్నారని తేలింది. లండన్‌లోని కింగ్స్ కాలేజీ పరిశోధకులు నిర్వహించిన సర్వేలో.. పురుషుల లైంగిక సామర్థ్యం రోజు రోజుకు తగ్గిపోతోందని వెల్లడైంది. వాళ్లు నిర్వహించిన సర్వేలో బ్రెజిల్‌లోని పురుషుల్లో 40 ఏళ్లలోపు వాళ్లలో.. 35.6 శాతం మంది 18-25 వయస్కులు అంగస్తంభన సమస్యతో మదనపడుతున్నారు. 30.7 శాతం మంది 26-40 ఏళ్ల వయస్కులు ఈ సమస్యతో మానసికంగా కుంగిపోతున్నారు.రోజూవారీ జీవితంపై పడిన ప్రభావమే.. ఈ సమస్యకు కారణమని, ఉరుకుల పరుగుల జీవితంలో ఒత్తిడి వల్ల దీని బారిన పడుతున్నారని తేలింది. హృద్రోగ సమస్యలు, మతిమరుపు, అకాల మరణం లాంటివి కూడా ఏర్పడుతున్నాయని పరిశోధకులు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా 2025 నాటికి 322 మిలియన్ల పురుషులు అంగస్తంభన సమస్యను ఎదుర్కొంటారని వెల్లడించారు. 1995లో ఆ సంఖ్య 152 మిలియన్లుగా ఉండేది. యూకేలో 11.7 మిలియన్ల మంది ఈ సమస్యతో బాధపడుతున్నారని, ప్రతి 8 మందిలో ఒకరు బాధితులేనని పేర్కొన్నారు.లైఫ్ స్టైల్ మార్చుకుంటే ఈ సమస్య నుంచి గట్టెక్కవచ్చని తెలిపారు. బరువు తగ్గడం, ధూమపానానికి దూరంగా ఉండటం, ఆరోగ్యకర ఆహారం తినడం, ప్రతి రోజూ వ్యాయామం చేయడం వల్ల అంగస్తంభన సమస్యలను దూరం చేసుకోవచ్చని వివరించారు.ఇటువంటి మనసు కలిగి ఉన్నవాళ్లు పిల్లల్ని కూడా సరిగా పెంచలేరని.. పిల్లలపై కూడా ఆ ప్రభావం పడుతుందని ఆ మహిళ విశ్లేషకురాలు వివరించింది. ఇటువంటి వాళ్లను సాధ్యమైనంతవరకు మార్చేందుకు భర్తలు ప్రయత్నించాలని.. లేనిపక్షంలో దూరంగా ఉండటమే మంచిదని ఆమె చెప్పుకొచ్చారు. తమ సంబంధాలకు అడ్డుపడే వారిని ఏదైనా చేసే మనస్తత్వం ఇటువంటి మహిళల్లో ఉంటుందని.. అటువంటి మహిళలకు గట్టి గుణపాఠం చెబితేనే బాగుంటుందని ఆ మహిళా విశ్లేషకురాలు చెప్పింది. ఆమె మాట్లాడిన మాటలకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో సంచలనం కలిగిస్తోంది.దంపతుల్లో చాలామందికి ఇతరులతో తమ జీవిత భాగస్వామిని పోల్చి చూసుకునే బలహీనత ఉంటుంది. తాను ఆశించినట్టు భర్త లేడనో, సంసార సుఖం విషయాన్ని పట్టించుకోవడం లేదనో అసంతృప్తికి లోనవుతుంటారు. ఈ అసంతృప్తిలో వివాహేతర సంబంధాల ఉచ్చులో పడుతుంటారు. విషయం బయటపడ్డాక కాపురాలు కూలుతుండటం ఇటీవల కాలంలో ఎక్కువైంది. వివాహేతర సంబంధాలు విభేదాలకు కారణమై చివరికి విడాకుల వరకు వెళ్తున్నాయి. ఇష్టపడి పెళ్లి చేసుకున్న వారిలోనూ ఈ సమస్య ఉండటం, అదీ పెళ్లయ్యాక గోల్డెన్ పీరియడ్‌గా చెప్పుకునే మూడేళ్లలోపే ఈ సమస్యలు రావడం గమనార్హం. ఓ సర్వే ప్రకారం మన దేశంలో ఏటా విడాకులు తీసుకుంటున్న జంటలు 13 లక్షల 60 వేల మంది వరకు ఉన్నారని అంచనా. విడాకులు తీసుకుంటున్న వారిలో విడిగా ఉండేందుకు ఇష్టపడుతున్న మహిళల సంఖ్య అధికం. ఈశాన్య రాష్ట్రాల్లో ఈ సంఖ్య మరీ ఎక్కువగా ఉంది. మిజోరాంలో విడాకుల కేసులు అధికంగా ఉంటున్నాయి. అలాగే కులాంతర వివాహాలు అక్కడే ఎక్కువగా జరుగుతున్నాయి. ఇలా ఒంటరిగా ఉండే మహిళలు కూడా పరాయి పురుషుని సాన్నిహిత్యాన్ని కోరుకుంటున్నారు.

# కుట్టు మిషన్ల పథకం ప్రొక్యూర్‌మెంట్ సెప్టెంబర్ 7లోపు పూర్తి చేయాలి

**కుట్టు మిషన్ల కొరకు ఇప్పటి వరకు 1,80,170 దరఖాస్తులు ..**

**సెప్టెంబర్ 15 వరకు దరఖాస్తుల స్వీకరణ**

**బీసీ కుల సంఘాల కార్పొరేషన్ల చైర్మన్లకు కార్యాలయాలు, మౌలిక సదుపాయాల కల్పన వేగవంతం చేయాలి**

**మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలల సొంత భావనల స్థలాల ఐడెంటిపై కోసం ఉన్నతాధికారులతో కూడిన ప్రత్యేక కమిటీ**

**కళ్యాణ లక్ష్మి పథకం పై హైకోర్టు స్టే ఎత్తివేయడంతో దరఖాస్తులు పెండింగ్ లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలి**

**బీసీ సంక్షేమ శాఖ సమీక్షలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు**



హైదరాబాద్, సెప్టెంబర్ 2:మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడంతో పాటు ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న కుట్టు మిషన్ల పథకం దరఖాస్తులు, ప్రొక్యూర్‌మెంట్, టెండర్ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు.

మినిస్టర్ క్వార్టర్స్‌లోని తన నివాసంలో బీసీ సంక్షేమ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. కుట్టు మిషన్ల కోసం ఇప్పటివరకు వివిధ జిల్లాల నుంచి 1,80,170 దరఖాస్తులు అందినట్లు అధికారులు మంత్రికి వివరించారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ సెప్టెంబర్ 15వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు.

కుట్టు మిషన్ల ప్రొక్యూర్‌మెంట్‌కు సంబంధించిన షెడ్యూల్, టెండర్ల తదితర అంశాలపై మంత్రి సమీక్షించారు. సెప్టెంబర్ 7వ తేదీలోపు ప్రొక్యూర్‌మెంట్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ 15 తర్వాత ప్రీ-బిడ్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

వెయ్యి కంటే తక్కువ దరఖాస్తులు వచ్చిన నియోజకవర్గాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఆధ్వర్యంలో కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు, మహిళా సంఘాలు, గ్రామపంచాయతీల సహకారంతో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి ఆదేశించారు.

దరఖాస్తుల ప్రక్రియ పూర్తయ్యేలోపు అన్ని జిల్లాల కలెక్టర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి కుట్టు మిషన్ల పథకం అమలుపై సమీక్షిస్తామని మంత్రి తెలిపారు.

బీసీకుల సంఘాల కార్పొరేషన్లకు మౌలిక సదుపాయాలు

ఇటీవల వివిధ బీసీ కుల సంఘాల కార్పొరేషన్లకు ఎన్నికైన చైర్మన్లకు కార్యాలయాలు, మౌలిక సదుపాయాలు కల్పించే ప్రక్రియను వేగవంతం చేయాలని బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీని మంత్రి ఆదేశించారు.

బీసీ ఆత్మగౌరవ భవనాల నిర్మాణం, వాటి పురోగతి తదితర అంశాలపై కూడా సమావేశంలో చర్చించారు.

బీసీ గురుకులాలపై ప్రత్యేక దృష్టి

రాష్ట్రంలోని 327 మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలల పనితీరు, మౌలిక సదుపాయాలు, అద్దె భవనాల్లో కొనసాగుతున్న పాఠశాలలు, విద్యార్థులకు ఎదురవుతున్న సమస్యలపై మంత్రి సమీక్షించారు.

327 గురుకుల పాఠశాలల్లో ప్రస్తుతం 22 పాఠశాలలకు మాత్రమే సొంత భవనాలు ఉన్న నేపథ్యంలో మిగిలిన పాఠశాలలకు అవసరమైన భవనాలు, స్థలాలపై సమగ్ర నివేదికను ఈ నెల 15వ తేదీలోపు అందించాలని ఆర్‌సీవోలను ఆదేశించారు.

కొన్ని ప్రాంతాల్లో బీసీ గురుకులాలకు స్థలాలు అందుబాటులో ఉండగా, మరికొన్ని ప్రాంతాల్లో స్థలాలు లేని పరిస్థితిపై నియోజకవర్గాల వారీగా నివేదిక రూపొందించాలని సూచించారు. అవసరమైన చోట్ల జిల్లా కలెక్టర్ ద్వారా స్థల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఇందుకోసం బీసీ సంక్షేమ శాఖకు చెందిన నలుగురు ఉన్నతాధికారులతో కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఒక నియోజకవర్గంలో మంజూరైన మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలు ఇతర నియోజకవర్గాల్లో కొనసాగుతున్న వాటిని గుర్తించి, మంజూరైన నియోజకవర్గంలోనే పాఠశాల నిర్వహణకు అనువైన భవనాలను గుర్తించి షిఫ్ట్ చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

గురుకుల పాఠశాలలు, బీసీ సంక్షేమ హాస్టళ్లలో భవనాల అద్దెలు, ఇతర పెండింగ్ బిల్లుల సమస్యలను పరిష్కరించేందుకు బీసీ సంక్షేమ శాఖ సెక్రెటరీ, ఎంజేపీ సెక్రెటరీ, ఫైనాన్స్ సెక్రెటరీలతో సమావేశమై సమస్యలను క్లియర్ చేసుకోవాలని సూచించారు.

గురుకుల పాఠశాలలు, బీసీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు యూనిఫాంలు, షూస్, ఇతర మౌలిక సదుపాయాలు ఎంతవరకు పూర్తయ్యాయో, తక్కువ శాతం మాత్రమే పూర్తయిన పాఠశాలలు ఏవో గుర్తించి సమగ్ర నివేదికఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లపై సమీక్ష

ఓవర్సీస్ స్కాలర్‌షిప్ స్పెషల్ కేసులకు సంబంధించి గతంలో మంజూరైన స్కాలర్‌షిప్‌లు, వచ్చిన దరఖాస్తులు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు తదితర అంశాలపై మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా పెండింగ్ దరఖాస్తులను పరిశీలించాలని సూచించారు.

కళ్యాణ లక్ష్మి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి

కళ్యాణ లక్ష్మి పథకానికి సంబంధించి హైకోర్టు స్టే విధించిన నేపథ్యంలో 2023-26 మధ్య వచ్చిన దరఖాస్తులు, క్లియర్ చేసిన చెక్కులు, ఇంకా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

పెండింగ్‌లో ఉన్న కళ్యాణ లక్ష్మి దరఖాస్తులను వేగంగా పరిష్కరించి అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

బీసీ స్టడీ సర్కిల్‌ను ఆధునికీకరించాలి

మారుతున్న కాలానికి అనుగుణంగా బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా నాణ్యమైన శిక్షణ అందించాలని మంత్రి సూచించారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన కమిటీ వివిధ ప్రాంతాల్లో అధ్యయనం చేసి, గ్రూప్స్, పోలీస్ ఉద్యోగాలతో పాటు వివిధ పోటీ పరీక్షలు, నైపుణ్య శిక్షణలకు సంబంధించి అనుసరించాల్సిన విధానాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాల పంపిణీపై ఆరా

రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికుల భద్రత కోసం అందిస్తున్న కాటమయ్య రక్షణ కవచాలు ఎంతమందికి అందించారో మంత్రి సమీక్షించారు.

రాష్ట్రంలో సుమారు 50 వేల మంది గీత కార్మికులు ఉండగా, 40 వేల మంది శిక్షణ పూర్తి చేసుకున్నట్లు అధికారులు వివరించారు. శిక్షణ పూర్తి చేసిన వారిలో ఎంతమందికి రక్షణ కిట్లు అందించారో వివరాలు సేకరించి, మిగిలిన వారికి కూడా త్వరగా అందించాలని మంత్రి ఆదేశించారు.

ప్రతి గ్రామంలో కనీసం 10 రక్షణ కిట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

నీరా కేఫ్, నందనం రీటెండర్లపై ఆదేశాలు

నీరా కేఫ్‌కు సెప్టెంబర్ 7వ తేదీలోపు రీటెండర్ నిర్వహించాలని, నందనం ప్రాజెక్టుకు సెప్టెంబర్ 15వ తేదీలోపు రీటెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

ప్రతి నియోజకవర్గంలో మోడర్న్ దోబీఘాట్

బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి ఒక మోడర్న్ దోబీఘాట్ ఏర్పాటు చేసేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

మొదటి దశలో ప్రామాణికంగా హుస్నాబాద్, హుజురాబాద్, చొప్పదండి, వేములవాడ నియోజకవర్గాల్లో మోడర్న్ దోబీఘాట్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

బీసీ సంక్షేమ శాఖ పరిధిలోని ప్రతి పథకం, కార్యక్రమం లబ్ధిదారులకు సమర్థవంతంగా చేరేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.

సమీక్షా సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బాలమాయాదేవి, ఎంజేపీ సెక్రెటరీ సైదులు, బీసీ సంక్షేమ శాఖ అధికారులు మల్లయ్య బట్టు, అలోక్ కుమార్, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



**పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడుతో భేటీ అయిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి**

**ఆదిలాబాద్, మామూనురు సహా ఇతర ఎయిర్ పోర్ట్‌లపై కేంద్ర మంత్రితో చర్చిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి**



బుధవారంఢిల్లీలో కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తో మంత్రి తుమ్మల భేటీ

రఘునాథపాలెం మండలానికి అదనంగా 2,000 PMAY-G ఇళ్లు మంజూరు అయ్యేలా చొరవ తీసుకోవాలని విజప్తి చేసిన మంత్రి తుమ్మల

ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలంలోని ఏజెన్సీ, గిరిజన గ్రామ పంచాయతీల్లో డ్రైనేజీ మౌలిక వసతుల అభివృద్ధికి రూ.110 కోట్ల నిధులు మంజూరు చేయాలని కూడా కేంద్ర సహాయమంత్రి దృష్టికి తీసుకెళ్లిన మంత్రి తుమ్మల

# మైనారిటీ లబ్ధిదారులకు ఆర్థిక సాయం పంపిణీ చేసిన మంత్రి మహ్మద్ అజహరుద్దీన్

**మైనారిటీ మహిళల స్వయం ఉపాధికి చేయూత.. 278 మందికి రూ.50 వేల ఆర్థిక సాయం**

**13 మంది తుర్క కాశా ముస్లిం కమ్యూనిటీ సభ్యులకు జనరేటర్లు, టూల్ కిట్ల పంపిణీ**

**రంగారెడ్డి జిల్లాలో మైనారిటీ లబ్ధిదారులకు ఆర్థిక సాయం పంపిణీ చేసిన మంత్రి మహ్మద్ అజహరుద్దీన్**



**రంగారెడ్డి ప్రజాబలం ప్రతినిధి:**రంగారెడ్డి, సెప్టెంబర్ 2, 2026:మైనారిటీ మహిళల ఆర్థిక సాధికారత, స్వయం ఉపాధికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలంగాణ రాష్ట్ర మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ అన్నారు. రంగారెడ్డి జిల్లాలో బుధవారం తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ (TGMFC) చైర్మన్ మొహమ్మద్ ఒబేదుల్లా కోత్వాల్‌లితో కలిసి మైనారిటీ లబ్ధిదారులకు ఆర్థిక సాయం, జీవనోపాధి ప్రోత్సాహకాలను మంత్రి పంపిణీ చేశారు.

'ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన' కింద 278 మంది మైనారిటీ వితంతు మహిళలకు ఒక్కొక్కరికి రూ.50,000 చొప్పున మంత్రి చెక్కులను అందజేశారు. ఈ ఆర్థిక సాయం మహిళలు, వారి కుటుంబాల జీవనోపాధిని మెరుగుపరచడంతో పాటు ఆర్థికంగా బలోపేతం కావడానికి దోహదపడుతుందని మంత్రి తెలిపారు.

అదేవిధంగా 'మైనారిటీ కమ్యూనిటీకి తుర్క కాశా పునరావాసం' పథకం కింద 13 మంది తుర్క కాశా ముస్లిం కమ్యూనిటీ సభ్యులకు ఒక్కొక్కటి రూ.60,000 విలువైన జనరేటర్, టూల్ కిట్లను మంత్రి పంపిణీ చేశారు. వీటి ద్వారా వారు స్వయం ఉపాధి పొందడంతో పాటు తమ జీవనోపాధిని మరింత మెరుగుపరుచుకోవచ్చని తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ మాట్లాడుతూ, విస్తృతమైన, వైవిధ్యభరితమైన పారిశ్రామిక ప్రాంతాలు ఉండటం వల్ల రంగారెడ్డి జిల్లా దేశంలోని అత్యంత సంపన్న జిల్లాల్లో ఒకటిగా ఎదిగిందన్నారు. జిల్లాలో పరిశ్రమల అభివృద్ధి వేగంగా జరుగుతున్న నేపథ్యంలో ఉపాధి అవకాశాలు కూడా గణనీయంగా పెరుగుతున్నాయని తెలిపారు.

రంగారెడ్డి జిల్లాలో అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. మహిళలు తమ పనిలో ఎంతో సమర్థులని, వారికి బలమైన వృత్తిపరమైన విలువలు ఉంటాయని అన్నారు. మహిళలకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై కూడా సానుకూల ప్రభావం ఉంటుందని పేర్కొన్నారు.

ప్రభుత్వం అందిస్తున్న కుట్టు మిషన్లు, జనరేటర్లు, టూల్ కిట్లు, ఇతర సంక్షేమ పథకాలను మహిళలు పూర్తిస్థాయిలో వినియోగించుకుని స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగాలని మంత్రి సూచించారు.

ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మైనారిటీ మహిళల ఆర్థిక అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, మైనారిటీల సంక్షేమంపై ఆయనకు ఎంతో ఆందోళన, చిత్తశుద్ధి ఉందని మంత్రి తెలిపారు.మదీనా బస్సు అగ్నిప్రమాద ఘటన జరిగిన వెంటనే బాధిత కుటుంబాలకు పరిహారం అందించేందుకు ముఖ్యమంత్రి నిమిషాల వ్యవధిలోనే నిర్ణయం తీసుకోవడం మైనారిటీల పట్ల ఆయనకున్న చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు.అదేవిధంగా హజ్ ఏర్పాట్లకు సంబంధించిన పనుల కోసం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రూ.7 కోట్లు మంజూరు చేయడం, మైనారిటీ కమ్యూనిటీ అవసరాలు, సంక్షేమం పట్ల ప్రభుత్వం చూపుతున్న నిబద్ధతకు నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు.



ఈ సందర్భంగా తన వ్యక్తిగత జ్ఞాపకాన్ని పంచుకున్న మంత్రి మహ్మద్ అజహరుద్దీన్, కుట్టు మిషన్లతో తనకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని తెలిపారు. తాను చిన్నతనంలో ఉన్నప్పుడు తన తల్లి తనకు దుస్తులు కుట్టి ఇచ్చేవారని గుర్తుచేసుకున్నారు. అప్పట్లో ఉపయోగించే కుట్టు మిషన్లు నిర్వహించడం అంత సులభంగా ఉండేది కాదని, ప్రస్తుతం అందుబాటులో ఉన్న మిషన్లు మరింత సులభంగా పనిచేయడంతో పాటు అనేక ఆధునిక సదుపాయాలను కలిగి ఉన్నాయని చెప్పారు.

తన క్రికెట్ కెరీర్‌ను ప్రస్తావిస్తూ మంత్రిసరదాగా స్పందించారు. "నేను టెస్ట్ ప్లేయర్‌ను. నిధుల కోసం నాయకులు కోరిన డిమాండ్ల విషయంలో కూడా నేను సెంచరీ కొడతానని హామీ ఇస్తున్నాను" అని అన్నారు.


మహిళలు, యువత స్వయం ఆధారితంగా ఎదిగేలా వారికి అవసరమైన నైపుణ్యాలు, అవకాశాలు కల్పించాలని మంత్రి అన్నారు. "చేపలు పట్టడం నేర్పించాలి. అలా చేస్తే వారు తమకు తాము ఆహారం సమకూర్చుకోవడంతో పాటు ఇతరులకు కూడా అండగా నిలవగలరు" అని పేర్కొన్నారు.తెలంగాణ ప్రజలకు, ముఖ్యంగా మహిళలు, యువతకు మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ కృతజ్ఞతలు తెలిపారు. తన క్రికెట్ కెరీర్‌లోనూ, మంత్రిగా ప్రజలకు సేవ చేసే అవకాశం లభించడంలోనూ ప్రజల మద్దతు ఎంతో కీలకమైందని అన్నారు.

"నేను పదవిలో ఉన్నంతకాలం మీ కోసం పనిచేస్తాను" అని ప్రజలకు మంత్రి హామీ ఇచ్చారు.

యువత గురించి మంత్రి మాట్లాడుతూ, ముఖ్యంగా పాతబస్తీలోని యువతకు కమ్యూనిటీ నాయకులు, పెద్దలు సరైన మార్గనిర్దేశం చేయాలని కోరారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, ఇతర ఉత్పాదక కార్యక్రమాల ద్వారా యువత తమ సమయాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు.

TGMFC చైర్మన్ శ్రీ మొహమ్మద్ ఒబేదుల్లా కోత్వాల్ మాట్లాడుతూ, మైనారిటీ కమ్యూనిటీ సాధికారత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు మద్దతు అందిస్తున్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కి, మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ సాహెబ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సెరిలింగంపల్లి ఎమ్మెల్యే శ్రీ ఆరెకపూడి గాంధీ, చీఫ్ విప్ & ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, అదనపు జిల్లా కలెక్టర్ శ్రీమతి కిరణ్మయి, IAS, రంగారెడ్డి జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి, TGMFC అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:**బుధవారం దివంగత మాజీ ముఖ్య మంత్రి కీర్తిశేషులు రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా గాంధీభవన్ లో ఘనంగా నివాళు అర్పిస్తున్న జూలూరి ధనలక్ష్మి టీపీసీసీ ఓబీసీ రాష్ట్ర కన్వీనర్ ,ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రోహిత్ ముదిరాజ్ తో పాటు కాంగ్రెస్ నాయకులు నిర్మల్ కూమార్ యాదవ్ ,అరుణ్ కుమార్, బద్దం సతీష్‌గౌడ్ ,మల్లం రమేష్, శ్రవణ్ గౌడ్, అశోక్ సి కె. తదితర నాయకులు పాల్గోన్నారు.

# మూలపోచారం ఆశ్రమ పాఠశాలలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం




**ఖమ్మం జిల్లా బ్యూరో సెప్టెంబర్02 ప్రజాబలం:**ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల మూలపోచారం పాఠశాలలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థుల విద్యా ప్రగతి, హాజరు శాతం, క్రమశిక్షణ, వ్యక్తిగత అభివృద్ధి, పాఠశాల ఇంటి సమన్వయం తదితర అంశాలపై తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు చర్చించారు. విద్యార్థులలో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడంతో పాటు, వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు పాఠశాల చేపడుతున్న కార్యక్రమాలను తల్లిదండ్రులకు వివరించారు.విద్యార్థుల చదువుపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రతిరోజూ వారి అభ్యసనను పరిశీలిస్తూ ఉపాధ్యాయులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. నాగరాజు, డిప్యూటీ వార్డెన్ డిఎస్. నాగేశ్వరరావులు మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పనిచేయడం ఎంతో అవసరమని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ, సృజనాత్మకతను పెంపొందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం పాఠశాలలో ప్రతిభ చూపిన విద్యార్థులను సత్కరించారు. వసతి గృహంలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు దుస్తులను, బ్యాగ్స్, బెడ్ షీట్స్ లను ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల చేతులపై అందజేయడం జరిగినది.

సమావేశంలో తల్లిదండ్రులు తమ అభిప్రాయాలు, సూచనలను తెలియజేశారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం పాఠశాల యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు తమ సహకారం అందిస్తామని తల్లిదండ్రులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బి.శోభన్, బి.రవి,బి.సక్రాం,బి.సింగ్య,జే. నాగేశ్వరరావు,ఎం.చంద్రరావు, పాయం శ్రీనివాస్,డి. వెంకటరమణ, బి.శారదా భాయి,హర్యానాయక్,ఉషశ్రీ, విద్యార్థుల తల్లిదండ్రులు మల్లేశ్వర రావు, గోపి, నాగమల్లేశ్వరి,మోహన్ రావు, ప్రసాద్,బసవయ్య,ఎస్.రమేష్, రాములు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కెపిహెచ్ బిలో గజం భూమి రూ. 2.70 లక్షలు

**మరోసారి రికార్డు ధరలకు అమ్ముడుపోయిన హౌసింగ్ బోర్డు భూములు**

**రూ.47.14 కోట్ల మేర ఆదాయం**

**హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ శ్రీ వి.పి గౌతం**

హైదరాబాద్, సెప్టెంబరు 2, కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలోని ఓపెన్ ప్లాట్లకు మరోసారి భారీ ధర పలికింది. ఎటువంటి వివాదాలు లేని, అన్ని వసతులతో అభివృద్ధి చెంది మంచి డిమాండ్ ఉన్న కెపిహెచ్ బి ప్రాంతంలోని ప్లాట్లు (రాజూవఅ ్రాశ్రీశేం) బహిరంగం వేలంలో రికార్డు ధరలకు అమ్ముడుపోయాయి. కెపిహెచ్ బి 7 ఫేజ్ లోని 16 ఎంఐజి ప్లాట్లకు బుధవారం నాడు బహిరంగ వేలం నిర్వహించగా, ఒక చదరపు గజం భూమిని 2.70 లక్షలకు (రెండు లక్షల డెబ్బై వేలకు) కొనుగోలు చేశారు. ఈ ప్లాట్ల బహిరంగ వేలం కోసం ఆగస్టు 10 వ తేదీన హౌసింగ్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేసింది.

ఈ ప్లాట్లకు చదరపు గజానికి కనీస ధర రూ. 1.60 లక్షలుగా నిర్ధారించగా, చదరపు గజం రూ.2.70 లక్షలకు అమ్ముడు పోయిందని, మరో ప్లాట్ ను చదరపు గజం రూ.2.36 లక్షలకు కొనుగోలు చేశారని హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ శ్రీ వి.పి.గౌతం తెలిపారు. ఇంకో రెండు ప్లాట్లను 2.06 లక్షలకు వేలం పాటలో కొనుగోలు చేసారని తెలిపారు. పూర్తి పారదర్శకంగా నిర్వహించిన ఈ వేలం పాటలో తమకు నచ్చిన ప్లాట్లను దక్కించుకోడానికి మొత్తం 19 మంది బిడ్డర్లు (కొనుగోలుదారులు) పోటీ పడ్డారు. బుధవారం నాడు బహిరంగ వేలంలో చదరపు గజం సగటు ధర సుమారు రూ.1.79 లక్షలు పలికిందని వివరించారు. ఈ విధంగా నిర్వహించిన బహిరంగ వేలం ద్వారా హౌసింగ్ బోర్డ్ కు సుమారు రూ. 47.14 మేర ఆదాయం వచ్చిందని వైస్ చైర్మన్ శ్రీ విపి గౌతం వివరించారు.

## ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలి పెగడపల్లి గ్రామ సర్పంచ్ ఒరుగల అరుణ

పెగడపల్లి (ధర్మపురి) ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని పెగడపల్లి గ్రామ సర్పంచ్ ఒరుగల అరుణ – శ్రీనివాస్ గ్రామ ప్రజలకు తెలిపారు. పెగడపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం గ్రామ సర్పంచ్ ఒరుగల అరుణ – శ్రీనివాస్ ఆధ్వర్యంలో విబిజి – రామ్ – జి పథకంలో భాగంగా నూతన పనుల ఎంపికకు సంబంధించి గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో ఉప సర్పంచ్ బత్తుల ప్రదీప్, గ్రామ పంచాయతీ పాలక వర్గ సభ్యులు మక్కపెల్లి మల్లేశం, నంది మహిపాల్, ఒరుగల అంజమ్మ – కొమురయ్య, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, గ్రామ పంచాయతి సిబ్బంది, గ్రామ స్థాయి ఉద్యోగులు, గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమంలో ముందడుగు

## జి.హరి ప్రసాద్ యాదవ్(టిడిపి మండల ప్రధాన కార్యదర్శి)

పాములపాడు(సెప్టెంబర్ రెండవ తేదీన నంద్యాల జిల్లాపాములపాడు మండలంలోని, మిట్టకందాల గ్రామంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఙ మాజీ సర్పంచ్ జి.హరిప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని కార్యకర్తలతో కలిసి ఘనంగా నిర్వహించారు.ఈ మాజీ సర్పంచ్ ఙ టిడిపి మండల ప్రధాన కార్యదర్శి జి.హరిప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో సాధించిన ప్రగతిని, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ వెళ్లి వివరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలు తీరును, ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు తెలియజేశారు.

# శ్రీవారి భక్తులను మోసగిస్తున్న 249 వెబ్ సైట్లు



తిరుమల సెప్టెంబర్ 2, కిలీ వెబ్‌సైట్ల గురించి తిరుమల శ్రీవారి భక్తులను టీటీడీ మరోసారి అప్రమత్తం చేసింది. గదుల కేటాయింపు పేరుతో ఆకర్షణీయమైన ప్రకటనలు ఇస్తూ.. పోస్టర్లు, తప్పుడు హామీలతో భక్తులను మోసం చేస్తున్న 249 నకిలీ వెబ్‌సైట్‌లను ఈ సంవత్సరం ఇప్పటివరకు గుర్తించినట్లు టీటీడీ తెలిపింది. ఆ ఫేక్ వెబ్‌సైట్లను తొలగించామని.. రెండు క్రిమినల్ కేసులు కూడా నమోదు చేసినట్లు తెలిపింది. ఆన్‌లైన్‌లో టీటీడీ పేరుతో కనిపించే నకిలీ వెబ్‌సైట్‌లు, లింక్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని భక్తులను హెచ్చరించింది. శ్రీవారి దర్శనం, వసతి, సేవలు, టోకెన్ల విషయాల్లో దళారులను నమ్మి మోసపోవద్దని.. తిరుమలకు సంబంధించిన అన్ని సేవలు, నిబంధనలు, మార్గదర్శకాలపై అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది.దర్శనం, గదుల కేటాయింపు అంటూ మోసాలకు పాల్పడుతున్న దళారులపై ఈ ఏడాది ఇప్పటివరకు 30 క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు టీటీడీ వెల్లడించింది. ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన 43 మంది టీటీడీ ఉద్యోగులపైనా క్రమశిక్షణ చర్యలు తీసుకున్నట్లు తెలిపింది. తిరుమలకు వచ్చే భక్తులు తమ సూచనలు, నిబంధనలు పాటిస్తూ.. భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో స్వామివారిని దర్శించుకోవాలని సూచించింది.ఇక తిరుమలకు వచ్చే వెంకన్న భక్తులు తమ వెంట తీసుకువచ్చే వస్తువులపైనా టీటీడీ కీలక సూచనలు చేసింది.

తిరుమలకు వచ్చే వాహనాల్లో నిషేధిత వస్తువులను తరలించకుండా అలిపిరి, శ్రీవారిమెట్టు వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు టీటీడీ తెలిపింది. నిషేధిత వస్తువులను గుర్తిస్తే.. అలిపిరి టోల్‌గేట్ స్కానింగ్ కేంద్రం వద్దనే సీజ్ చేస్తున్నట్లు తెలిపింది. ఈ సంవత్సరం ఇప్పటివరకు అలిపిరి వద్ద 261 డ్రోన్లు, 105 మెటా స్మార్ట్ గ్లాసెస్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు టీటీడీ వెల్లడించింది. తిరుమల క్షేత్రంలో భద్రత, గోప్యతను దృష్టిలో పెట్టుకుని శ్రీవారి భక్తులు.. డ్రోన్లు, స్మార్ట్ గ్లాసెస్ వంటి రికార్డింగ్ పరికరాలను తమ వెంట తీసుకురావద్దని విజ్ఞప్తి చేసింది.తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య ఇటీవలి కాలంలో పెరుగుతోందన్న టీటీడీ.. పరిమితికి మించి వస్తున్నప్పటికీ, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని వివరించింది. వైకుంఠ ఏకాదశి, రథసప్తమి, బ్రహ్మోత్సవాలు వంటి సమయాల్లో భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేలా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించింది. నిర్దేశిత సమయానికే భక్తులకు శ్రీవారి దర్శనం కల్పించేలా అన్ని విభాగాలు సమిష్టిగా, ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నాయని తిరుమల తిరుపతి దేవస్థానం పేర్కొంది.

భారీగా పెరిగిన లడ్డూల విక్రయం

తిరుమల శ్రీవారిని దర్శించుకోవడానికి నిత్యం వేలాదిమంది భక్తులు తరలివస్తుంటారు. గత ఆరు నెలలుగా కొండపై భక్తుల రద్దీ పెరిగింది.. ముఖ్యంగా వీకెండ్, సెలవు రోజుల్లో భక్తుల రద్దీ ఎక్కువా కనిపిస్తోంది. టీటీడీ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తోంది. తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తులు భారీగా తరలి వస్తుండటంతో స్వామివారి హుండీకి భారీగా ఆదాయం సమకూరుతోంది. గత రెండు, మూడు నెలలుగా వెంకన్నకు కాసుల వర్షం కురిసింది. తాజాగా ఆగస్టు నెలలోనూ స్వామివారికి భారీగా ఆదాయం వచ్చింది.తిరుమల శ్రీవారిని ఆగస్టు నెలలో 24,56,017 మంది భక్తులు దర్శించుకున్నారు. భక్తులు వేంకటేశ్వరస్వామివారికి రూ.137.44 కోట్లు కానుకల రూపంలో సమర్పించారు. అలాగే1.30 కోట్ల లడ్డూలను విక్రయించారు. 10.50 లక్షల మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. ఆగస్టు నెలలో ఏకంగా మూడుసార్లు హుండీ ఆదాయం రూ.5 కోట్లు దాటింది. ఆగస్టు 18న అత్యధికంగా 6.12 కోట్ల ఆదాయం సమకూరింది. ఆగస్టు 16న అత్యధికంగా 97,014 మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా.. ఆగస్టు 15న అత్యధికంగా 53,090 మంది తలనీలాలు సమర్పించారు. ఆగస్టు 19 నుంచి 28 మధ్య రద్దీ తీవ్రంగా ఎక్కువగా ఉంది.. ఆ సమయంలో దర్శనానికి గరిష్ఠంగా 24 గంటల వరకు సమయం పట్టింది.మరోవైపు రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురవాలని శ్రీవారిని ప్రార్థిస్తూ తిరుమల ధర్మగిరి వేద విజ్ఞాన పీఠంలో కారీరిష్టి యాగం, వరుణజపం, పర్జన్యశాంతి హోమాలు సోమవారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ధర్మగిరి వేద విజ్ఞాన పీఠం ప్రిన్సిపాల్ కెఎస్ఎస్.అవధాని ఆధ్వర్యంలో 32 మంది వేద, శ్రౌత, స్మార్థపండితులు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో యాగాలు, జపాలు, పారాయణాలు నిర్వహిస్తున్నారు. ఆరుగురు ఋత్వికులు కారీరిష్టి యాగం చేపడుతున్నారు. 12 మంది ఋత్వికులు గోగర్భం తీర్థంలో నడుము లోతు నీళ్లలో నిల్చుని వరుణ, పర్జన్య మంత్రాలను పఠించారు. అదేవిధంగా ఏడు వేద శాఖలకు చెందిన 14 మంది ఋత్వికులు రామాయణం, భాగవతం, మహాభారతంలోని విరాటపర్వం పారాయణం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వేద విజ్ఞాన పీఠం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.టీటీడీ తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర గోసంరక్షణ శాలలో సెప్టెంబరు 4న గోకులాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించనున్నారు. శ్రీకృష్ణ జన్మదిన వేడుకలకు గోసంరక్షణశాల ఆధ్యాత్మిక వేదికగా నిలవనుంది. భక్తిభావాన్ని పెంపొందించేలా గోపూజతో పాటు వేదపఠనం, భజనలు, కోలాటాలు, సంకీర్తనలు, హరికథ తదితర కార్యక్రమాలను టీటీడీ నిర్వహించనుంది. గోకులాష్టమి రోజున ఉదయం 5 గంటలకు శ్రీ వేణుగోపాలస్వామివారికి అభిషేకం, 6 గంటలకు వేణుగానం, 7.30 గంటలకు వేదపఠనం నిర్వహిస్తారు. టీటీడీ దాససాహిత్య ప్రాజెక్టు కళాకారులచే భజనలు, కోలాటాలు, ఉదయం 8 గంటలకు అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులచే శ్రీహరి సంకీర్తనలు ఆలపిస్తారు. ఉదయం 10 గంటలకు శ్రీ వేణుగో పాలస్వామివారి సన్నిధిలో గోపూజ, హారతి నిర్వహిస్తారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. భక్తులకు స్వామివారి దర్శనం, ప్రసాదం పంపిణీ చేస్తారు. సాయంత్రం టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణుని దివ్య లీలలు, గోసేవ మహత్యాన్ని వివరించే హరికథ నిర్వహించనున్నారు.

# ఏకగ్రీవానికి నో అగ్రీ...



విజయవాడ, సెప్టెంబర్ 2, ఏకగ్రీవం వద్దు అని మరోసారి స్పష్టం చేశారు వైసీపీ చీఫ్ వైఎస్ జగన్. అది కూడా తన సొంత జిల్లా సొంత ప్రాంతం పులివెందుల వేదికగా ఆయన బిగ్గర స్వరం వినిపించారు. ఏకగ్రీవాలు అన్న మాటే వద్దు అని వైసీపీ లీడర్ ని క్యాడర్ ని ఆదేశించారు. ప్రతీ చోటా వైసీపీ పోటీ చేసి తీరాల్సిందే అని కూడా జగన్ గట్టిగానే దిశా నిర్దేశం చేశారు. దాంతో ఏపీలో ఏకగ్రీవాల విషయంలో బిగ్ వార్ కూటమి వర్సెస్ వైసీపీగా సాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఒకే రోజున అటు ప్రభుత్వ అధినేత చంద్రబాబు ఏకగ్రీవాలు అన్నవి అవసరమని ఆహ్వానించారు. పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరు సభలో బాబు ఏకగ్రీవాల మీద కీలక వ్యాఖ్యలు చేశారు. దానికి ధీటుగా పులివెందుల నుంచి జగన్ పోటీ ఉండాల్సిందే అంటున్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను వైసీపీ నేతలు అంతా ఒక చాలెంజ్ గా తీసుకోవాలని జగన్ కోరారు. ఆయన పులివెందులలో పార్టీ నేతల సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. అసలు ఎక్కడా ఏకగ్రీవం అన్నదే వద్దు, దానికి అసలు చాన్స్ ఇవ్వవద్దు అని చెప్పారు. ప్రతీ చోటా ప్రతీ సీటుకూ వైసీపీ పోటీ పడి తీరాల్సిందే అని కూడా జగన్ అన్నారు. ఇక అధికార పార్టీ నుంచి బెదిరింపులు వచ్చినా లేదా పోలీసులను ప్రయోగించినా దౌర్జన్యాలకు పాల్పడినా కూడా వైసీపీ శ్రేణులు ధైర్యంగా ఎదుర్కోవాలని జగన్ కోరారు. భయపడకండి అన్ని విధాలుగా పార్టీ అండగా ఉంటుంది అని జగన్ భరోసా ఇచ్చారు. అంతే కాదు వైసీపీ హయాంలో జరిగిన మేలుని, ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని ఆయన కోరారు. ఏకగ్రీవాలు మేలు అని గ్రామ స్థాయిలో కక్షలు కార్పణ్యాలకు తావు లేకుండా ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అంటున్నారు. ప్రభుత్వాలే వాటిని ప్రోత్సహిస్తూ వస్తున్నాయని కూడా ఆయన వివరంగా చెబుతున్నారు. ఇదిలా ఉంటే ఏకగ్రీవాలు అన్నవి గతంలో జరిగినవే అన్న సంగతిని కూటమి నేతలు గుర్తుకు తెస్తున్నారు. ఇక అధికారంలో ఏ పార్టీ ఉంటే వీలుగా ఏకగ్రీవాలు చేసుకోవడం ఎప్పటి నుంచో జరుగుతూ వస్తోంది. అలాంటిది అసలు ఏకగ్రీవం అన్న మాటే వినిపించకూడదని జగన్ ఒకటికి పదిసార్లు చెబుతున్నారు. అంటే పోటీకి వైసీపీ సై అంటోంది. అలాంటి పరిస్థితి ఉంటే కనుక అది గ్రామ స్థాయిలో కానీ పల్లెలలో కానీ ఒక రాజకీయ సమరానికే దారి తీస్తుందని అంటున్నారు. ఢీ అంటే ఢీ అంటూ రాజకీయం సాగి ప్రశాంత వాతావరణం వేడెక్కిపోతుంది అని అంటున్నారు.నిజంగా పోటీకి మరో పక్షం సిద్ధంగా ఉంటే అది ప్రజాస్వామిక విధానంగా చూడాలి. అలా కాకుండా పోటీని అనివార్యం చేయడం తగదన్న మాట వినిపిస్తోంది. అలాగే పోటీకి సిద్ధంగా ఎవరైనా ఉంటే ఏకగ్రీవం పేరుతో వారి గొంతు నొక్కే తీరు మంచిది కాదని అంటున్నారు. ఏది ఏమైనా ఏపీ అంతటా ఒకేలా రాజకీయం ఉండదు, స్థానికంగా ఉండే పరిస్థితుల బట్టి అది మారుతూ ఉంటుంది. అందువల్ల ఏకగ్రీవాలు వద్దు అని వైసీపీ బిగ్ సౌండ్ చేసినా అలాగే కావాలని కూటమి కోరినా అది స్థానిక పరిస్థితులను విశేషంగా ప్రభావితం చేస్తుందని అంటున్నారు. ఎక్కడికక్కడ లోకల్ గా ఎవరికి వారు నిర్ణయించుకోవాల్సిన ఎన్నికలను ప్రతిష్టగా మార్చాలనుకుంటే భీకర పోరుకు నాంది పలికినట్లు అవుతుందని అంటున్నారు.

# వైసీపీ లోగుట్టు...దిద్దుకోకపోతే భారీ షాక్

విజయవాడ, సెప్టెంబర్ 2, వైసీపీ పైకి పటిష్టంగా ఉన్నట్లుగా కనిపిస్తోంది. కానీ సంస్థాగతంగా ఎన్నో లోపాలు సమస్యలు ఉన్నాయని అంటున్నారు. రాజకీయాల్లో జనాదరణ ఉండడం ఒక్కటే కొలమానం కాదు, ప్రజాకర్షణ అంటే జనాలను ఎక్కువగా తమ సభలకు రప్పించుకోవచ్చు.జేజేలు పలికించుకోవచ్చు. అయితే అవన్నీ ఓట్లు కావు. ఓట్లుగా మారాలంటే ఆ కథ వేరేగా ఉంటుంది. పొలిటికల్ గ్లామర్ వేరు పొలిటికల్ గ్రామర్ వేరు. గ్లామర్ లేకుండా గ్రామర్ ఉన్నా రాజకీయంగా రాణించవచ్చు. కానీ గ్లామర్ ఉండి గ్రామర్ లేకపోతే మాత్రం మనుగడ కష్టంగా మారుతుంది. దీనికి అనేక ఉదాహరణలు ఉన్నాయి. పుబ్బలో పుట్టి మఖలో మాడిపోయిన పార్టీలు కూడా ఉన్నాయి. ఎంతో మంది సెలిబ్రిటీలకు తరగని జనాదరణ ఉంటుంది. కానీ వారు రాజకీయంగా పార్టీలు పెట్టి ఎందుకు ఫెయిల్యూర్ అవుతున్నారు అంటే పొలిటికల్ గ్రామర్ లేకపోవడమే అన్నది నిష్టుర సత్యం. ఇటీవల కాలంలో కొన్ని సర్వేలు వస్తున్నాయి. వైసీపీ గ్రాఫ్ పెరుగుతోంది అని అంటూ. అందులో అతిశయోక్తులు పక్కన పెడితే నిజాలు కూడా ఉన్నాయి. ఎలా అంటే అధికారంలో ఉన్న పార్టీకి యాంటీ ఇంకెంబెన్సీ అన్నది సహజం. మరి అది ప్రతిపక్షానికే టర్న్ అవుతుంది. అలా వైసీపీకి కూడా జరిగి ఉండొచ్చు. కానీ అలా గ్రావిటీ మాదిరిగా వస్తున్న ఈ యాంటీ ఇంకెంబెన్సీని ఒడిసి పట్టుకుని తమకు అనుకూలంగా చేసుకునే సామర్థ్యం సత్తా వైసీపీకి ఏ మేరకు ఉన్నాయన్నదే అసలైన ప్రశ్నగా ముందుకు వస్తోంది. వైసీపీ పెట్టి పదిహేనేళ్ళు అయింది కదా ఆ పార్టీ బలంగా ఉంది కదా అంటే అవన్నీ కరెక్టే కానీ ఈ రోజున ఎలా గ్రౌండ్ లెవెల్ లో ఉంది అన్నదే ముఖ్యమని అంటున్నారు. కానీ ఆయన పేరుతో వచ్చే ప్రతీ ఓటుని జాగ్రత్తగా ఈవీఎంలలో వేయించుకునే స్తోమత కలిగిన పార్టీ యంత్రాంగం జిల్లాలలో నియోజకవర్గాల స్థాయిలో ఉందా అన్నదే పెద్ద చర్చ. వైసీపీ 2024లో ఓటమి పాలు అయ్యాక చాలా మంది పార్టీని వీడిపోయారు. దాని కంటే ముందు చూస్తే అనేక మంది సైలెంట్ అయ్యారు. ఇక వైసీపీ చేసిన రాజకీయ బదిలీలు షిఫ్టింగులు అన్నీ కూడా ఆ పార్టీకి అధిక శాతం అసెంబ్లీ నియోజకవర్గాలలో బలమైన ఇంచార్జిల లోటుని స్పష్టంగా చూపిస్తున్నాయని అంటున్నారు. ఒక ప్రముఖ సెఫాజలిస్టు తాజాగా వైసీపీ గ్రౌండ్ లెవెల్ పరిస్థితి గురించి మాట్లాడుతూ వైసీపీకి జనంలో ఆదరణ పెరిగినా అది ఓట్లుగా మార్చుకునేలా పార్టీ యంత్రాంగం ఉండాలని అన్నారు. నూటికి డెబ్బై శాతం అసెంబ్లీ నియోజకవర్గాలలో వైసీపీకి వీక్ అయిన ఇంచార్జిలే ఉన్నారని అన్నారు. వీరంతా వైసీపీకి ఓటు బ్యాంక్ ని పెంచే వారు కారని కూడా చెప్పుకొచ్చారు.వ్ వచ్చే ఎన్నికల నాటికి వైసీపీ బలమైన అభ్యర్థులతో బరిలోకి దిగాల్సిన అవసరం ఉందని సూచించారు. ఎందుకంటే కూటమి బలంగా ముందుకు వస్తుందని దానిని ఢీ కొట్టాలంటే వైసీపీ ఇంచార్జిలు అన్ని విధాలుగా ఆరి తేరిన వారు అయి ఉండాలని అభిప్రాయపడ్డారు.. వైసీపీకి చెందిన 175 అసెంబ్లీ ఇంచార్జిలతో ఇటీవల అధినాయకత్వం కీలక సమావేశాన్ని నిర్వహించింది. అలాగే వారి పని తీరుని ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తున్నామని చెబుతోంది. మరి అన్నీ చేస్తున్న వైసీపీ పెద్దలకు ఈ వీక్ పాయింట్ ఏంటో స్పష్టంగా తెలియదా అన్నది ఒక చర్చ. సార్వత్రిక ఎన్నికలకు ఇంకా మూడేళ్ళ వ్యవధి ఉంది కాబట్టి వైసీపీ సంస్థాగతంగా బలంగా ఉండేలా ఇప్పటికైనా దిద్దుబాటు చర్యలకు దిగాలని హితైషులు సూచిస్తున్నారు. లేకపోతే భారీ షాక్ తగిలినా తగలవచ్చు అని అంటున్నారు.

## తెలుగు ఎంపీలు మరీ ఇంత దారుణమా...

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2, లోక్ సభ రాజ్యసభ ఎంపీలకు తమ నియోజకవర్గాలలో ఖర్చు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తుంది. అలా వచ్చిన నిధులను సకాలంలో ఖర్చు చేయకపోతే మురిగి పోతాయి. లోక్ సభ సభ్యులకు సొంత నియోజకవర్గంగా పార్లమెంట్ పరిధి ఉంటుంది. ఇక రాజ్యసభ సభులు అయితే నోడల్ జిల్లాను ఎంచుకుని అక్కడ నిధులను ఖర్చు పెట్టవచ్చు. వారు అవసరం అనుకుంటే ఎక్కడైనా నిధులు కేటాయించవచ్చు. మరి ఇంతలా కేంద్రం నుంచి నిధులు వస్తున్నప్పటికీ ఖర్చు విషయంలో రెండు తెలుగు రాష్ట్రాల ఎంపీలు వెనకబడి ఉన్నారని నివేదికలు తెలియచేస్తున్నాయి. ఈ విషయంలో ఉత్తరాది రాష్ట్రాల ఎంపీలు ముందు వరసలో ఉన్నారని వారు తమకు కేటాయించిన నిధులను బాగానే ఖర్చు చేశారు అని నివేదికలు చెబుతున్నాయి.ఇదిలా ఉంటే కేంద్ర గణాంక కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం చూస్తే తెలుగు రాష్ట్రాలలో ఎంపీలు తక్కువగా ఎంపీ ల్యాడ్స్ ని ఖర్చు చేశారు అని తెలుస్తోంది. అందులో కూడా తెలంగాణకు చెందిన పలువురు ఎంపీలు తమ ఎంపీ ల్యాడ్స్ నిధులను అత్యంత తక్కువగా ఖర్చు చేశారని ఈ నివేదిక చెబుతోంది. దేశవ్యాప్తంగా చూస్తే ఎంపీ ల్యాడ్స్ నిధుల వినియోగం సగటున 75 శాతం ఉండగా తెలంగాణ ఎంపీల సగటు కేవలం 23 శాతం మాత్రమే ఖర్చు చేసినట్లుగా నమోదైంది. రెండు సంవత్సరాల కాలంలో తమకు కేటాయించిన నిధులలో కేవలం పది శాతం కంటే తక్కువ ఖర్చు చేసిన ముఖ్య తెలుగు ఎంపీల జాబితా కూడా ఉంది. ఆంధ్రప్రదేశ్ పార్లమెంట్ సభ్యుల ఎంపీ ల్యాడ్స్ నిధుల ఖర్చు వినియోగ శాతం జాతీయ సగటు కంటే చాలా తక్కువగా ఉంది అని అంటున్నారు. దీని మీద పౌర సమాజ ప్రాజెక్ట్ అయిన ఎంపవర్డ్ ఇండియన్ విడుదల చేసిన 2026 నాటి తాజా గణాంకాల ప్రకారం చూస్తే , ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మొత్తం 37 మంది ఎంపీలు అంటే లోక్ సభలో లోక్‌సభ రాజ్యసభ కలిపి కేటాయించిన నిధులు వాటి వినియోగ వివరాలు చూస్తే ఖర్చు తక్కువగానే చేసినట్లుగా ఉంది. మొత్తం 554.5 కోట్లు నిధులలో వినియోగ శాతం కేవలం 22.86 శాతంగా ఉంది.ఇదిలా ఉంటే ఎంపీ ల్యాడ్స్ నిధులు ఖర్చు చేసినా పోర్టల్ అప్‌డేట్ లోపాలు ఉన్నాయని ఎంపీల ఆఫీసుల నుంచి వస్తున్న మాటగా ఉంది. పనుల్లో జాప్యానికి ప్రధాన కారణాలు అనేకం ఉన్నాయని ంటున్నారు. ఎంపీ ల్యాడ్స్ నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో పనులు పూర్తి కాకపోవడానికి బిల్లులు విడుదల కాకపోవడానికి గల కారణాలు ఉన్నయాని చెబుతున్నారు. అలాగే ఆమోదాల విషయంలో జాప్యం కూడా జరుగుతోందని అంటున్నారు.

# మాదన్నపేట్ మార్కెట్ లో భారీ అగ్నిప్రమాదం

## మార్కెట్ లో వరుస ఘటనలు

## లక్షల్లో కిరాయిలు వసూళ్లు.. కానీ జాగ్రత్తలు శూన్యం...

హైదరాబాద్ మాదన్నపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మాదన్నపేట్ మార్కెట్లో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. వెంటనే స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకొని మంటలు అర్పడానికి తీవ్ర ప్రయత్నం చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది. గతంలో కూడా రెండుసార్లు అగ్నిప్రమాదం చోటుచేసుకున్న మార్కెట్ యాజమాన్యం ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడంతో స్థానికులు, వ్యాపారస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ యజమ్యం కేవలం లక్షల్లో కిరాయిలు వసూళ్లు చేసుకుంటున్నారని ...కానీ జాగ్రత్తలు పాటించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారీ ప్రాణ నష్టం సంభవిస్తే బాధ్యత ఎవరిదని ప్రశ్నిస్తున్నారు

## నర్స్ ఊకే శిరీష హత్య కేసు నిందితుడిని కఠినంగా శిక్షించాలి: బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 02 ఏటూరు నాగారం** ఆదివాసీ ఆడబిడ్డ, నర్స్ ఊకే శిరీష దారుణ హత్యను నిరసిస్తూ, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ "ఆల్ ఇండియా ఆదివాసీ ఎంప్లాయ్ ఫెడరేషన్" మరియు గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ఏటూరునాగారంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారుఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పాల్గొని మాట్లాడుతూ శిరీషను దారుణంగా హత్య చేసిన నిందితుడిని చట్ట ప్రకారం వేగంగా విచారించి కఠినంగా శిక్షించాలిబాధిత గిరిజన కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సహాయం అందించి, పూర్తి స్థాయి న్యాయం చేయాలి. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాల నాయకులు మరియు మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

హుజురాబాద్, దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతిని పురస్కరించుకొని హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బోర్నపల్లిలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు నివాళులర్పించి, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. తదనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి లాంటి నాయకుడు భారత దేశంలోనే లేరని, పార్టీలు చూడకుండా, కులం చూడకుండా, మతం చూడకుండా ప్రతి సంక్షేమ పథకాన్ని గడప గడపకు అందించిన మహోన్నత వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. అలాంటి గొప్ప నాయకుడు మన మధ్య లేకపోవడం బాధాకరమని, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలన రామ రాజ్యాన్ని తలపించిందని తెలిపారు.వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్మెంట్ పథకం ద్వారా ఎందరో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అందుకున్నారని, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ప్రాణాపాయ స్థితిలో ఉన్నటువంటి వారు ప్రాణాలను కాపాడుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారత్‌ను అస్థిర పనిచేందుకు కుట్ర.

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2, మన దేశానికి పొరుగున ఉన్న శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్‌లో జెన్‌జీ ఉద్యమాలు రెజీమ్ చేంజ్ తీసుకొచ్చాయి. భారత్‌లో కూడా అలాంటి మార్పులు కావాలనే వాదనలు వినిపిస్తున్నాయి. శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్‌లలో ప్రభుత్వ మార్పులు, తిరుగుబాటు ఉద్యమాలతో పాలనా వ్యవస్థలు బలహీనపడ్డాయి. సామాజిక అసమతుల్యత పెరిగింది. ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు సహాయక చర్యలు, అంతర్జాతీయ సహకారం సమర్థవంతంగా నిర్వహించలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. నేపాల్‌లో ఇటీవలి వరదల సమయంలో సహాయం అందించడంలో విఫలతలు కనిపించాయి. పాలనా అనుభవం, సంస్థాగత సామర్థ్యం లోపం దీనికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. అభివృద్ధి అనేది కేవలం ప్రభుత్వ మార్పుతో రాదు.. సుస్థిర వ్యవస్థలు, బాధ్యతాయుత పాలన అవసరం అని ఈ అనుభవాలు చెబుతున్నాయి.భారత్‌లో సాపేక్షంగా స్థిరమైన ప్రభుత్వం, సంస్థాగత నిర్మాణం ఉన్నాయి. అయినప్పటికీ కొన్ని వర్గాలు పాలకుల మార్పును లక్ష్యంగా పెట్టుకున్నట్లు కనిపిస్తోంది. దేశం అస్థిరపడితే ప్రాంతీయ శక్తులు, ముఖ్యంగా చైనా లాంటి దేశాలు లాభపడతాయనే అంచనాలు కొందరిలో ఉన్నట్లు చర్చలు జరుగుతున్నాయి. కొన్ని శక్తులు విదేశీ ప్రభావాలకు లోనై దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాయనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, లెబనాన్‌లాంటి అస్థిర దేశాల నమూనాను భారత్‌పై ప్రయోగించాలనే ఆలోచనలు ప్రమాదకరమని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. సామాజిక సామరస్యాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు, అల్లర్లు సృష్టించే ప్రయత్నాలు ఇందులో భాగంగా కనిపిస్తున్నాయిఎన్నికల సమయంలో లేదా అంతర్జాతీయ సదస్సులు జరుగుతున్నప్పుడు రైతు ఉద్యమాలు, సరిహద్దు ఆందోళనలు వంటివి తీవ్రరూపం దాల్చిన ఉదాహరణలు ఉన్నాయి. ఇప్పుడు బ్రిక్స్ వంటి కార్యక్రమాలను అడ్డుకునేందుకు కొత్త ఉద్యమాలు ప్రారంభం కాబోతున్నాయనే చర్చలు ఉన్నాయి. చిన్న సంఘటనలను పెద్దవిగా చిత్రీకరించి, వాటిని దేశవ్యాప్త అశాంతికి కారణంగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నట్లు కనిపిస్తోంది. బిహార్‌లో జరిగిన ఒక ఘటనను అతిగా ప్రచారం చేసి రాజకీయ లబ్ధి పొందాలనే ప్రయత్నాలు దీనికి ఉదాహరణ. ఇలాంటి ప్రచారాలు సమాజంలో అప్రమత్తతను తగ్గించి, అవాస్తవాలను నిజాలుగా చూపే ప్రమాదం ఉంది.ఏ దేశంలోనైనా ప్రభుత్వ మార్పు ప్రజాస్వామ్య మార్గంలోనే జరగాలి. హింసాత్మక తిరుగుబాట్లు, అస్థిరత సృష్టించే ప్రయత్నాలు దీర్ఘకాలిక నష్టాలకు దారితీస్తాయి. స్థిరమైన వ్యవస్థలు, బలమైన సంస్థలు ఉన్న దేశంలో అభివృద్ధి సాధ్యం అవుతుంది. అబద్ధాల ప్రచారం, చిన్న విషయాలను పెద్దవిగా చూపే ప్రయత్నాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. సామాజిక మాధ్యమాలు, రాజకీయ ప్రచారాలు ద్వారా వచ్చే సమాచారాన్ని విమర్శనాత్మకంగా పరిశీలించాలి. దేశ స్థిరత్వం, సామాజిక సామరస్యం కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత.పొరుగు దేశాల అనుభవాలు స్థిరత్వం లేకపోవడం వల్ల వచ్చే నష్టాలను స్పష్టం చేస్తున్నాయి. భారత్‌లో ఉన్న సంస్థాగత బలాన్ని బలహీనపరిచే ప్రయత్నాలు దేశ ప్రయోజనాలకు విరుద్ధం. ప్రజలు వాస్తవాలను గుర్తించి, అస్థిరత సృష్టించే వాదనల నుంచి దూరంగా ఉండటం అవసరం.

## 2 వేలు తగ్గిన బంగారం ధరలు



ముంబై, సెప్టెంబర్ 2, (న్యూస్ పల్స్) ప్రతి రోజు బంగారం, వెండి ధరల్లో హెచ్చు తగ్గులు చోటు చేసుకుంటున్నాయి. ఇటీవల పరుగులు పెట్టిన రెండు లోహాల ధరలు.. ఇప్పుడు గణనీయంగా తగ్గుముఖం పట్టడం కొనుగోలుదారులకు భారీ ఊరటనిచ్చేలా ఉంది. అయితే తాజాగా సెప్టెంబర్ 2న బుధవారం ధరలను పరిశీలిస్తే తులం బంగారంపై భారీ స్థాయిలో దిగి వచ్చింది. మంగళవారం ఉదయం 10 గంటల సమయంలో తులం బంగారం ధర రూ.1,56,930 ఉండగా, ఇప్పుడు మాత్రం రూ.1,54,080 వద్ద కొనసాగుతోంది. అంటే ఒకే రోజు రూ.2,800పైగా తగ్గుముఖం పట్టింది. ఇక వెండి విషయానికొస్తే.. ఇది కూడా భారీగానే తగ్గుతోంది. గత వారంలో కిలో వెండి ధర రూ.2,60,000 ఉండగా, ప్రస్తుతం కిలో సిల్వర్ ధర రూ.2,49,900 వద్ద ట్రేడవుతోంది.

తెలుగు రాష్ట్రాల్లో ధరల వివరాలు

హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,54,080 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,41,240 వద్ద కొనసాగుతోంది.

విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,54,080 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,41,240 వద్ద ట్రేడవుతోంది.

ఇతర రాష్ట్రాల్లో..

ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,54,230 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,41,390 వద్ద ట్రేడవుతోంది.

ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,54,080 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,41,240 వద్ద ట్రేడవుతోంది.

బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,54,080 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,41,240 వద్ద ట్రేడవుతోంది.

కోల్‌కతాలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,54,080 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,41,240 వద్ద ట్రేడవుతోంది.

చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,54,630 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,41,740 వద్ద ట్రేడవుతోంది.

అంతర్జాతీయ పరిణామాలతో పాటు మన దేశంలోనూ పసిడి సెంటిమెంట్‌ను దెబ్బతీసే మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. అత్యవసరమైతే తప్ప అనవసరంగా గోల్డ్ కొనుగోలు చేయవద్దంటూ ప్రధాని నరేంద్ర మోదీ పౌరులకు చేసిన విజ్ఞప్తి స్వదేశీ బులియన్ మార్కెట్‌లో కొత్త చర్చకు దారితీసింది. ఈ ప్రకటన అంతర్జాతీయ మార్కెట్‌ను నేరుగా ప్రభావితం చేయకపోయినా, రాబోయే పండుగల సీజన్‌లో భారత్‌లో ఆభరణాల డిమాండ్‌పై కొంత ప్రభావం చూపే అవకాశం ఉందని బులియన్ మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు.

## వైఎస్సార్‌కు ఘన నివాళులు.. సత్తుపల్లిలో వెల్లువెత్తిన అభిమానం



**సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 02:** దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా సత్తుపల్లి పట్టణంలో వైఎస్సార్ అభిమానులు, కాంగ్రెస్ శ్రేణులు ఘన నివాళులు అర్పించారు.

సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ప్రధాన రహదారిపై ఉన్న డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

"వైఎస్సార్ అంటేనే సంక్షేమానికి చిరునామా.. పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు" అంటూ ఆయన సేవలను కాంగ్రెస్ నేతలు స్మరించుకున్నారు. రైతులు, పేదలు, విద్యార్థులు, ఆరోగ్య రంగానికి వైఎస్సార్ అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు.

వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా సత్తుపల్లిలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో పట్టణంలో వైఎస్సార్ నామస్మరణ మార్మోగింది. అభిమానులు, మహిళలు, యువత ఉత్సాహంగా పాల్గొని తమ అభిమాన నేతకు ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రిహానా బేగం కమల్ పాషా, AMC చైర్మన్ దోమ ఆనంద్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుబ్బారెడ్డి, NSUI అధ్యక్షుడు సందీప్ గౌడ్, కౌన్సిలర్లు, సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, NSUI నాయకులు, వైఎస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి ప్రత్యేక దృష్టి



**సత్తుపల్లి, ప్రజా బలం ప్రతినిధి సెప్టెంబర్ 02:** ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఆసుపత్రి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తెలిపారు.

బుధవారం సత్తుపల్లి నూతన ప్రభుత్వ ఆసుపత్రిలో హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాగమయి ఆసుపత్రిని పరిశీలించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ సురేష్ నాయక్, హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులతో కలిసి గతంలో సింగరేణి ఆధ్వర్యంలో సమకూర్చిన వైద్య పరీక్షల పరికరాలను పరిశీలించారు.



ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలను సందర్శించిన ఎమ్మెల్యే.. వైద్య సేవలు, రోగులకు అందుతున్న సౌకర్యాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు.

రోగులకు అందించే ఆహారంలో నాణ్యత, పరిమాణం పెంచాలి

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పుష్టికరమైన, నాణ్యమైన పోషకాహారం అందించాలని కాంట్రాక్టర్, సిబ్బందికి ఎమ్మెల్యే సూచించారు. ఆహార నాణ్యతలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు నిత్యం అందుబాటులో ఉంటూ రోగులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని సూచించారు. ప్రజలకు అవసరమైన అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు తెలిపారు.

సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి సమస్యలను తీసుకెళ్లి అవసరమైన నిధులు, సౌకర్యాలు సమకూర్చేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే రాగమయి హామీ ఇచ్చారు. త్వరలోనే ఆసుపత్రి మరింత అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## నిత్యావసర ధరలు తగ్గించాలి
## మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్



**సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 02:** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నిత్యావసర సరుకుల ధరలను విపరీతంగా పెంచి సామాన్య, మధ్యతరగతి ప్రజలపై ఆర్థిక భారాలు మోపుతోందని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా నాయకులు గంట శ్రీనివాసరావు, కల్లూరు డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు అమర్లపూడి శరత్ విమర్శించారు.

నిత్యావసర ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ బుధవారం సత్తుపల్లి మసీదు రోడ్డులో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన చేపట్టి, మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఇప్పటికే పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు, వైద్య ఖర్చులు, మందుల ధరలు, విద్యుత్ చార్జీలు, దుస్తుల ధరలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ పరిస్థితుల్లో నిత్యావసర వస్తువుల ధరలను మరింత పెంచడం ప్రజలపై గోరుచుట్టుపై రోకలిపోటులా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ వర్గాల ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తూ సామాన్య ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, మరోవైపు ప్రజలపై వరుసగా భారాలు మోపడం అవకాశవాద రాజకీయాలకు, ద్వంద్వ ప్రమాణాలకు నిదర్శనమని విమర్శించారు.నిత్యావసర సరుకుల ధరలను తక్షణమే తగ్గించాలని, లేకపోతే ప్రజల ఆగ్రహాన్ని కేంద్ర ప్రభుత్వం ఎదుర్కోవాల్సి వస్తుందని నాయకులు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కందిమల్ల నాగప్రసాద్, ఎస్కే ఆదం, విశ్వనాథం కృష్ణారావు, సీతా కవిత, అలివేలు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ లో కార్పొరేషన్ ఎన్నికలు

హైదరాబాద్, సెప్టెంబర్ 2,తెలంగాణలో రెండో దశ మున్సిపల్ ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. డిసెంబర్‌లో జీహెచ్ఎంసీ, వరంగల్, ఖమ్మం కార్పొరేషన్లతో పాటు ఇతర వాయిదా పడిన పురపాలక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. జీహెచ్ఎంసీని హైదరాబాద్, మల్కాజిగిరి, సైబరాబాద్‌గా పునర్వ్యవస్థీకరించడం, 'సర్' ప్రక్రియ కారణంగా ఎన్నికల ప్రక్రియ ఆలస్యమైంది. అక్టోబర్ 19 తర్వాత షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. వాతావరణ పరిస్థితులు, పరిపాలన సౌలభ్యాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకోనున్నారు.తెలంగాణలో రెండో దశ మున్సిపల్ ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. డిసెంబరు నెలలో హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్లతో పాటు ఎన్నికలు వాయిదా పడిన ఇతర పురపాలక సంస్థలకు ఎన్నికలు నిర్వహించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. దీంతో పురపాలక శాఖ అధికారులు ఎన్నికల ఏర్పాట్లపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది.రాష్ట్రంలో ఈ ఏడాది ఫిబ్రవరిలో 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు ఎన్నికలు జరిగాయి. అయితే అప్పటికి జీహెచ్ఎంసీ, వరంగల్, ఖమ్మం కార్పొరేషన్ల పదవీకాలం పూర్తికాకపోవడంతో వాటికి ఎన్నికలు నిర్వహించలేదు. కొన్ని ప్రత్యేక కారణాలతో మందమర్రి, మణుగూరు, అచ్చంపేట, నకిరేకల్, కొత్తూరు, సిద్దిపేట మున్సిపాలిటీలకు కూడా ఎన్నికలు జరగలేదు.జీహెచ్ఎంసీ పదవీకాలం ఫిబ్రవరి 10తో ముగిసిన అనంతరం ప్రభుత్వం దానిని మూడు కార్పొరేషన్లుగా పునర్వ్యవస్థీకరించింది. హైదరాబాద్‌తో పాటు శివారు ప్రాంతాలను కలుపుతూ మల్కాజిగిరి, సైబరాబాద్ కార్పొరేషన్లను ఏర్పాటు చేసింది. ఈ పునర్వ్యవస్థీకరణ కారణంగా ఎన్నికల ప్రక్రియ ఆలస్యమైనట్లు తెలుస్తోంది.ప్రస్తుతం 'సర్' ప్రక్రియ కొనసాగుతుండటంతో అధికారులు దానిపైనే ప్రధానంగా దృష్టి పెట్టారు. అక్టోబర్ 19 నాటికి ఆ ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉండటంతో, ఆ తర్వాత కొంత సమయం తీసుకుని డిసెంబరులో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. వాతావరణ పరిస్థితులు, పరిపాలనా సన్నద్ధత, ప్రజలకు ఇబ్బందులు తగ్గించే అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అయితే ఎన్నికల షెడ్యూల్‌పై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

# ఎలివేటెడ్ కారిడార్లకు బ్రేక్..

హైదరాబాద్, సెప్టెంబర్ 2,హైదరాబాద్ నగరం నుంచి ఉత్తర తెలంగాణ జిల్లాల వైపు వెళ్లే వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గించేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టులకు భూసేకరణ సమస్య అడ్డంకిగా మారింది. సర్కార్ నిర్ణయించిన గడువులోగా పనులు పూర్తి చేయాలంటే ఇప్పటికే నిర్మాణ పనులు వేగం పుంజుకోవాల్సి ఉండగా.. డిఫెన్స్, ప్రైవేటు భూములు పూర్తిస్థాయిలో హెచ్ఎండీఏకు అందకపోవడంతో పనులు ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదు.సికింద్రాబాద్ ప్యారడైజ్ జంక్షన్ నుంచి ఎన్‌హెచ్-44లోని డెయిరీఫాం వైపు 5.40 కిలోమీటర్ల మేర ఒక ఎలివేటెడ్ కారిడార్, ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్‌పేట్ వైపు 18.5 కిలోమీటర్ల మేర మరో కారిడార్‌ను నిర్మించేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. ఉత్తర తెలంగాణ వైపు వెళ్లే ప్రధాన మార్గాల్లో ట్రాఫిక్ ఒత్తిడిని తగ్గించడం, ప్రయాణ సమయాన్ని కుదించడం ఈ ప్రాజెక్టుల ప్రధాన లక్ష్యం. అయితే రెండు కారిడార్లకూ రక్షణశాఖతో పాటు ప్రైవేటు భూములు అవసరం కావడంతో భూసేకరణ, అప్పగింత ప్రక్రియ కీలకంగా మారింది. ప్యారడైజ్? ఎన్‌హెచ్-44 డెయిరీఫాం కారిడార్ మొత్తం 5.40 కిలోమీటర్లలో 3.20 కిలోమీటర్ల మేర రక్షణశాఖ భూములపై నిర్మాణం చేపట్టాల్సి ఉంది. ఇందులో సుమారు రెండు కిలోమీటర్ల మేర భూమిని రక్షణశాఖ హెచ్ఎండీఏకు అప్పగించింది. దీంతో ఆ ప్రాంతంలో పనులు క్రమంగా వేగం పుంజుకుంటున్నాయి. ఇంకా సుమారు ఒక కిలోమీటర్ పరిధిలో రక్షణ భూముల అప్పగింత పూర్తి కావాల్సి ఉంది. ఈ కారిడార్‌లో మరో 1.6 కిలోమీటర్ల పరిధిలో ప్రైవేటు భూములు అవసరం ఉంది. భూముల సమీకరణ ప్రక్రియ పూర్తయినప్పటికీ అవార్డు పాస్ చేయాల్సిన ప్రక్రియ మిగిలి ఉంది. మరోవైపు రక్షణశాఖ భూముల్లో రక్షణ గోడల నిర్మాణం చేపడుతున్నారు. దీంతో కారిడార్ పనులు దశలవారీగా ముందుకు సాగుతున్నాయి.ప్యారడైజ్ శామీర్‌పేట్ ఎలివేటెడ్ కారిడార్ విషయంలో మాత్రం పరిస్థితి వేరుగా ఉంది. మొత్తం 18.5 కిలోమీటర్ల ప్రాజెక్టులో 9.813 కిలోమీటర్ల మేర రక్షణశాఖ భూములు అవసరం. ఇందులో సుమారు 7.5 కిలోమీటర్ల భూమికి క్లియరెన్స్ లభించింది. మిగిలిన భూముల విషయంలో ప్రక్రియ కొనసాగుతోంది. ఈ కారిడార్‌లో ప్రైవేటు భూముల సేకరణ కూడా నెమ్మదిగా సాగుతోంది. మొత్తం 8.327 కిలోమీటర్ల పరిధిలో వివిధ ప్రాంతాల్లో ప్రైవేటు భూములు అవసరం ఉండగా.. ఇప్పటివరకు సుమారు రెండు కిలోమీటర్ల పరిధిలో భూసేకరణ పూర్తయింది. దీంతో ఈ మార్గంలో నిర్మాణ పనులు ఇంకా ప్రాథమిక దశను దాటలేదు.

భూములు పూర్తిస్థాయిలో అందకపోవడమే ప్రధాన కారణమని అధికారులు చెబుతున్నారు.రెండు ఎలివేటెడ్ కారిడార్లకు కలిపి మొత్తం 165.587 ఎకరాల రక్షణశాఖ భూములు అవసరమవుతున్నాయి. ఇందులో ఇప్పటివరకు 91.790 ఎకరాలు హెచ్ఎండీఏకు అప్పగించారు. ఇంకా 73.797 ఎకరాల భూమి అప్పగించాల్సి ఉంది. కీలకమైన భూసేకరణ ప్రక్రియ పూర్తికాకపోవడం వల్ల ప్రాజెక్టుల నిర్మాణ వేగంపై ప్రభావం పడుతోంది

# బడా వినాయకుల్లకు భారీ ధరలు

హైదరాబాద్, సెప్టెంబర్ 2, వినాయక చవితి పండగ సమీపిస్తుండటంతో భాగ్యనగరంలో గణేష్ ఉత్సవాల సందడి అప్పుడే మొదలైంది. హైదరాబాద్ నగరంలతో పాటు శివారు ప్రాంతాల్లో విగ్రహాల తయారీ పనులు తుదిమెరుగులకు చేరుకున్నాయి. అయితే ఈ ఏడాది గణనాథుని విగ్రహాల ధరలు భారీగా పెరగనుండటంతో భక్తులు, ఉత్సవ కమిటీ నిర్వాహకులకు ధరల భారం తప్పేలా లేదు. గతేడాదితో పోలిస్తే ఈసారి విగ్రహాల రేట్లు దాదాపు 25 శాతం వరకు పెరిగినట్లు తయారీదారులు స్పష్టం చేస్తున్నారు.ప్లాస్టర్ ఆఫ్ పారిస్ , కొబ్బరిపీచు, రంగులు, అలంకరణ సామాగ్రి ధరలు విపరీతంగా పెరగడమే కాకుండా రవాణా ఛార్జీలు కూడా భారంగా మారాయని తయారీదారులు వెల్లడించారు. గతేడాది 20 అడుగుల విగ్రహం ధర రూ.85 వేలు ఉండగా, ఈసారి అది రూ.లక్ష దాటింది. అలాగే సాధారణంగా ఎక్కువ మంది కొనుగోలు చేసే 12 నుండి 16 అడుగుల విగ్రహాల ధరలు గతంలో రూ.50-60 వేలు ఉండగా, ప్రస్తుతం రూ.70 నుండి 80 వేల వరకు పలుకుతున్నాయి.వార్తల సబ్‌స్క్రిప్షన్ పొందండినగరంలో వినాయక విగ్రహాల తయారీ అనగానే మొదట గుర్తుకొచ్చే ధూల్‌పేట్‌తో పాటు నాగోలు, ఎల్బీనగర్, ఉప్పల్, కూకట్‌పల్లి, మియాపూర్, ఘట్‌కేసర్ వంటి ప్రాంతాల్లోనూ విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. ధూల్‌పేట్ విగ్రహాలకు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిశా వంటి ఇతర రాష్ట్రాల్లో కూడా విశేషమైన డిమాండ్ ఉంది. ఇటీవల ఇతర రాష్ట్రాల నుంచి కూడా విగ్రహాలను దిగుమతి చేసుకుని విక్రయిస్తుండటంతో మార్కెట్‌లో పోటీ బాగా పెరిగింది.భక్తుల మదిని దోచేలా వివిధ భంగిమలు, చక్కటి వర్ణాలతో విగ్రహాలను కళాకారులు సిద్ధం చేశారు. విగ్రహాల బరువు తగ్గించడానికి, మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు ఫైబర్ పదార్థాలను వినియోగిస్తున్నారు. డిజైన్లు, ఫైబర్ హంగులు, అలంకరణల ప్రాతిపదికన 20 నుండి 30 అడుగుల భారీ విగ్రహాల ధరలు రూ.లక్ష నుండి రూ.1.50 లక్షల వరకు పలుకుతున్నాయని ధూల్‌పేట్ నిపుణులు తెలిపారు.

# ఆయిల్ పామ్ కు డబుల్ బొనంజా

ఖమ్మం, సెప్టెంబర్ 2, ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతుల పంట పండింది. ఆయిల్ పామ్ గెలల ధరలు మరోసారి రికార్డు స్థాయికి చేరాయి. టన్ను గెలల ధర రూ.24,025కు పెరిగింది. దేశంలో ఆయిల్ పామ్ సాగు చరిత్రలో ఇప్పటివరకు నమోదైన అత్యధిక ధర ఇదేనని అధికారులు తెలిపారు. దీంతో ఆయిల్ పామ్ రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. జూలై నెలలో టన్ను గెలలకు రూ.23,783 ధర అమలులో ఉండగా.. ఆగస్టు చివరి నాటికి మరో రూ.242 పెరిగి రూ.24,025కు చేరింది. పెరిగిన ధరను ఆగస్టు నెలకు వర్తింపజేయనున్నట్లు టీజీ ఆయిల్‌ఫెడ్ జీఎం సుధాకర్ రెడ్డి వెల్లడించారు. అంతర్జాతీయ మార్కెట్లలో పామాయిల్ ధరల కదలికలు, ఉత్పత్తి పరిస్థితులు తదితర అంశాల ప్రభావంతో గెలల ధరల్లో మార్పులు చోటుచేసుకుంటుంటాయని నిపుణులు చెబుతున్నారు.ఇక గెలల ధర పెరగడమే కాకుండా రైతులకు చెల్లింపుల విషయంలోనూ ఆయిల్‌ఫెడ్ కీలక మైలురాయిని చేరింది. ఆగస్టు నెలలో గతంలో ఎన్నడూ లేనంతగా సుమారు రూ.175 కోట్లను ఆయిల్ పామ్ రైతులకు చెల్లించినట్లు అధికారులు తెలిపారు. ఒకే నెలలో ఇంత భారీ మొత్తాన్ని రైతులకు చెల్లించడం సంస్థ చరిత్రలో ప్రత్యేకంగా నిలిచిందన్నారు. ఆయిల్ పామ్ పంటకు సాధారణ పంటలతో పోలిస్తే దీర్ఘకాలిక పెట్టుబడి, నిర్వహణ అవసరమైనప్పటికీ.. గెలల ధరలు మెరుగ్గా ఉంటే రైతులకు స్థిరమైన ఆదాయం లభించే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం రికార్డు ధర నమోదవడం వల్ల సాగు విస్తీర్ణం పెంచుకోవాలనుకునే రైతుల్లోనూ ఆసక్తి పెరిగే అవకాశం ఉందని వ్యవసాయ రంగ నిపుణులు భావిస్తున్నారు.తెలంగాణలో ఆయిల్ పామ్ సాగును విస్తరించేందుకు ప్రభుత్వం ప్రోత్సాహక చర్యలు చేపడుతోంది. నీటి వసతి, నాట్లకు సంబంధించిన సహాయం, డ్రిప్ వంటి మౌలిక సదుపాయాలతో పాటు మార్కెటింగ్, ప్రాసెసింగ్ వ్యవస్థలను అభివృద్ధి చేయడం ద్వారా రైతులకు మెరుగైన ఆదాయం అందేలా చర్యలు తీసుకుంటున్నారు. పామాయిల్ దిగుమతులపై దేశం ఆధారపడటాన్ని తగ్గించడం, దేశీయంగా ఉత్పత్తిని పెంచడం కూడా ఆయిల్ పామ్ సాగు విస్తరణ వెనుక ఉన్న ప్రధాన లక్ష్యాల్లో ఒకటిగా అధికారులు చెబుతున్నారు.ఆయిల్ పామ్ గెలలకు రికార్డు ధర లభించడం తమకు ఎంతో ఊరటనిస్తోందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సాగు ఖర్చులు, కూలీల వ్యయం, ఎరువులు, నీటి నిర్వహణ వంటి వ్యయాలు పెరుగుతున్న సమయంలో గెలలకు లభిస్తున్న మెరుగైన ధర ఆదాయాన్ని పెంచుతుందని చెబుతున్నారు. ధరలు ఇదే స్థాయిలో కొనసాగితే ఆయిల్ పామ్ సాగు మరింత ఆకర్షణీయంగా మారే అవకాశం ఉందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# అధికారులు..మేమే లోకల్...

హైదరాబాద్, సెప్టెంబర్ 2, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం నిర్వహించిన లక్కీ డ్రా కార్యక్రమం సందర్భంగా అధికారులు ప్రోటోకాల్ పాటించకపోవడంపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అలిగి వెళ్లిపోయిన సంగతి తెలిసిందే. ముఖ్య అతిథి అయిన దానం రాకుండానే అధికారులు లక్కీ డ్రా నిర్వహించడంతో అధికారులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ క్రమంలోనే ఆ వ్యవహారంపై మీడియా సమావేశం ఏర్పాటు చేసిన దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పాత బస్తీ ఎమ్మెల్యేల లాగా అధికారులపై దాడి చేస్తేనే వారు మాట వింటారు అంటే అలా చేయడానికి రెడీ అని ఆయన షాకింగ్ కామెంట్స్ చేశారు.అంతేకాదు, ప్రభుత్వ అధికారులను కొట్టడం తనకు కొత్తేమీ కాదని, అది తనకు అలవాటేనని ఆయన చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. గతంలో ఒక ప్రభుత్వ అధికారిని కొట్టి జైలుకు కూడా పోయానని మీడియా ముందే ఆయన వ్యాఖ్యానించడం విశేషం. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తోందని, లబ్ధిదారుల జాబితాలో తన నియోజకవర్గం వారు కాకుండా బయటివారు ఉన్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇక, హౌసింగ్ బోర్డు ఎండీ గౌతమ్ తీరుతో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని ఆయన అన్నారు. ఆయన వ్యవహారంపై సీఎం రేవంత్‌రెడ్డికి ఫిర్యాదు చేస్తానని, అసెంబ్లీలో కూడా ఈ వ్యవహారం గురించి ప్రస్తావిస్తానని చెప్పారు. రాజకీయ పార్టీలకు సంబంధం లేకుండా అధికారులు ప్రొటోకాల్ పాటించాలని అన్నారు.అధికారులు వస్తుంటారు పోతుంటారు?దానం నాగేందర్ లోకల్ అంటూ ఇడియట్ లో రవితేజ మాదిరి డైలాగ్ చెప్పారు దానం. ప్రభుత్వంపై అసంతృప్తి లేదని, తన వ్యాఖ్యలను వక్రీకరించొద్దని స్పష్టం చేశారు. ఎక్కడో కుట్ర జరుగుతోందని, అధికారుల ప్రవర్తన బాగోలేదని, దాని వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని అన్నారు.

కాక రేపుతున్న సీపీఐ కామెంట్స్

'తెలంగాణ క్యాబినెట్ లో మంత్రులకు పూర్తి స్థాయి స్వేచ్ఛ లేదు. దీంతో పనులు జరగడం లేదు. మంత్రులకు వారి శాఖలపై పూర్తి స్థాయి అధికారం, హక్కులతో పనిచేసే కల్పించాలి. వారికి స్వేచ్ఛ ఇవ్వకుంటే కొత్త సమస్యలు తెర మీదకు వస్తాయి. వారికి డబ్బులు విడుదల చేసే హక్కు లేదు. దానికి వారు ఆర్థిక శాఖ చుట్టూ తిరుగుతున్నారు. నా నియోజకవర్గానికి నీటిపారుదల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలు పనులను ఆమోదించినా ఆర్థిక శాఖ నిధులు విడుదల చేయడం లేదు' అని కొత్తగూడెం సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. రెండున్నరేళ్లుగా ఇదే సాగుతుందని, ఒక్క పని కూడా ముందుకు వెళ్లడం లేదని, నేను కాంగ్రెస్ మిత్రపక్షం సీపీఐ ఎమ్మెల్యేను కాబట్టి నేను ప్రభుత్వాన్ని బలంగా విమర్శించలేను. అలాగని మౌనంగాను ఉండలేను. మంత్రులు నా సౌమ్యతను తీసుకుని వ్యవహరిస్తున్నారు అని కూనంనేని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రులు పనులు వారి శాఖలకు సంబంధించిన పనులను ఆమోదించినా వాటికి ఆర్థికశాఖ నిధులు మంజూరు చేయక పోవడం మూలంగా పనులు ఆగిపోతున్నాయని ఆయన అంటున్నారు. 2023 శాసనసభ ఎన్నికల్లో సీపీఐ కాంగ్రెస్ పార్టీతో పొత్తు పెట్టుకుని ఎన్నికలకు వెళ్లింది. ఈ ఎన్నికల్లో కూనంనేని సాంబశివరావు కొత్తగూడెం నియోజకవర్గం నుండి పోటీ చేసి ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి జలగం వెంకట్రావు మీద 26 వేల పైచిలుకు ఓట్ల మెజారిటీతో విజయం సాధించాడు. ఇక్కడ బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు 37,555 ఓట్లు సాధించి మూడో స్థానానికి పరిమితం అయ్యాడు. కాంగ్రెస్ పార్టీతో పొత్తు మూలంగా మిత్రపక్షంగా ఉన్నప్పటికీ అభివృద్ధి నిధులు, రహదారులు, సింగరేణి ఉద్యోగాలు, భూ సమస్యలు, ఉద్యోగుల డీఏ, ఆర్టీసి వంటి అంశాలలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉన్నారు. ప్రభుత్వానికి బయట నుండి మద్దతు ఇస్తూనే వివిధ సమస్యలపై పార్టీ పరంగా గళం ఎత్తుతూనే ఉన్నారు. కాంగ్రెస్ పార్టీలోని వామపక్ష వాదులతో కలిసి పనిచేశారు. 1952లో దేశంలో సీపీఐ సాధారణ ఎన్నికల్లో రెండో అతిపెద్ద పార్టీగా నిలిచింది. 1964లో కమ్యూనిస్టులు సీపీఐ - సీపీఎంలుగా విడిపోయిన తర్వాత కాంగ్రెస్ పో కలిసి నడిచేందుకు సీపీఐ మొగ్గుచూపింది. 1980, 1985, 1994 ఎన్నికల్లో సీపీఐ టీడీపీతో పొత్తు పెట్టుకుంది. 2004లో సీపీఐ, సీపీఎంలు కాంగ్రెస్ పార్టీతో పొత్తుపెట్టుకుని 15 స్థానాల్లో గెలిచాయి. తెలంగాణ - ఆంధ్ర విడిపోయిన తర్వాత వామపక్షాలు రెండు రాష్ట్రాల్లో బలహీనపడ్డాయి. 2023 ఎన్నికల్లో రెండు తెలుగు రాష్ట్రాలలో కొత్తగూడెం నుండి కూనంనేని ఒక్కరే సీపీఐ నుండి గెలవడం గమనార్హం.



# బీజేపీ పని షురూ...

హైదరాబాద్, సెప్టెంబర్ 2, తెలంగాణాకు చెందిన జి కిషన్ రెడ్డి సీనియర్ నాయకుడు. ఆయన విద్యార్థి రాజకీయాల నుంచి బీజేపీలో పనిచేశారు. ఏబీవీపీ నుంచి యువ మోర్చా దాకా అక్కడ నుంచి బీజేపీలో అంచెలంచెలుగా ఎదుగుతూ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉమ్మడి ఏపీలో పనిచేశారు. ఆయన ఎమ్మెల్యేగా అంబర్ పేట నుంచి మూడు సార్లు గెలిచారు. శాసన సభా పక్ష నాయకుడిగా కూడా వ్యవహరించారు. ఇక గత రెండు పర్యాయాలుగా ఆయన ఎంపీగా గెలిచారు. సికింద్రాబాద్ నుంచి ఆయన ప్రాతినిధ్యం వహిస్తూ కేంద్రంలో మంత్రిగా ఏడేళ్ళుగా కొనసాగుతున్నారు. తెలంగాణా బీజేపీకి కూడా ఆయన 2023 ఎన్నికలకు ముందు మరోసారి వ్యవహరించారు. ఇంతటి సుదీర్ఘమైన రాజకీయ చరిత్ర ఉన్న కిషన్ రెడ్డిని బీజేపీ పార్టీ వ్యవహారాలకు పూర్తిగా వాడుకుంటుంది అన్న ప్రచారం సాగుతోంది. బీజేపీ కీలక మార్పులు చేయబోతోంది అని అంటున్నారు. తెలంగాణలో ఈసారి ఎలాగైనా అధికారం అందుకోవాలని బీజేపీ చూస్తోంది. ఈ నేపథ్యంలో త్వరలో చేపట్టబోయే కేంద్ర మంత్రి వర్గ విస్తరణలో బీజేపీ ప్రాతినిధ్యం ఈ రాష్ట్రంలో రెట్టింపు చేయాలని ఆలోచిస్తోంది. ప్రస్తుతం రెండుగా ఉన్న కేంద్ర మంత్రి పదవులను నాలుగు చేయాలని బీజేపీ ఆలోచిస్తో అని అంటున్నారు. అంతే కాదు మహిళ బీసీ కోటాను కూడా అనుసరించి మరిద్దరికి కేంద్ర మంత్రి పదవులు ఇస్తారని అంటున్నారు. మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణకు కేంద్ర మంత్రిగా చాన్స్ ఖాయమని అంటున్నారు. అలాగే మల్కాజ్ గిరీ ఎంపీ ఈటెల రాజేందర్ కి కేంద్ర మంత్రి పదవి తథ్యమని అంటున్నారు. వీరిద్దరితో పాటు కొందరి సేవలను పార్టీ కోసం వినియోగించుకోవాలని చూస్తోంది అని అంటున్నారు. ఇక కేంద్ర మంత్రిగా సీనియర్ నేతగా ఉన్న కిషన్ రెడ్డిని బీజేపీ పార్లమెంటరీ బోర్డులోకి తీసుకుంటారు అని అంటున్నారు. తెలంగాణా నుంచి దక్షిణాది నుంచి బీజేపీ ఫోకస్ పెంచేందుకు ఇది ఉపయోగపడుతుందని అంటున్నారు. బీజేపీకి పార్లమెంటరీ బోర్డు చాలా కీలకం అని చెబుతున్నారు. ఎవరికి ఎక్కడ టికెట్ ఇవ్వాలన్నా ఈ అత్యున్నత విధాయక మండలి నిర్ణయిస్తుంది. ప్రధాని సహా కీలక నేతలు అంతా ఉండే ఈ బోర్డులోకి కిషన్ రెడ్డిని తీసుకుంటారు అని అంటున్నారు. దాని ద్వారా రానున్న కాలంలో తెలంగాణా రాజకీయాన్ని మరింత క్లోజ్ గా మోనిటరింగ్ చేస్తారు అని అంటున్నారు. 2028లో జరిగే ఎన్నికల్లో ఎవరికి టికెట్ ఇవ్వాలి అన్నది కూడా ఇంకా బాగా అధ్యయనం చేసేందుకు ఇది దోహదపడుతుందని అంటున్నారు. అలాగే సమర్థులకు పనిమంతులకు టికెట్ ఇవ్వడం ద్వారా వచ్చే ఎన్నికల్లో గెలిచి తీరాలని బీజేపీ వ్యూహ రచన చేస్తోంది. అంతే కాదు బీజేపీలో ప్రముఖ నేతలలో ఒకరికి గవర్నర్ చాన్స్ కూడా ఇస్తారని అంటున్నారు. దాని వల్ల ఈ ప్రాంతం మీద బీజేపీ మరింతగా శ్రద్ధ చూపిస్తోంది అన్న సందేశం ఇవ్వాలని అనుకుంటోంది. ఇక రానున్న కాలంలో రాజ్యసభ సీటు వంటి పదవులు కూడా తెలంగాణాకు దక్కవచ్చు అని అంటున్నారు. మొత్తం మీద జాతీయ కార్యవర్గంలో చోటు లేదని భావించే చోట తెలంగాణా నుంచి కిషన్ రెడ్డిని పార్లమెంటరీ బోర్డులోకి తీసుకుంటారు అన్న ప్రచారం సాగుతోంది.

# మంత్రులు వీరేనా...

హైదరాబాద్, సెప్టెంబర్ 2, తెలంగాణ మంత్రివర్గంలో మార్పులు, విస్తరణపై కాంగ్రెస్‌లో ఉత్కంఠ నెలకొంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహా పలువురు కీలక నేతలు దిల్లీలో అధిష్ఠానంతో చర్చలు జరుపుతున్నారు. కొండా సురేఖపై క్రమశిక్షణ చర్యలు, ఆమె స్థానం కొత్తవారికి అవకాశం, ఖాళీగా ఉన్న రెండు మంత్రి పదవుల భర్తీపై ప్రధానంగా చర్చ జరుగుతున్నట్లు సమాచారం. లంబాడా, ఇతర బీసీ వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించే అంశం కూడా పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. శాసనసభ సమావేశాల అనంతరం మంత్రివర్గ విస్తరణపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.తెలంగాణ కాంగ్రెస్‌లో మంత్రివర్గ మార్పులు, విస్తరణపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహా పార్టీకి చెందిన పలువురు కీలక నేతలు ఢిల్లీ బాట పట్టడంతో ఈ వ్యవహారం మరోసారి చర్చనీయాంశమైంది. సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుతో పాటు మంత్రి కొండా సురేఖ కూడా ఢిల్లీలో ఉన్నారు. ఇటీవల చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పార్టీ కేంద్ర నాయకత్వంతో సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం. ముఖ్యంగా కొండా సురేఖ వ్యవహారం, ఒకరిద్దరు మంత్రుల పనితీరు, వ్యవహారశైలితో పాటు మంత్రివర్గంలో కొత్తగా ఎవరికి అవకాశం కల్పించాలనే అంశాలు చర్చకు వచ్చినట్లు కాంగ్రెస్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. భట్టి విక్రమార్క, మహేశ్‌కుమార్ గౌడ్‌లతోనూ పార్టీ అధిష్ఠానం చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం సాయంత్రమే కేసీతో సమావేశమై ఇటీవల పరిణామాల గురించి చర్చించారు. ఈ నేపథ్యంలో సురేఖ, చిన్నారెడ్డిలపై సీరియస్ యాక్షన్ తప్పదనే అభిప్రాయం పార్టీ వర్గాల నుంచి వ్యక్తమవుతోంది. క్రమశిక్షణ కమిటీ సిఫార్సు మేరకు వారిద్దరిపైన చర్యలకు మాత్రమే పరిమితమవుతారా...

# కాలువ నీరందక ఎండుతున్న వరి పొలాలు

## జింజేరు టైలెండ్ రైతుల ఆవేదన.. క్రాప్ హాలిడే ప్రకటించాలని డిమాండ్

పెడన: మండలంలోని జింజేరు గ్రామంలో కాలువ నీరు అందక వరి పొలాలు ఎండిపోతుండటంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామం కాలువ చివరి ఆయకట్టు (టైలెండ్) కావడంతో ఎగువ ప్రాంతాల రైతులు మోటార్లు, ఇంజిన్లతో నీటిని తోడుకోవడంతో దిగువకు చుక్కనీరు కూడా రావడం లేదని వాపోతున్నారు.

వరి సాగుకు ఇప్పటికే ఎకరానికి సుమారు రూ.20 వేల వరకు ఖర్చు చేశామని, పంట ఎండిపోతే తీవ్రంగా నష్టపోతామని రైతులు తెలిపారు. తమ ప్రాంత భూములు ఆరుతడి పంటలకు అనుకూలంగా ఉండవని, వరి సాగుకే అనుకూలమని పేర్కొన్నారు. కాలువలను జింజేరు వరకు తీసుకువచ్చి సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

సాగు పనులు లేక రైతు కూలీలకు ఉపాధి కరువైందని, ఉపాధి హామీ పనులు కూడా సక్రమంగా లేక కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాలువ నీరు అందించని పక్షంలో క్రాప్ హాలిడే ప్రకటించి ఎకరానికి రూ.50 వేల పరిహారం అందించి రైతులను ఆదుకోవాలని కోరారు.

ఈ సమస్యను పెడన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లి తక్షణ చర్యలు చేపట్టాలని రైతులు విజ్ఞప్తి చేశారు. లేకపోతే చేసిన అప్పులు తీర్చలేక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

## టీటీడీ డిప్యూటీ ఈఓ లోకనాథం ఇంట్లో ఏసీబీ దాడులు





తిరుపతి టీటీడీ డిప్యూటీ ఈఓ లోకనాథం నివాసంలో ఏసీబీ దాడులు నిర్వహించింది. తిరుపతిలోని పెద్దకాపు లేఔట్ లోని ఇంట్లో సోదాలు జరిగాయి. కోట్ల ఆస్తులు ఉన్నట్లు ఏసీబీ గుర్తించింది. ఏసీబీ దాడుల సమయంలో ఇంట్లోనే టీటీడీ డిప్యూటీ ఈఓ లోకనాథం వున్నారు. తిరుమల లోకనాథం కార్యాలయంలోనూ ఏసీబీ సోదాలు జరిగాయి. తిరుపతి ఏసీబీ డి.ఎస్.పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మూడు ఇండ్లలో సోదాలు కొసాగాయి.

## బైక్ పై వెళ్తుండగా గుండెపోటు తో నడిరోడ్డుపై కుప్పకూలిన అజ్ఞాత వ్యక్తి

గుంటూరు రాజుపాలెం మండలం వీరమ్మ కాలనీ సమీపంలోని హైవేపై విషాదం చోటుచేసుకుంది. కొండమోడు నుంచి నకరికల్లు వైపు బైక్పై వెళ్తున్న వ్యక్తికి మార్గమధ్యంలో అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఘటనపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

## ఎర్రదొడ్డికి 1,526 పట్టాదార్ పాస్‌బుక్‌లు మంజూరు

### లబ్ధిదారులకు పాస్‌బుక్‌లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

కోడుమూరు, సెప్టెంబర్ 2 ఎర్రదొడ్డి గ్రామ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. గ్రామానికి దాదాపు 1,526 పట్టాదార్ పాస్‌బుక్‌లు మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో బుధవారం ఎర్రదొడ్డి గ్రామంలో ప్రత్యేకంగా గ్రామసభను ఏర్పాటు చేశారు.గ్రామసభ కార్యక్రమానికి కోడుమూరు శాసనసభ్యులు శ్రీ బొగ్గుల దస్తగిరి ముఖ్య అతిథిగా హాజరై, అర్హులైన లబ్ధిదారులకు పట్టాదార్ పాస్‌బుక్‌లను పంపిణీ చేశారు. పాస్‌బుక్‌లు అందుకున్న రైతులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పట్టాదార్ పాస్‌బుక్‌లు రైతులకు ఎంతో కీలకమైనవని, భూమికి సంబంధించిన హక్కులు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందేందుకు ఇవి



ఉపయోగపడతాయని తెలిపారు. అర్హులైన ప్రతి రైతుకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.గ్రామసభలో రైతులు, గ్రామస్థులు పాల్గొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. భూ సంబంధిత సమస్యలు, పాస్‌బుక్‌లకు సంబంధించిన అంశాలను పరిష్కరించేందుకు అధికారులు అందుబాటులో ఉండాలని గ్రామస్థులు కోరారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, రైతులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏటూరునాగారం మరియు కన్నాయిగూడెం మండలాలలో మంత్రి సీతక్క పర్యటన



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 02 ఏటూరు నాగారం గురువారం రోజున...

ఉదయం 09:30 గంటలకు ఐ టి డి ఏ నందు కుట్టు మిషన్ల ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను మంత్రి సీతక్క ప్రారంభించనున్నారు..

ఉదయం 10:00 గంటలకు వై-జంక్షన్ దగ్గర నుండి రామాలయం వరకు బైక్ లతో భారీ ర్యాలీ నిర్వహించనున్నారు..

ఉదయం 11:00 గంటలకు ఎస్ ఎల్ ఎన్ ఫంక్షన్ హాల్ నందు కార్యకర్తలతో సమావేశం నిర్వహించనున్నారు అనంతరం కార్యకర్తలతో లంచ్ చేయనున్న మంత్రి సీతక్క

## బద్వేల్ లో భారీ జూదం, మద్యం దందా గుట్టురట్టు - 9 మంది అరెస్ట్

బద్వేల్ టౌన్ పరిధిలోని రామాంజనేయ నగర్, తెలుగు గంగ బాటరీ రోడ్డులోని ఇంటి నెంబర్ 8-1-406 నందు హైటెక్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి మోసపూరితంగా మంగతాయ ఆడుతూ, అక్రమంగా మద్యాన్ని నిల్వ ఉంచి విక్రయిస్తున్న 9 మంది సభ్యుల ముఠాను బద్వేల్ అర్బన్ పోలీసులు అరెస్ట్ చేశారు.01.09.2026వ తేదీ సాయంత్రం 04.00 గంటలకు వచ్చిన సమాచారం మేరకు బద్వేల్ అర్బన్ సబ్ ఇన్స్పెక్టర్ జయరాములు, ఎస్సై రంగారావు తమ సిబ్బందితో కలిసి సదరు ఇంటిపై దాడి చేశారు.

# అందమైన చిరునవ్వుకు దంతాల ఆరోగ్యమే ప్రధానం..డా అడ్డాల




స్థానిక కాకినాడ లో ఉన్న పైండా సత్తిరాజు మున్సిపల్ కార్పొరేషన్ బాలికల ఉన్నత పాఠశాల,సాలిపేట లో ఆయుష్మాన్ భారత్ ఆధ్వర్యంలో చేపట్టిన పాఠశాల ఆరోగ్య కార్యక్రమంలో కాకినాడ జిల్లా లోని ఉపాధ్యాయులకు,ప్రముఖ దంత వైద్యులు డా అడ్డాల సత్యనారాయణ దంత ఆరోగ్య సంరక్షణ పట్ల అవగాహన కల్పించారు. “దంతాలను ఆరోగ్యంగా, బలంగా ఉంచుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను పి పి టి ద్వారా వివరించారు,ఈ సందర్భంగా డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ”ఉదయం నిద్రలేచిన తర్వాత మరియు రాత్రి పడుకునే ముందు తప్పనిసరిగా బ్రష్ చేసుకోవాలని ,?మృదువైన బ్రష్‌ను ఉపయోగించి, దంతాలపై వృత్తాకారంలో కనీసం 2 నిమిషాల పాటు బ్రష్ చేయాలని,పళ్ల మధ్య ఇరుక్కుపోయిన ఆహార పదార్థాలను తొలగించడానికి రోజుకు ఒకసారి డెంటల్ ఫ్లాస్ వాడటం మంచిదని, మనం తీసుకునే ఆహారంలో ఫాస్ట్ ఫుడ్స్, ?చక్కెర పదార్థాలు, కూల్ డ్రింక్స్, చాక్లెట్లు దంతాలపై ఎనామిల్‌ను దెబ్బతీస్తాయని ఇవి తిన్న వెంటనే నోటిని శుభ్రంగా పుక్కలించాలని, ?నీరు తాగడం వల్ల నోట్లో లాలాజలం ఉత్పత్తి పెరిగి, దంతాలు పుచ్చిపోకుండా కాపాడుతుందని, ప్రతి 6 నెలలకొకసారి దంత వైద్యుడిని సంప్రదించి చెకప్ చేయించుకోవడం శ్రేయస్కరమని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు డా అడ్డాల ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో 300 మంది ఉపాధ్యాయులు,డిప్యూటీ డిఇఓ శ్రీ కె.వి. సత్యనారాయణ ,కాజులూరు ఎమ్ ఇ ఓ దేవిడ్ ,కాకినాడ అర్బన్ ఎమ్ ఇ ఓ రవి ,జిల్లా సైన్స్ ఆఫీసర్ కేసరి శ్రీనివాసరావు,మరియు జిల్లా రిసోర్స్ పర్సన్స్ హాజరయ్యారు.

# ఫతేనగర్ రైల్వే స్టేషన్ పరిశీలించిన ఎంపీ ఈటల



కూకట్‌పల్లి పరిధిలోని ఫతేనగర్ రైల్వే స్టేషన్‌ను మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో నూతనంగా నిర్మించిన మెట్లను పరిశీలించిన ఆయన, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కొద్దికాలం క్రితం ఇక్కడ ఉన్న రైల్వే స్టేషన్ మెట్లు కూలిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. స్పందించిన ఎంపీ ఈటల రాజేందర్ తన చొరవతో హుటాహుటిన నూతన మెట్ల నిర్మాణాన్ని పూర్తి చేయించారు. ఈ నేపథ్యంలో స్థానికులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రధాన సమస్యలు మరియు స్థానికుల విజ్ఞప్తులు:

రైల్వే ట్రాక్ దాటేందుకు ఫతేనగర్ బ్రిడ్జిపైకి ఎక్కి దిగడం మహిళలు, వృద్ధులకు తీవ్ర ఇబ్బందిగా మారుతోందని, ఇక్కడ వెంటనే ఎలివేటర్ ఏర్పాటు చేయాలని కోరారు.??తాగునీటిలో డ్రైనేజీ నీరు కలుస్తోందని, మురికి నీరు వస్తుండటంతో ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఫతేనగర్‌కు సమీపంలోని లాల్ బహదూర్ శాస్త్రి నగర్‌లో సుమారు 10 వేల పేద కుటుంబాలు నివసిస్తున్నాయి. ఇక్కడ వేలాది మంది పిల్లలు ఉన్నప్పటికీ పదవ తరగతి వరకు సరైన పాఠశాల సౌకర్యం లేదని, దీంతో విద్యార్థులు ప్రాణాలకు తెగించి రైల్వే ట్రాక్ దాటి సనత్‌నగర్‌కు వెళ్లాల్సి వస్తోందని వాపోయారు. పిల్లల చదువుల నిమిత్తం ఈ ప్రాంతంలో 10వ తరగతి వరకు ఒక ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేయాలని కోరారు.

సమస్యల పరిశీలన

అనంతరం ఎంపీ ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరంలో ప్రతిరోజూ వేలాది మంది రైల్వే పట్టాలు దాటుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైళ్ల వేగం, ఫ్రీక్వెన్సీ పెరగడంతో పట్టాలు దాటే సమయంలో తరచూ ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు. పెద్ద నగరాల్లో ప్రజల రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకుని సాధ్యమైనన్ని ఎక్కువ చిన్న అండర్‌పాస్‌లు, అండర్ బ్రిడ్జిలు ఏర్పాటు చేయాలని ఇప్పటికే రైల్వే మంత్రితో మాట్లాడినట్లు తెలిపారు.ఫతేనగర్ బ్రిడ్జిని పరిశీలించిన ఆయన, ప్రతిరోజూ సుమారు వెయ్యి మంది ఇక్కడ రైల్వే పట్టాలు క్రాస్ చేస్తున్నారని చెప్పారు. కూలిపోయిన పాత మెట్ల స్థానంలో కొత్తవి నిర్మించామని, త్వరలోనే ఫతేనగర్ బ్రిడ్జి పక్కనే ఆర్‌ఓబీ (ఖీ ః) నిర్మాణం చేపట్టనున్నట్లు ప్రకటించారు.

# ఉద్యోగాల వేటకు ఉపాధి పోర్టల్ వేదిక

### ఉద్యోగాల కోసం ఉపాధి పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి

### నిరుద్యోగ యువతకు జిల్లా ఉపాధి అధికారి రాధిక పిలుపు

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం, సెప్టెంబర్ 2: జిల్లాలోని నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి రాధిక సూచించారు. ఉద్యోగ అవకాశాల కోసం తెలంగాణ ఉపాధి పోర్టల్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతమని, జిల్లాలో అనేక పరిశ్రమలు, ఐటీ, లాజిస్టిక్స్ తదితర రంగాల్లో ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వివిధ పరిశ్రమలు, సంస్థల్లో లభించే ఉద్యోగ ఖాళీలకు అనుగుణంగా అర్హత కలిగిన నిరుద్యోగ యువతకు సమాచారం అందించేందుకు జిల్లా ఉపాధి కార్యాలయం చర్యలు తీసుకుంటోందన్నారు.

ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించే ఉద్యోగ మేళాలు, వివిధ కార్యక్రమాల ద్వారా ప్రైవేటు సంస్థల్లోని ఉద్యోగ ఖాళీలకు సంబంధించిన సమాచారాన్ని యువతకు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ ద్వారా విదేశాల్లోని ఉద్యోగ అవకాశాలకు సంబంధించిన సమాచారం, నియామక అవకాశాలు కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు.

జిల్లాలోని యువత ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకునేందుకు తప్పనిసరిగా తెలంగాణ ఉపాధి పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి రాధిక సూచించారు. అర్హత కలిగిన ప్రతి యువతీ యువకుడు తమ వివరాలను నమోదు చేసుకుని ఉద్యోగ అవకాశాల సమాచారాన్ని పొందాలని కోరారు.

విద్యార్హతలు:లి ఎస్సెస్సీ, టెక్నికల్ సర్టిఫికెట్, ఇంటర్, డిగ్రీ, వృత్తి విద్య, పోస్టు గ్రాడ్యుయేషన్ తదితర విద్యార్హతలు కలిగిన అభ్యర్థులు ఉద్యోగ అవకాశాల కోసం నమోదు చేసుకోవచ్చు.మరిన్ని వివరాలకు:*
[www.employment.telangana.gov.in](http://www.employment.telangana.gov.in)
ఈ - ఎ ా ం ం ం ం ల ్ :
[mnmanager.tocom@gmail.com](m ailto:mnmanager.tocom@gmail.com)
ఉద్యోగావకాశాలకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం పై వెబ్‌సైట్‌ను సందర్శించి లేదా ఈ-మెయిల్ ద్వారా సంప్రదించాలి.

## రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ

తుగ్గలి:: రీ సర్వే అనంతరం రాష్ట్ర ప్రభుత్వం రాజముద్రతో ప్రచురించిన రైతుల పట్టాదారు పాసుపుస్తకాలను టిడిపి నాయకులు,అధికారులు రైతులకు పంపిణీ చేశారు.తుగ్గలి మండల పరిధిలోని గల పగిడిరాయి గ్రామ సచివాలయం నందు నూతనంగా మంజూరైన రైతు పట్టాదారు పాసుపుస్తకాలు గ్రామ టిడిపి నాయకులు ఈశ్వర్ రెడ్డి రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో బుధవారం రోజున రైతులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన రైతు పట్టాదారు పాసుపుస్తకం నందు రైతుకు సంబంధించిన పూర్తి వివరాలతో పాటు,పొలం విస్తీర్ణం,పొలం యొక్క మ్యాప్ కూడా పాసు పుస్తకం నందు అందుబాటులో ఉంటుందని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వీఆర్వోలు నాగేంద్ర,రంగన్న, పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ రాజు నాయక్,డీలర్ సుంకన్న, సచివాలయ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ సంతానోత్పత్తి కేంద్రాలపై కొరడా

## (సి.హెచ్.ప్రతాప్)

జీతం పెరుగుతుంది. కానీ నెలాఖరుకు మిగిలేది పెరగడం లేదు. ఆదాయం పెరిగినంత వేగంగా ఖర్చులు తగ్గకపోవడం మధ్యతరగతి కుటుంబాల ప్రధాన ఆందోళనగా మారుతోంది. పన్నులు, ద్రవ్యోల్బణం, విద్య--వైద్య ఖర్చులు, ఇల్లు, రవాణా, రుణ వాయిదాలు.. ఇలా ఒకేసారి అనేక వైపుల నుంచి పడుతున్న ఆర్థిక ఒత్తిడి మధ్యతరగతి కుటుంబాల పొదుపు సామర్థ్యాన్ని క్రమంగా కుదిస్తోంది.

భారత ఆర్థిక వ్యవస్థ మాత్రం బలమైన వృద్ధిని నమోదు చేస్తోంది. 2026 ఏప్రిల్--జూన్ త్రైమాసికంలో దేశ జీడీపీ 7.8 శాతం పెరిగింది. వినియోగ వ్యయం కూడా 7.1 శాతం వృద్ధి చెందింది. అయినప్పటికీ, దేశ ఆర్థిక వృద్ధి వేగం, ఒక కుటుంబం అనుభవించే ఆర్థిక సౌలభ్యం ఒకటే కావు. ఇదే మధ్యతరగతి సమస్యను అర్థం చేసుకోవాల్సిన మొదటి అంశం.

ధరల పెరుగుదల దీనికి ప్రధాన కారణం. 2026 జూలైలో దేశ రిటైల్ ద్రవ్యోల్బణం 4.45 శాతానికి చేరింది. ఆహార ద్రవ్యోల్బణం 5.52 శాతంగా నమోదైంది. అంటే సగటున ధరలు నాలుగైదు శాతం పెరుగుతున్నాయన్నమాట. అయితే కుటుంబ బడ్జెట్‌లో అత్యవసర వస్తువుల వాటా ఎక్కువగా ఉన్నవారికి సగటు ద్రవ్యోల్బణం కంటే వారి వ్యక్తిగత ద్రవ్యోల్బణం ఎక్కువగా ఉండవచ్చు. కూరగాయలు, పాలు, పాఠశాల ఫీజులు, వైద్యం, రవాణా వంటి ఖర్చులు పెరిగితే కుటుంబం వెంటనే స్పందించాల్సిందే.

గణాంకాలు కూడా వినియోగ వ్యయం పెరుగుతున్నదే కాక, దాని పరిమాణాన్ని చూపుతున్నాయి. 2023--24లో పట్టణ ప్రాంతాల్లో తలసరి నెలవారీ వినియోగ వ్యయం రూ.6,996గా ఉంది. 2022--23లో ఇది రూ.6,459. ఇది కేవలం సగటు వినియోగ వ్యయం మాత్రమే; మధ్యతరగతి కుటుంబాల వాస్తవ బడ్జెట్‌లో ఇల్లు, పిల్లల విద్య, ఆరోగ్య బీమా, రవాణా, డిజిటల్ సేవలు, రుణ వాయిదాలు వంటి అంశాలను కలిపితే ఒత్తిడి మరింత స్పష్టమవుతుంది.

ఇక పన్నుల విషయానికి వస్తే పరిస్థితిని ఏకపక్షంగా చూడకూడదు. 2025--26 నుంచి కొత్త ఆదాయపన్ను విధానంలో రూ.12 లక్షల వరకు ఆదాయానికి రిబేట్ లభించేలా మార్పులు జరిగాయి. 2026--27 బడ్జెట్‌లో కేంద్రం నికర పన్ను ఆదాయాన్ని రూ.28.7 లక్షల కోట్లుగా అంచనా వేసింది. అంటే ప్రత్యక్ష పన్నుల విషయంలో ప్రభుత్వం కొంత ఉపశమనం కల్పించినా, మధ్యతరగతి కుటుంబం చెల్లించే మొత్తం పన్ను భారాన్ని ఆదాయపన్నుతో మాత్రమే కొలవడం సరైంది కాదు. వస్తువులు, సేవల కొనుగోళ్లలో పరోక్ష పన్నులు కూడా కుటుంబ వ్యయంతో పాటు సాగుతాయి.

ఇక్కడ అసలు సమస్య ఆదాయం--ఖర్చు--పొదుపు మధ్య సమతుల్యత. జీతం 8 శాతం పెరిగినా, కుటుంబం ఎదుర్కొనే అవసరమైన ఖర్చులు 10 శాతం పెరిగితే వాస్తవంగా ఆ కుటుంబ ఆర్థిక స్థితి మెరుగుపడదు. ఖర్చులు పెరిగినప్పుడు ముందుగా తగ్గేది విలాసం కాదు.. పొదుపు. ఆ తర్వాత పెట్టుబడి. చివరకు అత్యవసర పరిస్థితులకు ఉపయోగపడే ఆర్థిక భద్రత.

ఆందోళన కలిగించే మరో అంశం కుటుంబాల రుణభారం. ఆర్‌బీఐ గణాంకాల ప్రకారం 2023--24లో కుటుంబాల రుణభారం జీడీపీలో 41.5 శాతానికి పెరిగింది; 2022--23లో ఇది 39.4 శాతం. అదే సమయంలో కుటుంబాల నికర ఆర్థిక పొదుపు 5.2 శాతం వద్ద ఉంది. 2024--25లో నికర కుటుంబ ఆర్థిక పొదుపు కొంత మెరుగై 7 శాతానికి చేరినా, రుణాలు--పొదుపుల మధ్య సమతుల్యతపై అప్రమత్తత అవసరమే.

అందుకే మధ్యతరగతికి కావాల్సింది కేవలం పన్ను రాయితీ కాదు; స్థిరమైన జీవన వ్యయ వాతావరణం. ఆహార ధరల స్థిరీకరణ, నాణ్యమైన ప్రభుత్వ విద్య--వైద్యం, సరసమైన గృహ వసతి, ప్రజా రవాణా, ఉద్యోగ భద్రత, దీర్ఘకాలిక పొదుపులకు ప్రోత్సాహం వంటి చర్యలు కుటుంబాల వాస్తవ ఆర్థిక భారాన్ని తగ్గిస్తాయి.

దేశం వేగంగా అభివృద్ధి చెందడం అవసరమే. కానీ ఆ అభివృద్ధి ఫలితాలు కుటుంబాల నెలాఖరు బడ్జెట్‌లో కనిపించినప్పుడే అది సమ్మిళిత అభివృద్ధి అవుతుంది. మధ్యతరగతి వినియోగదారుడు మాత్రమే కాదు.. దేశ పొదుపులు, పెట్టుబడులు, పన్ను ఆదాయానికి కీలక ఆధారం. అతని చేతిలో మిగిలే ఆదాయం తగ్గితే చివరికి దాని ప్రభావం మొత్తం ఆర్థిక వ్యవస్థపై పడుతుంది. అందుకే మధ్యతరగతి ఆర్థిక భారం ఒక కుటుంబ సమస్య కాదు; దేశ ఆర్థిక విధానానికి ఒక ముఖ్యమైన పరీక్ష.

# అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందించడమే లక్ష్యం

### కుట్టు శిక్షణ పొందిన 70 మంది మహిళలకు కుట్టు యంత్రాలు అందిస్తాం

### :: రాష్ట్రపంచాయతీరాజ్, మంత్రి సీతక్క

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 02 మంగపేట** బుధవారం మంగపేట మండలం రాజుపేట గ్రామంలోని రైతు వేదికలో లబ్ధిదారులకు క్యూఆర్ కోడ్‌తో కూడిన నూతన రేషన్ కార్డులను మంత్రి అనసూయ సీతక్క పంపిణీ చేశారు.



ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మంగపేట మండల పరిధిలో 2,257 నూతన రేషన్ కార్డుల ద్వారా 6,214 మందికి లబ్ధి చేకూరుతుందని తెలిపారు. కొత్తగా వివాహమైన వారితోపాటు అర్హులైన కుటుంబాలకు ఎప్పటికప్పుడు రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామన్నారు. కుటుంబంలోని అర్హులైన సభ్యులందరికీ సన్నబియ్యం అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. మహిళల పేరుతో రేషన్ కార్డులు జారీ చేస్తూ కుటుంబంలో వారికి ప్రాధాన్యం కల్పిస్తున్నామని తెలిపారు.



స్థానికంగా కుట్టు శిక్షణ పొందిన 70 మంది మహిళలకు త్వరలో ధ్రువపత్రాలతోపాటు కుట్టు యంత్రాలు అందించే బాధ్యత తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. పాఠశాలలు, వసతిగృహాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లల ఏకరూప దుస్తులు కుట్టే పనులను శిక్షణ పొందిన మహిళలకు అప్పగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. మహిళా సంఘాలకు మంజూరైన భవనాల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ములుగులో నిర్మించిన ఇందిర మహిళా శక్తి భవనాన్ని సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలకు వినియోగించుకోవాలన్నారు. వ్యాపార నిర్వహణపై అందించే శిక్షణను సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికంగా ఎదగాలని, గ్రామాల అభివృద్ధిలో చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, ఫైసల్ హుస్సేని, తహసీల్దార్ తోట రవీందర్, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ 17వ వర్ధంతి.. ఇడుపులపాయలో జగన్ నివాళి

కడప, సెప్టెంబర్ 2 దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు నివాళులర్పించారు. ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద ఆయన తనయుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అంజలి ఘటించారు. తన తల్లి వైఎస్ విజయమ్మ, భార్య భారతి, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి ఆయన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సమాధిని పుష్పగుచ్ఛాలతో అలంకరించి, కుటుంబ సభ్యులు నివాళులర్పించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కూడా ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహానేతను స్మరించుకుంటూ వారు అంజలి ఘటించారు. 2004 నుంచి 2009 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన వైఎస్ రాజశేఖరరెడ్డి, 2009 సెప్టెంబర్ 2న 'రచ్చబండ' కార్యక్రమానికి వెళ్తూ నల్లమల అటవీ ప్రాంతంలో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు ఉచిత విద్యుత్ వంటి పథకాలతో ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు.

# ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపకులపతి, సీనియర్ ప్రొఫెసర్ ఎం. కుమార్‌కు డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఎక్సలెన్స్ అవార్డు -- 2026ఎంపిక



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**
హైద్రాబాద్ సెప్టెంబర్ 2: జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం మరియు భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న పురస్కార గ్రహీత డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ప్రదానం చేస్తున్న డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఎక్సలెన్స్ అవార్డు --2026కు ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపకులపతి, మేధావి, ప్రముఖ విద్యావేత్త, ప్రొఫెసర్ మరియు పరిపాలకుడు ప్రొఫెసర్ ఎం. కుమార్ ములుగంను ఎంపిక చేశామని తెలంగాణ మేధావుల ఫోరం (తెలంగాణ ఇంటెలెక్చువల్స్ ఫోరం) తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డా. రాజ్ నారాయణ్ ముదిరాజ్ పత్రికా ప్రకటనలో వెల్లడించారు. ఈ ఏడాది తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రతిష్ఠాత్మకమైన ఈ అవార్డుకు ప్రొఫెసర్ కుమార్ ములుగం ఒక్కరినే ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు.

ఈ అవార్డును 2026 సెప్టెంబర్ 4వ తేదీ ఉదయం 10:00 గంటలకు ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని వీసీ లాడ్జ్ హాల్‌లో నిర్వహించనున్న ప్రత్యేక సన్మాన కార్యక్రమంలో ప్రదానం చేయనున్నారు. ప్రొఫెసర్లు, విద్యావేత్తల సమక్షంలో ప్రొఫెసర్ కుమార్‌ను శాలువా, జ్ఞాపిక, పూలమాల మరియు ప్రశంసాపత్రంతో ఘనంగా సన్మానించనున్నారు.

ప్రస్తుతం ఉస్మానియా విశ్వవిద్యాలయానికి ఉపకులపతిగా సేవలందిస్తున్న ప్రొఫెసర్ కుమార్ ప్రముఖ సివిల్ ఇంజినీరింగ్ ,విద్యావేత్తగా, పరిశోధకుడిగా విస్తృత గుర్తింపు పొందారు. ముఖ్యంగా ఉన్నత విద్యా రంగంలో 30 సంవత్సరాలకు పైగా ఆయన అంకితభావంతో సేవలందించారు.

ప్రస్తుతం ఆయన ఉస్మానియా విశ్వవిద్యాలయం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లోని సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో సీనియర్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తూ బోధన, పరిశోధన రంగాల్లో విశేష కృషి చేస్తున్నారు.

ప్రొఫెసర్ కుమార్ జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో 100కు పైగా పరిశోధనా పత్రాలను ప్రచురించారు. అలాగే 90కు పైగా రాజు= రిజిస్ట్రేషన్లతో అనుబంధం కలిగి ఉండటంతో పాటు పలువురు పీహెచ్‌డీ పరిశోధకులకు మార్గదర్శకత్వం వహించారు.

ఆయన అనేక ప్రతిష్ఠాత్మక పురస్కారాలు, గౌరవాలను అందుకున్నారు. వీటిలో 2018లో తెలంగాణ ప్రభుత్వం అందించిన ఉత్తమ ఉపాధ్యాయ రాష్ట్ర పురస్కారం, 2018 తెలంగాణ ప్రభుత్వ ఇంజినీరింగ్ అవార్డు, 2019లో స్మార్ట్ ఇన్‌ఫ్రా ట్రస్ట్ ఆఫ్ ఇండియా అందించిన విశ్వేశ్వరయ్య బెస్ట్ ఫ్యాకల్టీ అవార్డు తదితర పురస్కారాలు ఉన్నాయి.

ప్రొఫెసర్ కుమార్ తన బ్యాచిలర్ డిగ్రీని ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి, మాస్టర్ డిగ్రీని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ (జీమీఖ) నుంచి, పీహెచ్‌డీని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (××ు) బాంబే నుంచి పొందారు.

2010 మరియు 2014 సంవత్సరాల్లో ఆయన సమర్పించిన అత్యుత్తమ పరిశోధనా పత్రాలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాయి.

2018 నుంచి 2021 వరకు ఆయన ప్రతిష్ఠాత్మకమైన యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌కు ప్రిన్సిపాల్‌గా సేవలందించారు. ఆయన పదవీకాలంలో కళాశాల కార్యకలాపాల ఆటోమేషన్‌తో పాటు విద్యా, పరిపాలనా ప్రక్రియల్లో అనేక సాంకేతిక సంస్కరణలను అమలు చేశారు.

వివిధ విద్యా, పరిపాలనా పదవుల్లో అంకితభావంతో సేవలందిస్తూ, ఉన్నత విద్య, బోధన, పరిశోధన మరియు సంస్థాగత అభివృద్ధికి విశేషమైన కృషి చేయడం ద్వారా ప్రొఫెసర్ కుమార్ గౌరవం, గుర్తింపు పొందారని డా. రాజ్ నారాయణ్ ముదిరాజ్ తెలిపారు.ప్రొఫెసర్ కుమార్ ములుగంకు డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఎక్సలెన్స్ అవార్డు --2026 లభించడం తెలంగాణ విద్యారంగానికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులోఅన్ని వర్గాలకు స్వేచ్ఛ వచ్చింది

### తిన్నింటి వాసాలు లెక్క పెట్టే వ్యక్తి కేటీఆర్

### పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గా రెడ్డి

**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:**
హైద్రాబాద్ సెప్టెంబర్ 2: గత ప్రభుత్వం లో స్వేచ్ఛ లేదు.. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజుల్లో
కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలకు స్వేచ్ఛ వచ్చిందని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గా రెడ్డి స్పష్టం చేశారు.మంగళ వారం గాంధీ భవన్ లో ఫిషరిష్ చెర్మెన్ మెట్టు సాయి కుమార్ తో కలిసి మీడియా సమావేశం లో మాట్లాడారు.
పోలీసులతో ఆటంకాలు లేకుండా ప్రభుత్వం నడుస్తుంది
ధర్నా చేయాలన్నా.. సచివాలయానికి రావాలన్న ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది అంటే కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే వచ్చిందన్నారు. ఎవరికి నచ్చినా..నచ్చకపోయినా స్వేచ్ఛ వచ్చింది
. యువకులు... ఉద్యోగులు.. కోరుకున్నది స్వేచ్ఛ ఉండాలి అనే
. కేసీఆర్ హయంలో స్వేచ్ఛ లేదని కసి పెంచుకుని... కాంగ్రెస్ ను అధికారంలోకి తెచ్చుకున్నారు ప్రజలు
. ఎన్నికల్లో ఇచ్చిన పథకాలు అమలులోకి వచ్చాయి..
మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం
250 యూనిట్ల కరెంట్.. 500 కి సిలిండర్
సన్నబియ్యం..రేషన్ కార్డులు ఇచ్చింది
ఉమ్మడి రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ అమలు చేసే న్పతీ సీఎం అయ్యాక కనుమరుగైంది
రేవంత్ సీఎం అయ్యాకా 10 లక్షల వరకు ట్రీట్మెంట్ ఇస్తున్నారు
ఇందిరమ్మ ఇండ్లు ఇస్తుంది ప్రభుత్వం
రుణమాఫీ ..ఉద్యోగాలు ఇచ్చింది ప్రభుత్వం
పదేళ్లలో పూర్తి గా ఉద్యోగాలు ఇవ్వలేదు
కానీ కాంగ్రెస్ వెయ్యి రోజుల్లో 70 వేల ఉద్యోగాలు ఇచ్చింది
. కాంగ్రెస్ లుచ్చ అంటే.. నువ్వు లంగ వా..?
లంగ వి నువ్వు
రాహుల్ గాంధీ ఉన్నాడా సచ్చదా అంటున్నాడు





తిన్నింటి వాసాలు లెక్క పెట్టే వ్యక్తి కేటీఆర్
రాష్ట్ర విభజన కోసం వాళ్ళ ఇంటి చుట్టూ భజన చేశారు
కుటుంబం కుటుంబం అంతా తిరిగినప్పుడు ఏమైంది అని ప్రశ్నించారు.
ప్రజలు ఉద్యమం చేస్తే.. కేసీఆర్ క్లైమ్ చేసుకున్నారు
కేసీఆర్ ఉద్యమం లో మీ కుటుంబం చనిపోయిందా..?
వేరే కుటుంబాలు చనిపోయారు
మాజీ సీఎం కొడుకువు
రాహుల్ గాంధీ పట్ల పద్ధతిగా మాట్లాడుకో
కేటీఆర్ ముఖం చూస్తే తిట్టబుద్ది కాదన్నారు.
కానీ రాహుల్ గాంధీ నీ అట్లా అనడం ఎందుకు ..?
అధికారం పోగానే చెరువులో నుండి చేపలు బయట పడితే కొట్టుకున్నట్టు కొట్టుకుంటున్నాడు
నువ్వు ఆశలు ఉన్నోదివి
రాహుల్ గాంధీ కుటుంబం ఇచ్చిన రాష్ట్రం ఇది
వాళ్ళు నిర్ణయం వల్లనే కదా...మీ నాన్న సీఎం అయ్యాడు..నువ్వు మంత్రి అయ్యావు
రాహుల్ గాంధీ కుటుంబం మీకు ఏం అన్యాయం చేసింది
రాష్ట్రం ఇచ్చి...ఏపీ లో కాంగ్రెస్ ను చంపుకుంది
కాంగ్రెస్ తెలంగాణ ఇస్తా అనినిర్ణయించింది..అందుకు బీజేపీ మద్దతు ఇవ్వాల్సి వచ్చింది
పద్ధతి లేకుండా మాట్లాడొద్దు కేటీఆర్
రాష్ట్రం విభజన జరిగితే.. దళితున్ని సీఎం చేస్తా అన్నాడు కేసీఆర్
ఆయనేసీఎం అయ్యాడు
ఇంతకంటే ధోకా ఎక్కడైనా ఉంటుందా..?
కేసీఆర్ రాజీనామా చేస్తే ఏం కాదు
కాంగ్రెస్ లో హేమాహేమీ లు ఉన్నారు
ప్రతిపక్షం గా సవాలక్ష మాట్లాడతారు
కాంగ్రెస్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం లో ముందుంటది
మిగిలినవి అమలు చేస్తాం
కేసీఆర్ అసలు అసెంబ్లీ కే రావద్దు
ముగ్గురు రాకండి ముగ్గురు మీూా లు కాకండి సరిపోద్ది
ప్రతిపక్షం... మేం అమలుచేస్తున్న పథకాల పై చర్చ చేయడం లేదు
ఉచిత బస్సు మీద చర్చకు సిద్ధంగా ఉందా బిఆర్ ఎస్ అని జగ్గా రెడ్డి సవాల్ విసిరారు.
ఉచిత విద్యుత్ మీద
సన్నబియ్యం మీద చర్చకు వస్తారా..?
ఇందిరమ్మ ఇండ్ల మీద
డబుల్ బెడ్ రూమ్ పదేళ్లలో ఏ ఊర్లో అయినా కట్టారా..?అని ప్రశ్నించారు.
మేం ఇందిరమ్మ ఇండ్లు చూపిస్తాం
మీరు సిద్ధమా..?.అని జగ్గా రెడ్డి సవాల్

# పాఠశాల స్థాయి నుంచే విద్యార్థినులు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలి

### ఉన్నత లక్ష్యాలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి
### మంత్రి దనసరి అనసూయ సీతక్క

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 02** మంగపేటబుధవారం మంగపేట మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో బాలవికాస స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన 14 ల్యాప్‌టాప్‌లతో కూడిన కంప్యూటర్ ప్రయోగశాలను మంత్రి అనసూయ సీతక్క ప్రారంభించారు.



ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థినులు చదువుతోపాటు సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించాలని సూచించారు.



ఉన్నత చదువులకు వెళ్లినప్పుడు కంప్యూటర్లు, ఇతర సాంకేతిక పరికరాలను వినియోగించడంలో ఇబ్బందులు ఎదురుకాకుండా ఇప్పటి నుంచే వాటి వినియోగంపై అవగాహన పెంచుకోవాలన్నారు. విద్యార్థినులు కంప్యూటర్ విద్యను అభ్యసించేందుకు 14 ల్యాప్‌టాప్‌లను అందుబాటులోకి తీసుకువచ్చామని, ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో చదివిన విద్యార్థినులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. కన్నాయిగూడెం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో పదో తరగతి వరకు చదివి, అనంతరం జవహర్‌నగర్‌లో ఇంటర్ విద్యను అభ్యసించిన విద్యార్థిని రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకు సాధించిందని గుర్తుచేశారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకొని విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే పట్టుదలతో చదవాలని, పదో తరగతి, ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించాలని సూచించారు. తల్లిదండ్రులకు, విద్యాలయానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యాలయంలో భోజన నాణ్యత, మరుగుదొడ్ల నిర్వహణ, నీటి సరఫరా, ఇతర సౌకర్యాల గురించి మంత్రి విద్యార్థినులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే సంకోచించకుండా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

విద్యార్థినులు తమ భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని, పగలు లేదా రాత్రి వేళల్లో ఉపాధ్యాయులకు తెలియజేయకుండా ఒంటరిగా బయటకు వెళ్లవద్దని సూచించారు. చదువుతోపాటు శారీరక ఆరోగ్యంపై కూడా శ్రద్ధ వహించాలని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే అలవాటును పెంపొందించుకోవాలని సూచించారు. సమష్టిగా శ్రమదాన కార్యక్రమాల్లో పాల్గొని విద్యాలయ ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అందుబాటులో ఉన్న స్థలంలో కూరగాయల పెంపకంపై అవగాహన పెంచుకోవడంతోపాటు జామ, మామిడి వంటి పండ్ల మొక్కలను నాటి సంరక్షించాలని సూచించారు. భవిష్యత్తులో తాము చదివిన విద్యాలయానికి తిరిగి వచ్చినప్పుడు, తాము నాటిన మొక్కలు వృక్షాలుగా ఎదగడం చూసి ఆనందించేలా వాటిని సంరక్షించాలన్నారు. విద్యార్థినులందరూ బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, జీసీడీఓ బుర్ర రజిత, మండల విద్యాశాఖ అధికారి మేనక, పాఠశాల ప్రత్యేక అధికారి భాగ్యలక్ష్మి, ఉల్లాస్ సమన్వయకర్త కృష్ణ బాబు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ‘గొల్లల గుడి’కి జాతీయ ప్రాధాన్య కట్టడంగా గుర్తింపు

### భారత పురావస్తు అధ్యయన విభాగం (ఏఎస్ఐ) అధికారిక పత్రికా ప్రకటన

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 02 వెంకటాపురం** తెలంగాణలోని ములుగు జిల్లా, వెంకటాపురం మండలంలోని పాలంపేటలో గల ‘గొల్లల గుడి’ని జాతీయ ప్రాధాన్య కట్టడంగా గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం అధికారిక ప్రకటన జారీచేసింది. ఈ మేరకు కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ పరిధిలోని భారత పురావస్తు అధ్యయన విభాగం (ఏఎస్ఐ) జారీ చేసిన 31.08.2026 నాటి ప్రకటన నం.ఎస్.ఒ.4802(ఇ) ‘గెజిట్ ఆఫ్ ఇండియా’





(ప్రత్యేక సంచిక) పార్ట్– ××లోని సెక్షన్ 3 ఉప సెక్షన్ (ఔఔ) కింద ప్రచురితమైంది. “ప్రాచీన కట్టడాలు–పురావస్తు ప్రదేశాలు–అవశేషాల చట్టం–1958” (1958నాటి 24వ చట్టం)లోని సెక్షన్ 4, ఉప–సెక్షన్ (3) కింద సంక్రమించిన అధికారాల మేరకు ‘ఏఎస్ఐ’ ఈ ప్రకటన జారీ చేసింది.ములుగు జిల్లా పాలంపేట గ్రామంలోని యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశం ‘కాకతీయ రుద్రేశ్వర’ (రామప్ప) ఆలయానికి నైరుతి దిశలో ఈ ‘గొల్లల గుడి’ ఉంటుంది. ఇది తూర్పు ముఖంగా గల మండపం, దాని చుట్టూ మూడు గర్భాలయాలతో కూడిన ‘త్రికూటాలయం’గా కనిపిస్తుంది. దీని ప్రహరీ శిల్పాలంకృతమై, పైకప్పు అంచు నిర్మాణం, ద్వారబంధాల వద్ద చెక్కిన హంసల వరుసతో, ‘సునిశిత రంధ్రాల వల’ పనితనంతో ఈ ఆలయం ఎంతో విశిష్టమైనదిగా అలరారుతోంది. ఈ ప్రధాన గుడికి ముందు వైపున రెండు ప్రత్యేక ఉప ఆలయాలు ఎంతో అందంగా చెక్కిన ద్వారపాలకుల విగ్రహాలతో అలంకృతమై ఉంటాయి. వీటికి ముందు గల అంతరాలయాల అంచులు కూడా చక్కని తెరలతో శోభాయమానంగా కనిపిస్తాయి. ప్రధాన ఆలయ నిర్మాణం ముందు భాగాన మండపం గుండా మధ్యలో గల ప్రధాన మందిరానికి మార్గం ఉంటుంది. దీనికి ఉత్తర, దక్షిణ, పశ్చిమ దిశలలో అంతరాలయాలతో మూడు గర్భాలయాలు కూడా ఉంటాయి. ఆలయ కుడ్యాలపై కనిపించే వివిధ గూళ్లలో విష్ణుమూర్తి, లక్ష్మి, గణేశుడు, మహిషాసురమర్దిని విగ్రహాలు దర్శనమిస్తాయి. జంతువుల ఆకారాలు, పుష్పాలంకరణతో కూడిన ఎత్తయిన వేదికపై ఈ ఆలయం నిర్మితమైంది.

# గోపాలనగర్‌లో ఘనంగా పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు..



**కూకట్‌పల్లి(ప్రజాబలం ) సెప్టెంబరు 02 :** జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, సినీ నటుడు పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలను గోపాలనగర్‌లో పవన్ కల్యాణ్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. యూత్ ఫోర్స్ సభ్యుల ఆహ్వానం మేరకు కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ వసంత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు కిలారు శ్రీనివాస్‌బాబు కార్యక్రమానికి హాజరై పవన్ కల్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌బాబు మాట్లాడుతూ పవన్ కల్యాణ్ సినీ రంగంలోనే కాకుండా ప్రజాజీవితంలోనూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. మెగాస్టార్ చిరంజీవి సోదరుడిగా కుటుంబ గౌరవాన్ని నిలబెట్టడంతోపాటు, స్వయంకృషితో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని అన్నారు.

పవన్ కల్యాణ్ ఆశయాలు, సేవా స్ఫూర్తితో గోపాలనగర్‌లో యూత్ ఫోర్స్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని శ్రీనివాస్‌బాబు అన్నారు. అన్నదానం, వైద్య శిబిరాలు, రక్తదాన కార్యక్రమాలు తదితర సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు సేవలందించడం సంతోషకరమన్నారు.

వృత్తిపరంగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, బిల్డర్లుగా రాణిస్తూ మరోవైపు సామాజిక సేవలోనూ యువత చురుగ్గా పాల్గొనడం ఆదర్శనీయమని పేర్కొన్నారు. యూత్ ఫోర్స్ సభ్యులకు ఏ అవసరం వచ్చినా సోదరుడిగా, కుటుంబ సభ్యుడిగా కాంగ్రెస్ పార్టీ తరఫున అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగాలి... కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్‌కు మెగాస్టార్ చిరంజీవి అంటే ఎంతో అభిమానం, గౌరవం ఉందని శ్రీనివాస్‌బాబు తెలిపారు. చిరంజీవి కుటుంబం పట్ల ఆయనకు ఎల్లప్పుడూ అభిమాన భావన ఉందన్నారు. బండి రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అండగా ఉంటారని చెప్పారు. పార్టీలకు అతీతంగా సమాజ అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. సమాజంలోని ప్రతి వర్గం అభివృద్ధి చెందేలా, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సమష్టిగా ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో సాయిబాబా చౌదరి, శివ చౌదరి, చావా శ్రీనివాసరావు, వినోద్ సుధీర్, రామారావు, రెడ్డి, సురేష్ మారా, వెంకట్, సందీప్, చక్రధర్, యూత్ ఫోర్స్ సభ్యులు అశోక్, కిరణ్, ప్రసాద్, అజయ్, దొరబాబు, సురేష్‌తో పాటు పవన్ కల్యాణ్ అభిమానులు, మిత్రులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# 420 అడుగుల ఫ్లెక్సీతో కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ కౌంటర్

### 1000 రోజుల పాలనపై గులాబీ దళం నిప్పులు
### ఇచ్చిన హామీల అమలు ఏదీ? ప్రజలకు సమాధానం చెప్పాలి: చల్మెడ లక్ష్మీనరసింహారావు

**ప్రజాబలం ప్రతినిధి -- వేములవాడ సెప్టెంబర్ -02**కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ సమరభేరి మోగించింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు తీరును ప్రశ్నిస్తూ వేములవాడ పట్టణంలో బీఆర్ఎస్ శ్రేణులు వినూత్న నిరసనకు దిగాయి. ఏకంగా 420 అడుగుల భారీ ఫ్లెక్సీని ప్రదర్శిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందుంచే ప్రయత్నం చేశారు. దీంతో వేములవాడలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది.






కోరుట్ల బస్‌స్టాండ్ చౌరస్తా నుంచి తెలంగాణ తల్లి విగ్రహం వరకు సాగిన ఈ ర్యాలీలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చేతుల్లో జెండాలు.. నినాదాలతో హోరెత్తిన రహదారులు.. మధ్యలో భారీ ఫ్లెక్సీ.. ఇలా బీఆర్ఎస్ చేపట్టిన నిరసన పట్టణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

‘వంద రోజులు’ హామీ.. వెయ్యి రోజులకు చేరినా అదే పరిస్థితి!

బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలును పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

వంద రోజుల్లో హామీలను అమలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం.. 1000 రోజులు పూర్తయినా ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని విమర్శించారు. రైతులు, మహిళలు, యువత, నిరుద్యోగులు, వెనుకబడిన వర్గాలు సహా వివిధ వర్గాలకు ఇచ్చిన హామీల పరిస్థితి ఏమిటో ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. హామీల ‘లెక్క’ చూపించేందుకే భారీ ఫ్లెక్సీ

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను, పాలనలో చోటుచేసుకున్న వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లేందుకే 420 అడుగుల ఫ్లెక్సీని ఏర్పాటు చేశామని చల్మెడ తెలిపారు. సాధారణ నిరసనలకు భిన్నంగా భారీ ఫ్లెక్సీతో ర్యాలీ నిర్వహించడం ద్వారా ప్రభుత్వంపై ప్రజల్లో చర్చ జరిగేలా చేయడమే తమ ఉద్దేశమన్నారు.

ఆరు గ్యారెంటీలతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తే బీఆర్ఎస్ ప్రజల తరఫున మరింత బలమైన పోరాటాలకు సిద్ధమవుతుందని హెచ్చరించారు.

‘ఇది ఆరంభం మాత్రమే’

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే నియోజకవర్గ స్థాయిలో ఉద్యమాన్ని మరింత విస్తరిస్తామని చల్మెడ స్పష్టం చేశారు. గ్రామాల నుంచి పట్టణం వరకు ప్రజలను సమీకరించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని అన్నారు.

ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ రాజీ పడే ప్రసక్తే లేదని, ప్రజల గొంతుకగా నిలబడి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని పేర్కొన్నారు. భారీగా తరలివచ్చిన గులాబీ శ్రేణులుఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, ఏనుగు మనోహర్‌రెడ్డితో పాటు పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళా, యువజన విభాగాల నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ట్రాన్స్‌జెండర్‌ల సమస్యల పరిష్కారానికి చిటమట రఘు హామీ



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 02 ఏటూరు నాగారం** ములుగు జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు గారిని ట్రాన్స్‌జెండర్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.బి
బిట్రాన్స్‌జెండర్ సమాజ సమస్యలను మంత్రి సీతక్క గారి దృష్టికి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి కృషి చేస్తామని చిటమట రఘు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో విజయ్ రవి లాలయ్య తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై భగ్గుమన్న బీఆర్ఎస్



**జహీరాబాద్, సెప్టెంబరు 2 ప్రజా బలం ప్రతినిధి:** ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం జహీరాబాద్‌లో ఆందోళన చేపట్టారు.



పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించి బస్టాండ్ వద్ద రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు..

## ప్రజా సంక్షేమమే లక్ష్యంగా వైఎస్సార్ చేసిన సేవలు చిరస్మరణీయం

## కాంగ్రెస్ మండల పార్టీ

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 02 ఏటూరు నాగారం** బిఏటూరునాగారం మండల కేంద్రంలో దివంగత ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు.
బిమంత్రి శ్రీమతి సీతక్క గారి ఆదేశాల మేరకు, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ గారి సూచనల మేరకు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవులపల్లి విజయ్ కుమార్ గారి ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, మండల అధ్యక్షులు దేవులపల్లి విజయ్ కుమార్ మాట్లాడుతూ.. డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, కార్మికులు సహా అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి అనేక చారిత్రాత్మక కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా తెలుసుకొని, వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన మహానేతగా వైఎస్సార్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు...
ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, జలయజ్ఞం, పేదలకు గృహ నిర్మాణం వంటి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రజల జీవితాల్లో వైఎస్సార్ చెరగని ముద్ర వేశారని నాయకులు అన్నారు...
వైఎస్సార్ ఆశయాలే కాంగ్రెస్ పార్టీకి స్ఫూర్తి...
సామాజిక న్యాయం, పేదల సంక్షేమం, రైతుల



అభివృద్ధి, ప్రజలకు మెరుగైన విద్య, వైద్యం అందించాలనే వైఎస్సార్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకెళ్తుందని నాయకులు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తోందని తెలిపారు...
వైఎస్సార్ చూపిన ప్రజాసేవా మార్గంలో నడుస్తూ, కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసి ప్రజలకు అండగా నిలవాలని నాయకులు పిలుపునిచ్చారు...
ఈ కార్యక్రమంలో జిల్లా ఆత్మ చైర్మన్ చిటమట రఘు, జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్,జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ తాజుద్దీన్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, ఆర్టిఏ మెంబెర్ వసంత శ్రీనివాస్,జిల్లా సెక్రటరి ఎండీ ఖలీల్ ఖాన్,జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింహారావు,మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య,మండల ఉపాధ్యక్షులు వీసం నర్సయ్య,టౌన్ అధ్యక్షులు కే రంజిత్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు బండారి లక్కీ,శివాలయం చైర్మన్ మడుగురి ప్రసాద్,జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్, జిల్లా యూత్ కార్యదర్శి ఎండీ గౌస్,మండల కిసాన్ సెల్ సోదారి రామయ్య,మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ సిరాజ్,మండల యూత్ అధ్యక్షులు గంట కృష్ణ రెడ్డి,వార్డ్ మెంబెర్స్ ఉమ్మనేని రమేష్, నగవత్ కిరణ్,పడిదాల హన్మంత్, చామర్తి కిషోర్,రిజ్వాన్,అత్కూరి ఎల్లయ్య,గోపాల్,మామిడి రాంబాబు,గంపల శివ కుమార్,వావిలాల సాంబ శివరావు,కే రతన్,అన్వార్,చంద్ పాషా, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...బి

# కాంగ్రెస్‌ను పాతాళానికి తొక్కేందుకు ప్రజలు సిద్ధం..

**రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే**

**వంద రోజుల హామీలు వెయ్యి రోజులైనా శూన్యం.. దొంగ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ**

**ఆనాడు దాచుకోమన్న గ్యారెంటీ కార్డులు.. ఇప్పుడెక్కడ పెట్టుకోమంటారు భట్టి గారూ?**

**మహిళలకు స్కూటీలు లేవు కానీ..**

**ముగ్గురు మంత్రుల లూటీలు మాత్రం జోరుగా సాగుతున్నాయి**

**అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో కదం తొక్కిన గులాబీ దళం..**

**420 అడుగుల భారీ ఫ్లెక్సీతో మహా నిరసన ర్యాలీ**

**కాంగ్రెస్ వైఫల్యాలపై నిప్పులు చెరిగిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా, రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటరమణ**







**చంద్రుగొండ /అశ్వారావుపేట సెప్టెంబర్ 2 ప్రజాబలం ప్రతినిధి:–** దొంగ హామీలు, మాయమాటలతో ప్రజలను తప్పుదోవ పట్టించి అధికార పీఠమెక్కిన కాంగ్రెస్ పార్టీకి రోజులు దగ్గరపడ్డాయని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఆ పార్టీని పాతాళానికి తొక్కేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని బీఆర్ఎస్ శ్రేణులు సమరశంఖం పూరించాయి. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బుధవారం అశ్వారావుపేటలో గులాబీ దళం కదం తొక్కింది. అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బి ఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు గ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం జరగగా...రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ సభ్యత్వ నమోదు ప్రక్రియ ఇంచార్జ్ ఉప్పల వెంకటరమణ అతిథిగా పాల్గొన్నారు.అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో శ్రీ శ్రీ ఫంక్షన్ హాల్ నుంచి రింగ్ రోడ్ వరకు అట్టహాసంగా సాగిన ఈ ప్రదర్శనలో.. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన 420 మోసాలను ఎత్తిచూపుతూ 420 అడుగుల భారీ ఫ్లెక్సీని ప్రదర్శించడం ఈ నిరసనకే హైలైట్‌గా నిలిచింది.అశ్వారావుపేట మొత్తం గులాబీమయం కావడంతో నూతన ఉత్సాహం నెలకొంది.

వంద రోజుల హామీలు.. వెయ్యి రోజులైనా నెరవేరలే:
మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 100 రోజుల లోపల 6 గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేస్తామని ప్రగల్భాలు పలికి ప్రజలను దారుణంగా మోసం చేసిందని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ అధికారం చేపట్టి నేటికి 1000 రోజులు అవుతున్నా.. ఆ హామీలను అమలు చేయడంలో ఆ పార్టీ పూర్తిగా విఫలమైందని ఆయన మండిపడ్డారు. మహిళలకు 2500 రూపాయలు, 4000 పెన్షన్ , రైతులకు 15 వేల పెట్టుబడి సాయం, యువతకు ఐదు లక్షల ఆర్థిక సహాయం వంటి అమలు చేయలేని దొంగ హామీలతో ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కిన ఈ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను చూసి ప్రజలు విసిగిపోయారని, ఎప్పుడు ఎన్నికలు జరిగినా బీఆర్ఎస్ పార్టీదే ఘనవిజయమని, రాష్ట్రంలో రాబోయేది ఖచ్చితంగా కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ పోరాటం మరింత ఉధృతం అవుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఆ గ్యారెంటీ కార్డులు ఎక్కడ పెట్టుకోవాలి?:
ఉప్పల వెంకటరమణ
కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉప్పల వెంకటరమణ కాంగ్రెస్ మంత్రుల తీరుపై తనదైన శైలిలో పంచ్ డైలాగులతో విరుచుకుపడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన గ్యారెంటీ కార్డులను భద్రంగా దాచుకోమని చెప్పారని, అధికారం వచ్చి ఇన్ని రోజులైనా ఆ హామీలు అమలు కానప్పుడు.. ఇప్పుడు ఆ దాచుకున్న గ్యారెంటీ కార్డులను ప్రజలు ఎక్కడ పెట్టుకోవాలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమాధానం చెప్పాలని ఆయన సూటిగా ప్రశ్నించారు.
ఎన్నికల ముందు మహిళలకు ఉచితంగా స్కూటీలు ఇస్తామని ఆశచూపిన ప్రభుత్వం, ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. రాష్ట్రంలో మహిళలకు స్కూటీలు రాలేదు కానీ.. ప్రభుత్వంలో ఉన్న ముఖ్యమంత్రి, కేబినెట్ మంత్రులు కలిసి విచ్చలవిడిగా రాష్ట్రాన్ని లూటీలు మాత్రం చేస్తున్నారు అని ఉప్పల వెంకటరమణ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసి కేవలం దోచుకోవడమే లక్ష్యంగా కాంగ్రెస్ పాలన సాగుతోందని ఆయన ఆరోపించారు.ఈ భారీ నిరసన కార్యక్రమంలో 5మండలాల నుంచి పెద్ద సంఖ్యలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనగణనలో ఓబీసీ కాలాన్ని చేర్చాలని లోక్ ఆందోళన్ న్యాస్ ధర్నా

జనగణనలో ఓబీసీ కాలాన్ని చేర్చాలని లోక్ ఆందోళన్ న్యాస్ కార్యనిర్వాహక అధ్యక్షురాలు కల్పనా ఇనామ్ డిమాండ్ చేశారు. ఓబీసీ కాలమ్ చేర్చకపోవడంతో రిజర్వేషన్లకు అవసరమైన సమగ్ర సమాచారం అందుబాటులో లేకుండా పోతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ చర్యలకు నిరసనగా ఇందిరాపార్క్ వద్ద చేపట్టిన ధర్నాలో ఆమె మాట్లాడారు. 33 శాతం మహిళా రిజర్వేషన్లలో ఓబీసీలకు ఉపకోటా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 15వ తేదీలోగా కేంద్ర ప్రభుత్వం నుంచి స్పందన రాకుంటే దేశ వ్యాప్తంగా ఉద్యమం తీవ్రస్థాయిలో ఉంటుందని హెచ్చరించారు. తెలంగాణ రక్షణ సేన నాయకులు మద్దతు తెలిపారు. విశ్రాంత ఐఏఎస్ కమల్నాథ్ తావరి, ముంబయి హైకోర్టు న్యాయ వాది శిల్పామడ్కీ పవార్, తెలంగాణ రక్షణ సేన మహిళాధ్యక్షురాలు మనోజ, న్యాయవాది అశ్వక్ పాల్గొన్నారు

## రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేసిన టిడిపి నాయకులు...

కొలిమిగుండ్ల సెప్టెంబర్ 2 కొలిమిగుండ్ల మండలం బి సింగవరం గ్రామంలో బుధవారం మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు రైతులకు నూతన పట్టాదారు పాసు పుస్తకాలను గ్రామ వీఆర్వో నారాయణరెడ్డి, టిడిపి నాయకులు శంకర్ రెడ్డి, శీలం నాగేశ్వర్ రెడ్డి, కలిసి పంపిణీ చేశారు. రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలను పంపిణీ చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. రైతులకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని టిడిపి నాయకులు అన్నారు.

# ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేసిన మహానేత వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి

**ఆరోగ్యశ్రీ, 108 సేవలతో పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించిన దార్శనికుడు వైఎస్సార్**

**ఆయన స్ఫూర్తితోనే తెలంగాణలో ప్రజా ఆరోగ్య బలోపేతం**

**వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ**

**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 02 ( ప్రజాబలం ) సంగారెడ్డి జిల్లా :** ప్రజా సంక్షేమమే పరమావధిగా జీవితాంతం పనిచేసిన మహోన్నత నాయకుడు, దార్శనిక ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి, వర్ధంతి సందర్భంగా



రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖమంత్రి దామోదర రాజనర్సింహ, ఘనంగానివాళులుఅర్పించారు.ఈసందర్భగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ,ప్రజలకష్టసుఖాలను స్వయంగా తెలుసుకుని,వారి అవసరాలకుఅనుగుణంగా సంక్షేమపథకాలనురూపొందించి అమలు చేయడంలోడాక్టర్ వై,ఎస్, రాజశేఖర్ రెడ్డి, అచంచలమైన నిబద్ధత చూపించారు,అనికొనియాడారు,పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే దృఢ సంకల్పంతో ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, 108, అంబులెన్స్ సేవలు దేశవ్యాప్తంగా ప్రశంసలు పొంది, నేడు దేశానికే ఆదర్శంగా నిలిచాయనిమంత్రి పేర్కొన్నారు. అలాగే ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ద్వారా పేద, మధ్య తరగతి కుటుంబాల విద్యార్థులకు ఉన్నత విద్యకు బంగారు బాటలు వేశారని గుర్తు చేశారు,వ్యవసాయం,సాగునీరు, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, గృహనిర్మాణం, సామాజిక సంక్షేమం వంటి అనేక రంగాల్లో ఆయన చేపట్టిన కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు ప్రజల సంక్షేమం కోసం డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి, చూపిన అంకితభావం, ప్రజాసేవా స్ఫూర్తి నేటికీ మనందరికీ మార్గదర్శకం. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా, పేదలు మరియు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలు ప్రజలహృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయి,అనిమంత్రి దామోదర రాజనర్సింహ, పేర్కొన్నారు....

# 6న రాచన్న స్వామి ఆలయానికి మహా పాదయాత్ర



**జహీరాబాద్, సెప్టెంబరు 2 ప్రజా బలం ప్రతినిధి:** లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ ఈ నెల 6న జహీరాబాద్ నుంచి బడంపేటలోని శ్రీ రాచన్న స్వామి దేవాలయం వరకు మహా పాదయాత్ర నిర్వహించనున్నట్లు వీరశైవ లింగాయత్ సమాజ్ నాయకులు సిద్దాపురం అరుణ్ కుమార్ తెలిపారు. ఆదివారం ఉదయం 6 గంటలకు జహీరాబాద్ నుంచి పాదయాత్ర ప్రారంభమై, మధ్యాహ్నం ఒంటిగంట వరకు మండలంలోని బడంపేట శ్రీ రాచన్న స్వామి దేవాలయానికి చేరుకుంటుందని చెప్పారు. పాదయాత్ర అనంతరం భక్తులకు స్వామివారి దర్శనం కల్పించడంతో పాటు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తిరుగు ప్రయాణంలో పాదయాత్రలో పాల్గొన్న భక్తులు జహీరాబాద్‌కు చేరుకునేందుకు ప్రత్యేకంగా వాహనాలను సమకూర్చినట్లు అరుణ్ కుమార్ వెల్లడించారు. భక్తులు, వీరశైవ లింగాయత్ సమాజ సభ్యులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు.

# అంకిత స్వచ్ఛంద సంస్థ నుండివిద్యార్థులకు బ్యాగులు మాట్ స్లిప్పర్స్ పంపిణీ




**వికారాబాద్ నియోజకవర్గం సెప్టెంబర్ 2 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా;** ధరూర్ స్టేషన్ అప్పర్ ప్రైమర్ స్కూల్ విద్యార్థులకు బ్యాగులు స్లిప్పర్స్ మ్యాట్ 73మందివిద్యార్థులకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు ప్రభుత్వ పాఠశాలలో నిరుపేద విద్యార్థులకు వేసుకోవాలని బట్టలు శుభ్రంగా ఉంచుకోవాలని చక్కగా విద్యాభ్యాసం కొనసాగించాలని అనేక కోరికలు విద్యార్థులలో ఉంటాయి అది గమనించి స్వచ్ఛందంగా సంస్థ నుండి విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు పంపిణీ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సోమ్లా, ఎంఈఓ చిన్నయ్య, హెచ్ఎం మల్లికార్జునరావు, గో రే మియా చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు అదే విధంగా కార్యక్రమంలో ఎఫ్ ఏ శ్రీనివాస్, టీచర్లు , అంకిత స్వచ్ఛందసంస్థలో మండల కోఆర్డినేటర్ గా విధులు నిర్వహిస్తున్న సంజీవ రావువిద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నట్టు తెలిపారు



### 1000 రోజుల కాంగ్రెస్ వైఫల్య పాలనకు నిరసనగాబీఆర్ఎస్ వినూత్న నిరసన!

గద్వాల ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడుతూ.. బీఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో కృష్ణారెడ్డి బంగ్లా నుండి కృష్ణవేణి చౌక్ వరకు భారీ ఫ్లెక్సీతో ర్యాలీ నిర్వహించి, కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలకు 'బాకీ కార్డులు' పంపిణీ చేసిన బీఆర్ఎస్ శ్రేణులు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ ఆంజనేయులు గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, మాజీ జడ్పీటీసీలు బాసు శ్యామల హనుమంతు నాయుడు, పద్మ వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సంగారెడ్డి జిల్లా పి ఆర్ టి యు టీఎస్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన జె తిరుమలేష్




**సంగారెడ్డి జిల్లా సెప్టెంబర్ 2 (ప్రజాబలం)** కోహీర్ మండల శాఖ నుండి పి ఆర్ టి యు టి ఎస్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనజె తిరుమలేష్ గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియపరిచిన డాక్టర్ జై సీతారామరాజు ముఖ్యంగా వి ది నిర్వహణలో కానీ ప్రేమానురాగాల్లో కానీ క్రమశిక్షణలో కానీ విద్యార్థులకు వెన్నంటూ ఉండి చక్కగా విద్య ను అందించిమండల స్థాయిలో మంచి ఉపాధ్యాయులుగా గుర్తింపు పొందిన తిరుమలేష్ టీచర్ అంటేనే గౌరవమైన ఉద్యోగం ఎంతోమంది విద్యార్థులను డాక్టర్లుగా అధికారులుగా ఐఏఎస్ గా ఐపీఎస్ గా ఇలా జ్ఞానం అనే సిరి విద్యార్థులకునింపి ఉన్నత శిఖరాలు ఎక్కించే మంచి ఉపాధ్యాయులు టీచర్ తిరుమలేష్ మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు యూనియన్ అధ్యక్షులుగా నియమితులు కావడం చాలా సంతోషం గా ఉందని జె సీతారామరాజు బ్రదర్స్ శుభాకాంక్షలు తెలుపుతూ సంతోషం వ్యక్తపరిచారు

# పంచలింగాల్ గ్రామంలో కల్వరి టెంపుల్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 2(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం పంచలింగాలు గ్రామంలోహైదరాబాద్ కల్వరి ఆసుపత్రి వారి ఆద్వర్యములో ఎస్.కె.ఆర్ ట్రస్ట్ వారి సహకారముతో పంచలిం గాల్ గ్రామంలో ఏర్పటు చేసిన ఉచిత వైద్య శిబిరశీ విజయవంతశీ ఆయింధి అని ఎస్.డి.ఎ చార్చి పెద్దలు తెలిపారు ఈ ప్రోగ్రామ్ కి 300 పైగా పెషెంట్లు వచారు అని తెలిపారు హైదరాబాద్ కి మారుమూల ప్రాంతమైన మా గ్రామంలో రవాణా సౌకర్యం ఉన్నప్పటికిని వెళ్ళలేని స్థితిలో ఉన్నటువంటి వారు నిరుపేదలు చాలా ఉంటారని కల్వరి టెంపుల్ యాజమాన్యంతో మాట్లాడి మన గ్రామానికి ఉచిత వైద్య సేవలు అందించడానికి కల్వరి టెంపుల్ నుండి డాక్టర్లు పడానికి కృషి చేసిన బి సురేష్ ని గ్రామ పెద్దలు అభినందించారు అలాగే గ్రామానికి వచ్చిన డాక్టర్లను మర్యాదపూర్వకంగా ఆహ్వానించి కార్యక్రమానికి యువకులు పూర్తి సమయాన్ని ఇచ్చి కార్యక్రమం విజయవంతం గా పూర్తి చేసినట్టు తెలిపారు కల్వరి టెంపుల్ నుండి వచ్చిన డాక్టర్లను ఆహ్వానించి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బి మహేందర్, ఉప సర్పంచ్ ముత్యాల ఆంజనేయులు గౌడ్, మాజీ ఉపసర్పంచ్ చంద్రశేఖర్,సామెల్, సంగయ్య,యువకులు సంజీవ్, కృష్ణ,రవి, అశోక్, సురేష్, హైమద్, శేఖర్, మహమ్మద్ బాబా, శ్రీనివాస్, షౌకత్ అలీ, బందయ్య, గోసుద్దిన్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని కల్వరి టెంపుల్ వారు నిర్వహించిన హెల్త్ క్యాంపును విజయవంతం చేశారని బి సురేష్ తెలిపారు

# వెయ్యి రోజుల కాంగ్రెస్ నిరంకుశ పాలన పై నిరసన, ఛార్జ్‌షీట్ విడుదల




**గండిపేట ప్రజాబలం ప్రతినిధి 2 సెప్టెంబర్ 2026**వెయ్యి రోజుల కాంగ్రెస్ నిరంకుశ పాలనలో తెలంగాణ ప్రాంతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హామీల వైఫల్యంతో, ప్రజలకు ఇచ్చిన మోసపూరిత హామీలు అమలు చేయలేదని నిరసిస్తూ భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు బుధవారం రోజున సాయంత్రం మర్రిచెట్టు వద్ద మణికొండ, నెక్నాంపూర్ మున్సిపల్ డివిజన్లలో పరిష్కారం కాని ప్రజా సమస్యలపై పార్టీ నాయకులు తలపెట్టిన ఛార్జ్‌షీట్ విడుదల సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గ బీ.ఆర్.ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తిక్ రెడ్డి హాజరు కావటం జరిగినది. స్థానిక సమస్యలైన పుప్పలగూడ అంబేద్కర్ భవనం, శ్మశానవాటిక రహదారి, బుల్కాపూర్ నాలా, క్రొత్తగా కట్టిన మున్సిపల్ భవనం, క్రికెట్ గ్రౌండ్ నిర్మాణ నిధుల విడుదల, ఆస్తిపన్ను పాతపద్ధతి కొనసాగింపూ, భూగర్భజలాల మురుగునీటి పారుదల పైప్ లైన్కు అయిన ఖర్చుపద్దు, రహదారుల విస్తీర్ణత, కనీసం విద్యుత్ స్తంభాలు ప్రక్కకు జరుపుట, నెమలి నగర్ వాసులకి ఇంటి నెంబర్లు కేటాయించాలని, చిత్రపురి కాలనీ సంబంధిత ఖాళీ స్థలల దస్తావేజుల వివరాలు, అలకపూర్ టౌన్ షిప్ ప్రజా ప్రయోజన కార్యక్రమాలుపై ఛార్జ్‌షీట్ను విడుదల చేయడం జరిగింది.

## బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో మార్నింగ్ వాకర్స్ కోసం మెగా హెల్త్ క్యాంప్

కరీంనగర్ వాసుదేవ హాస్పిటల్ మరియు "వే " హోమియో కేర్ " , అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్, డిస్ట్రిక్ట్ 137o సహకారంతో బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో ఉదయం వాకింగ్ చేసే వారి కోసం మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఉదయం 5:00 గంటల నుంచి 9:00 గంటల వరకు జరిగిన ఈ ఆరోగ్య శిబిరంలో పలువురు మార్నింగ్ వాకర్స్ పాల్గొన్నారు.ఈ శిబిరంలో 100 మందికి పైగా వ్యక్తులకు బ్లడ్ షుగర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. పరీక్షల్లో ఎక్కువమందికి రక్తంలో చక్కెర స్థాయిలు సాధారణంగా ఉండగా, కొంతమందిలో స్వల్పంగా షుగర్ స్థాయిలు ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. వారికి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించాలని వైద్యులు సూచించారు.ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ ఎలగందుల మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా బీపీ, బ్లడ్ షుగర్ మరియు థైరాయిడ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. శరీర బరువును నియంత్రణలో ఉంచుకుని బి ఎమ్ ఐ సాధారణ స్థాయిలో ఉండేలా చూసుకోవాలని, సమతుల్య ఆహారం తీసుకోవడంతో పాటు నిత్య వ్యాయామం చేసి ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించాలని సూచించారు.ఈ హెల్త్ క్యాంప్‌లో వాసుదేవ హాస్పిటల్ వైద్య బృందానికి చెందిన డాక్టర్ సౌమ్య ఎలగందుల, డాక్టర్ సాయి మేఘనా, డాక్టర్ ప్రీతమ్, డాక్టర్ తేజస్విని మరియు డాక్టర్ సునీల్ పాల్గొని వాకర్స్‌కు వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సూచనలు అందించారు.అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్, డిస్ట్రిక్ట్ 137o తరఫున డిస్ట్రిక్ట్ గవర్నర్ కొంజర్ల మహేష్, ఇంజనీర్ కోల అన్నారెడ్డి మరియు పులాల శ్యామ్ కార్యక్రమంలో పాల్గొని తమ సహకారాన్ని అందించారు.

# ములుగు గడ్డపై ఎగిసిన గులాబీ జెండా: కాంగ్రెస్ వైఫల్యాలపై బి ఆర్ ఎస్ భారీ ర్యాలీ

## కాంగ్రెస్ మోసపూరిత హామీలపై బి ఆర్ ఎస్ శ్రేణుల నిరసన జ్వాల

## 420 ఫీట్ల భారీ ఫ్లెక్సీతో ములుగులో ర్యాలీ, ధర్నా

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 2 ములుగు**కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేస్తోందని నిరసిస్తూ, బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ములుగు జిల్లా కేంద్రంలో బుధవారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు.




కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలను గుర్తుచేస్తూ 420 ఫీట్ల భారీ ఫ్లెక్సీతో చేపట్టిన ఈ ర్యాలీకి బి ఆర్ ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి నాయకత్వం వహించారు.బి



ములుగు శివారులోని డి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి వరకు సాగింది. అనంతరం ప్రధాన చౌరస్తాలో ధర్నా నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

ర్యాలీలో బి ఆర్ ఎస్ నాయకుల ముఖ్య ప్రసంగ అంశాలు

ఆరు గ్యారెంటీల మోసం: 100 రోజుల్లో చేస్తామన్న హామీలు మూడేళ్లు కావస్తున్నా నెరవేర్చలేదు. మహాలక్ష్మి పథకం ద్వారా రూ.2500, తులం బంగారం, స్కూటీలు ఏమయ్యాయని ప్రశ్నించారు.

రైతాంగానికి అన్యాయం: రైతుబంధు స్థానంలో ఇస్తామన్న రూ.15,000 రైతు భరోసా ఇప్పటివరకు ఖాతాల్లో పడలేదు. కౌలు రైతులను పూర్తిగా విస్మరించారు.

యువతను దగా చేసిన ప్రభుత్వం: 2 లక్షల ఉద్యోగాల భర్తీ లేదు, నిరుద్యోగ భృతి రూ.4000 అమలే కాలేదు. పేపర్ లీకేజీలతో నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష తెలంగాణను 10 ఏళ్లు అభివృద్ధి పథంలో నడిపిన కేసీఆర్ పై బురదజల్లడమే కాంగ్రెస్ పనిగా పెట్టుకుంది. సమ్మక్క బ్యారేజీ, మిషన్ భగీరథ ద్వారా గిరిజన గూడేలకు నీరందించిన ఘనత దీ=హా ప్రభుత్వానిదే. హామీలు నెరవేర్చకపోతే ఈ తిరుగుబాటు కేవలం ములుగుకే పరిమితం కాదని, తెలంగాణలోని ప్రతి గ్రామానికి విస్తరిస్తుందని నాయకులు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు..

# చేయుత పింఛన్ల దరఖాస్తు గడువు ఈనెల 15వ తేదీ వరకు

## చౌటకూర్ మండలం ఎంపీడీవో శంకర్ వెల్లడి




**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 02 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా** ప్రభుత్వం ఆసరా పింఛన్లకు సంబంధించి, ఆగస్టు 31 వరకు గడువు తేదీ ఉండేదని, దాన్ని ఇప్పుడు మళ్ళీ తెలంగాణ ప్రభుత్వము సెప్టెంబర్ 15 2026 వరకు పింఛన్లకు దరఖాస్తు చేసుకోవడానికి గడువును పెంచారు, అందులో భాగంగా వితంతువులు గాని, వికలాంగులు గాని, చేనేత కార్మికులు గాని, ఒంటరి మహిళలు గాని, దయాలసిస్ బాధితులు గాని, కళ్ళు గీత కార్మికులు గాని, ఫైలేరియా బాధితులు, ఎవరైనా ఉన్నట్లయితే మన గ్రామపంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు ఫారం నింపించి ఇచ్చినట్లయితే ఆన్లైన్ చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.

# అధికారిగా తనిఖీ.. వైద్యుడిగా సేవలు

## రోగికి వైద్యం అందించిన డీఎంహెచ్ఓ



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం, సెప్టెంబర్ 2:** ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంపొందించడంతో పాటు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో నాణ్యమైన వైద్యం అందుతోందనే భరోసా కల్పించడమే లక్ష్యంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. కె. ఆనంద్ కుషాయిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆకస్మికంగా సందర్శించారు.సాధారణ తనిఖీలకు భిన్నంగా డా. కె. ఆనంద్ అధికారి హోదాను పక్కనపెట్టి స్వయంగా వైద్యుడిగా ఓ రోగిని పరీక్షించారు. రోగితో నేరుగా మాట్లాడి ఆరోగ్య సమస్యను తెలుసుకున్నారు. అనంతరం అవసరమైన వైద్య సలహాలు అందించడంతో పాటు తగిన మందులను సూచించారు. ప్రభుత్వ వైద్య సేవలు ప్రజలకు మరింత చేరువగా ఉన్నాయనే సందేశాన్ని ఈ సందర్భంగా అందించారు.ఆరోగ్య కేంద్రంలోని రోగుల రిజిస్టర్లు, వైద్య రికార్డులు, మందుల నిల్వలు, అందుతున్న వైద్య సేవలను ఆయన పరిశీలించారు. వైద్య సిబ్బందితో మాట్లాడి రోజువారీగా అందిస్తున్న సేవలను సమీక్షించారు. రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించాలని, ప్రతి రోగికి సకాలంలో, గౌరవంగా, నాణ్యమైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.

# తల్లి, కూతురిపై హత్యాయత్నం.. నిందితుడి అరెస్ట్



**జహీరాబాద్, సెప్టెంబర్ 2 ప్రజాబలం ప్రతినిధి:** జహీరాబాద్ పట్టణంలో తల్లి, కూతురిపై హత్యాయత్నానికి పాల్పడిన కేసులో నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు పట్టణ ఎస్ఐ లవకుమార్ తెలిపారు. బుధవారం సాయంత్రం పట్టణం పోలీస్ స్టేషన్లో ఎస్ ఐ లవ్ కుమార్ వివరాలను వెల్లడించారు .ఈ నేపథ్యంలో సెప్టెంబరు 1న భరత్ నగర్ కు చెందిన నిజాముద్దీన్ మొదటి భార్య కుమారుడైన మహమ్మద్ ఇమ్రాన్ జహీరాబాద్లోని ఓ కళాశాలకు వెళ్లి, రెండో భార్య కుమార్తెతో గొడవపడ్డాడు. జరిగిన విషయాన్ని ఆమె తన తల్లికి చెప్పింది. అదే రోజు సాయంత్రం సుమారు 4.30 గంటలకు ఇమ్రాన్ తన స్నేహితుడితో కలిసి రెండో భార్య ఇంటికి వెళ్లి వారితో గొడవపడి తల్లి, కూతురిపై చెరుకు నరికే కత్తితో దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో ఇద్దరూ గాయపడ్డారు. బాధితుల ఫిర్యాదు మేరకు జహీరాబాద్ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడు మహమ్మద్ ఇమ్రాన్ను సెప్టెంబరు 2న అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండ్కు తరలించినట్లు ఎస్ఐ లవకుమార్ తెలిపారు.


# వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో జర్నలిస్టులకు చేసింది శూన్యం : ఆస్కాని మారుతిసాగర్




పటాన్ చెరు, సెప్టెంబర్ 2 వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది శూన్యం అని, ఇప్పటివరకు ఒక్క పైసా కూడా సంక్షేమ నిధికి ఇవ్వలేదని,జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (హెచ్ 143) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతి సాగర్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు మనుగడలో ఉన్న జర్నలిస్ట్ హెల్త్ స్కీం ను మొత్తంగా ఎత్తివేసి కేవలం ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్య బీమా పథకాన్ని మాత్రం అమలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పటాన్ చెరువు నియోజకవర్గంలోని ఐబి గెస్ట్ హౌస్ లో బుధవారం టియుడబ్ల్యూజే హెచ్ 143 సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆస్కాని మారుతి సాగర్ మాట్లాడుతూ గతంలో తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులకు సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అందించడంతోపాటు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించిన చరిత్ర మనదేనన్నారు.42 కోట్ల రూపాయల జర్నలిస్టుల సంక్షేమ నిధితో సాధించడంతో పాటు అనేక సేవలు చేసిన టీయూడబ్ల్యూజే హెచ్ 143 సేవలను జర్నలిస్టులోకం మర్చిపోదన్నారు. కరోన వంటి మహమ్మారి బారిన పడిన జర్నలిస్టులకు, విధి నిర్వహణలో మృతి చెందిన జర్నలిస్టులను ఆదుకున్న ఘనత అల్లం నారాయణ మీడియా అకాడమీ చైర్మన్ గా ఉన్నప్పుడే జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. 2013 టీజేఎఫ్ పునాదులపై నిర్మితమైన టియుడబ్ల్యూజే చేసిన పోరాటాలు, ఉద్యమ స్ఫూర్తి మర్చిపోలేనిది అన్నారు.తెలంగాణ ఉద్యమ పునాదులపై నిర్మాణమైన టియుడబ్ల్యూజే హెచ్ 143 హయాంలో జర్నలిస్టుల సంక్షేమ నిధి ఆరోగ్య భీమా వంటి పథకాలను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని ఆయన వెల్లడించారు. గత మూడేళ్లుగా జర్నలిస్టులకు పూర్తి స్థాయిలో అక్రెడిటేషన్లు ఇవ్వడంలో కూడా ఈ ప్రభుత్వం విఫలం అయిందన్నారు.

తెంజు రాష్ట్ర అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి రాష్ట్ర కోశాధికారి యోగానంద్ జాతీయ కౌన్సిల్ సభ్యులు భాస్కర్,తిరుపతి నాయక్, ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని జిన్నారం గుమ్మడిదల అమీన్పూర్ రామచంద్రపురం పటాన్చెరు మండలాలు చెందిన టియుడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని వందకు వంద శాతం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు . ముఖ్యంగా పటాన్చెరు నియోజకవర్గంలో టీయూడబ్ల్యూజే నాయకత్వం బలంగా ఉన్నదని గతంలో ఎన్నో జాతీయ స్థాయి కార్యక్రమాలను ఏర్పాటు చేసి విజయవంతం చేయటం జరిగిందని, వంద మంది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను అందించటంతో పాటు కోటి రూపాయలు సొంత నిధులతో నియోజకవర్గంలోని జర్నలిస్టు కుటుంబాలకు ఆరోగ్య భీమా సదుపాయాన్ని కల్పించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కి ఈ సందర్భంగా ధన్యవాద తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యు జె రాష్ట్ర నాయకులు శ్రీధర్, జిల్లా నాయకులు నగేష్ పరశురాం వేణు రాజు రాఘవరెడ్డి పటాన్చెరు నియోజకవర్గ జర్నలిస్టులు పాల్గొన్నారు



# రావి చెట్టులో వెలిసిన వినాయకుడు

## రావి చెట్టులో వెలిసిన వినాయకుడి ఆకారం

## అన్నదానం నిర్వహిస్తున్న స్థానికులు

కార్వాన్ : నగరంలోని కార్వాన్ నియోజకవర్గం, జియాగూడ డివిజన్ లోని డబుల్ బెడ్ రూమ్ ల సముదాయం జీ బ్లాకు వద్ద రావి చెట్టులో వినాయకుడి ఆకారం వెలిసిందనే సమాచారంతో చుట్టు పక్కల బస్తి వాసులు, స్థానిక భక్తులు పెద్ద చేరుకొని, పూజలు చేశారు. ఈ సందర్భంగా స్థానికులు భక్తులకు అన్నదానం నిర్వహించారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449 Email;prajaabalamnews@gmail.com